# సులభశైలిలో దివ్యఖుర్ఆన్

# పన్నెండవ కాండము

[ తెలుగు ]

# ترجمة معاني القرآن الكريم - الجزء 12

[اللغة التلغو ]


రబువ జాలియాత్

الجاليات بالربوة

అనువాదం : - ఇఖ్బాల్ అహ్మద్

ترجمة: - إقبال أحمد

పునర్విమర్శ : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ

مراجعة: مولانا عبد السلام أمري



రబువ జాలియాత్ - రియాద్

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

2009 –1430

islamhouse.com

12

بسم اللہ الرحمٰن الرحیم

قَالَ رَسُوْلُ اللّٰہِ ﷺ: خَيْرُكُمْ مَنْ تَعَلَّمَ الْقُرْآنَ وَعَلَّمَهُ (بخاری)

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన తఅల్లమల్ ఖుర్‌ఆన వ అల్లమహూ
దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం సెలవిచ్చారు. ''ఖుర్‌ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు'' (బుఖారీ)

Reg. No. 2164

# సులభశైలిలో ఖుర్‌ఆన్ వ్యాఖ్యానం

## పన్నెండవ భాగం - వమామిన్ దాబ్బతిన్

ఇందులో ఖుర్‌ఆన్‌తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్‌ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తైసీరుల్ ఖుర్‌ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్‌పూరీ, తఫ్సీరుల్ ఖుర్‌ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కాముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ

ప్రకాశకులు :

**ఇదార ఫిక్రె ఆఖిరత్**

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు

Contact Address :
**MOULANA ABDUL SALAM UMRI**
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.
**Phone : 94407 24403**

**12**

بسم اللہ الرحمٰن الرحیم

قَالَ رَسُوْلُ اللهِ ﷺ: خَيْرُكُمْ مَنْ تَعَلَّمَ الْقُرْآنَ وَعَلَّمَهٗ (بخاری)

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమహూ
దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం సెలవిచ్చారు. ''ఖుర్ఆన్‌ను
అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు'' (బుఖారీ)

Reg. No. 2164

# సులభశైలిలో ఖుర్ఆన్ వ్యాఖ్యానం

## పన్నెండవ భాగం - వమామిన్ దాబ్బతిన్

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్‌పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగఢీ మక్కా ముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ

ప్రకాశకులు :

ఇ దా ర ఫి క్రె ఆ ఖి ర త్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు

Contact Address :
**MOULANA ABDUL SALAM UMRI**
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.
**Phone : 94407 24403**

## 6-24 అనువాదం

(6) భూమి పై సంచరించే ప్రతి ప్రాణి ఉపాధి బాధ్యత అల్లాహ్ పైనే ఉంది. ఆ ప్రాణి ఎక్కడ నివసిస్తుందో, ఎక్కడకు చేర్చబడనున్నదో ఆయనకు తెలుసు. సమస్తమూ ఒక స్పష్టమైన గ్రంథంలో వ్రాయబడి ఉంది. (7) ఆకాశాలనూ, భూమినీ, ఆరు దినాలలో, సృష్టించిన వాడు ఆయనే, అప్పుడు ఆయన సింహాసనం నీళ్ళ పై ఉండేది. మీలో ఎవరు సత్కార్యాలు చేస్తారో మిమ్మల్ని పరీక్షించాలని, ఓ ప్రవక్తా! ఒక వేళ నీవు వారితో ''ప్రజలారా! మరణించిన తరువాత మీరు మళ్ళీ లేపబడతారు'' అని అంటే అవిశ్వాసులు తక్షణం '' ఇది స్పష్టమైన ఇంద్రజాలం'' అని అంటారు. (8) ఒక వేళ మేము వారి శిక్షను ఒక నిర్ణీత వ్యవధి వరకు తొలగిస్తే అసలు దానిని ఏ వస్తువు పట్టి ఆపుతోంది ? అని అంటారు. వినండి, ఆ శిక్షా సమయం వచ్చే రోజున దానిని ఎవరూ మరలించలేరు వారు ఎగతాళి చేస్తూ ఉన్నదే వారిని చుట్టు ముట్టుతుంది. (9) ఒక వేళ మేము మానవునికి మా కారుణ్యాన్ని ప్రసాదించి, తరువాత అది అతనికి లేకుండా చేస్తే అతడు నిరాశ చెందుతాడు. కృతఘ్నత చూపుతాడు. (10) ఆపదలన్నీ తొలగిన తరువాత ఒక వేళ మేము అతనికి అనుగ్రహాన్ని రుచి చూపిస్తే ''కష్టాలన్నీ నా నుండి తొలగిపోయాయి'' అని అంటాడు. అతడు ఉబ్బి తబ్బిబ్బౌతాడు. గర్వపడతాడు. (11) అయితే ఓర్పు వహించే వారూ, సత్కార్యాలు చేసేవారూ, వారి కొరకే క్షమాపణ మరియు గొప్ప ప్రతి ఫలం గలవు. (12) ఓ ప్రవక్తా! నీకు వహీ ద్వారా తెలుపబడుతున్న విషయాలలో దేన్నీ విడిచి పెట్టకు, వారు ''ఈ వ్యక్తి పై ఏదైనా నిధి ఎందుకు దింపబడలేదు ? లేదా '' ఇతనితో పాటు దైవదూత ఎవరైనా ఎందుకు రాలేదు ? అని అంటారని నీవు విచారపడకూడదు. నీవు కేవలం హెచ్చరించే వాడవు మాత్రమే. ఆ పై అన్నింటికీ అల్లాహ్ యే బాధ్యుడు. (13) ప్రవక్తయే స్వయంగా ఈ గ్రంధాన్ని

وَمَا مِن دَآبَّةٍ فِي الْأَرْضِ إِلَّا عَلَى اللَّهِ رِزْقُهَا وَيَعْلَمُ
مُسْتَقَرَّهَا وَمُسْتَوْدَعَهَا ۚ كُلٌّ فِي كِتَابٍ مُّبِينٍ ۝
وَهُوَ الَّذِي خَلَقَ السَّمَاوَاتِ وَالْأَرْضَ فِي سِتَّةِ
أَيَّامٍ وَكَانَ عَرْشُهُ عَلَى الْمَاءِ لِيَبْلُوَكُمْ أَيُّكُمْ
أَحْسَنُ عَمَلًا ۗ وَلَئِن قُلْتَ إِنَّكُم مَّبْعُوثُونَ مِن
بَعْدِ الْمَوْتِ لَيَقُولَنَّ الَّذِينَ كَفَرُوا إِنْ هَٰذَا
إِلَّا سِحْرٌ مُّبِينٌ ۝ وَلَئِنْ أَخَّرْنَا عَنْهُمُ الْعَذَابَ إِلَىٰ
أُمَّةٍ مَّعْدُودَةٍ لَّيَقُولُنَّ مَا يَحْبِسُهُ ۗ أَلَا يَوْمَ
يَأْتِيهِمْ لَيْسَ مَصْرُوفًا عَنْهُمْ وَحَاقَ بِهِم مَّا كَانُوا
بِهِ يَسْتَهْزِئُونَ ۝ وَلَئِنْ أَذَقْنَا الْإِنسَانَ مِنَّا رَحْمَةً
ثُمَّ نَزَعْنَاهَا مِنْهُ ۚ إِنَّهُ لَيَئُوسٌ كَفُورٌ ۝ وَلَئِنْ
أَذَقْنَاهُ نَعْمَاءَ بَعْدَ ضَرَّاءَ مَسَّتْهُ لَيَقُولَنَّ ذَهَبَ
السَّيِّئَاتُ عَنِّي ۚ إِنَّهُ لَفَرِحٌ فَخُورٌ ۝ إِلَّا الَّذِينَ
صَبَرُوا وَعَمِلُوا الصَّالِحَاتِ أُولَٰئِكَ لَهُم مَّغْفِرَةٌ
وَأَجْرٌ كَبِيرٌ ۝ فَلَعَلَّكَ تَارِكٌ بَعْضَ مَا يُوحَىٰ
إِلَيْكَ وَضَائِقٌ بِهِ صَدْرُكَ أَن يَقُولُوا لَوْلَا أُنزِلَ
عَلَيْهِ كَنزٌ أَوْ جَاءَ مَعَهُ مَلَكٌ ۚ إِنَّمَا أَنتَ نَذِيرٌ ۚ
وَاللَّهُ عَلَىٰ كُلِّ شَيْءٍ وَكِيلٌ ۝ أَمْ يَقُولُونَ افْتَرَاهُ ۖ
قُلْ فَأْتُوا بِعَشْرِ سُوَرٍ مِّثْلِهِ مُفْتَرَيَاتٍ وَادْعُوا
مَنِ اسْتَطَعْتُم مِّن دُونِ اللَّهِ إِن كُنتُمْ صَادِقِينَ ۝
فَإِلَّمْ يَسْتَجِيبُوا لَكُمْ فَاعْلَمُوا أَنَّمَا أُنزِلَ بِعِلْمِ
اللَّهِ وَأَن لَّا إِلَٰهَ إِلَّا هُوَ ۖ فَهَلْ أَنتُم مُّسْلِمُونَ ۝
مَن كَانَ يُرِيدُ الْحَيَاةَ الدُّنْيَا وَزِينَتَهَا نُوَفِّ
إِلَيْهِمْ أَعْمَالَهُمْ فِيهَا وَهُمْ فِيهَا لَا يُبْخَسُونَ ۝
أُولَٰئِكَ الَّذِينَ لَيْسَ لَهُمْ فِي الْآخِرَةِ إِلَّا النَّارُ ۖ
وَحَبِطَ مَا صَنَعُوا فِيهَا وَبَاطِلٌ مَّا كَانُوا

కల్పించాడని వారు అంటున్నారా ? ఇలా అను ఒక వేళ మీరు సత్యవంతులే అయితే ఇటువంటి పది సూరాలను మీరు రచించి తీసుకు రండి అల్లాహ్ ను వదలి ఇతరులెవ్వరినైనా పిలుచుకోండి. (14) ఒక వేళ వారు మీ సహాయం కొరకు రాకపోతే, ఈ గ్రంథం అల్లాహ్ జ్ఞానం ద్వారా అవతరించిందని, అల్లాహ్ తప్ప మరొక ఆరాధ్యుడు లేడని తెలుసుకోండి. ఇప్పుడైనా మీరు విశ్వసిస్తారా ? '' (15) కేవలం ఈ ప్రాపంచిక జీవితాన్ని, దాని ఆకర్షణలనూ కోరుకునేవారు చేసిన సత్కార్యాలకు పూర్తి ప్రతి ఫలాన్ని మేము వారికి ఇక్కడే ఇచ్చి వేస్తాము. ఇందులో వారికి ఎలాంటి అన్యాయం జరుగదు. (16) అయితే పరలోకంలో వారికి అగ్ని తప్ప మరేమీ ఉండదు. వారు ప్రపంచంలో చేసిన దంతా మట్టిలో కలసిపోతుంది. వారు చేసిన వన్నీ మిధ్యగానే ఉండి పోతాయి. (17) ఒక వ్యక్తి తన ప్రభువు తరపు నుండి వచ్చిన ఒక స్పష్టమైన నిదర్శనాన్ని కలిగి ఉన్నాడు. ఆ పై ప్రభువు తరపు నుండి ఒక సాక్షం కూడా వచ్చింది. ఆ వ్యక్తికి పూర్వం మార్గ దర్శకంగా, కారుణ్యంగా వచ్చిన మూసా గ్రంథం కూడా ఉన్నది. అటువంటి ప్రజలు దానిని విశ్వసిస్తారు. మానవ వర్గాలలో ఏ వర్గమైనా సరే దానిని తిరస్కరిస్తే దానికి వాగ్దానం చెయ్యబడిన నివాస స్థానం నరకం. కనుక ఓ ప్రవక్తా ! దాని విషయంలో నీవు ఎలాంటి అనుమానానికీ గురి కావద్దు. అది నీ ప్రభువు తరపు నుండి వచ్చిన సత్యము. కాని చాలా మంది విశ్వసించరు. (18) అల్లాహ్ కు అసత్యాన్ని అంటగట్టేవాడి కంటే పరమ దుర్మార్గుడెవరు ? అటువంటి వారు అల్లాహ్ సమక్షంలో హాజరవుతారు. తమ ప్రభువుకు అసత్యాన్ని అంటగట్టిన వారు వారే అని అప్పుడు సాక్షులు సాక్షం చెబుతారు. వినండి అల్లాహ్ శాపం దుర్మార్గుల దుర్మార్గులపై పడుగాక ! వచ్చిన ఒక స్పష్టమైన నిదర్శనాన్ని కలిగి ఉన్నాడు. ఆ పై ప్రభువు తరపు నుండి, ఆయన మార్గాన్నీ వక్రీకరించే దుర్మార్గుల మీద, పరలోకాన్ని తిరస్కరించే మీద (19) అల్లాహ్ మార్గం నుండి ప్రజలను ఆపే దుర్మార్గుల మీద, (20) వారు భూమి పై అల్లాహ్‌ను నిస్సహాయునిగా చేయలేకపోయారు. అల్లాహ్‌కు వ్యతిరేకంగా వారిని రక్షించేవాడు కూడా లేకుండా పోయాడు. వారికి ఇప్పుడు రెట్టింపు శిక్ష పడుతుంది. ఎందుకంటే వారు ఎవరి మాటనూ వినేవారు కారు. స్వయంగా వారికి ఏ విషయమూ [illegible]దేది కారు. (21) తమను తాము నష్టానికి గురి చేసుకున్న వారూ, తాము కల్పించిన దానినంతా కోల్పోయిన వా[illegible] వారే.

يَعْمَلُونَ ۝ أَفَمَن كَانَ عَلَىٰ بَيِّنَةٍ مِّن رَّبِّهِ وَيَتْلُوهُ
شَاهِدٌ مِّنْهُ وَمِن قَبْلِهِ كِتَابُ مُوسَىٰ إِمَامًا وَرَحْمَةً ۚ
أُولَٰئِكَ يُؤْمِنُونَ بِهِ ۚ وَمَن يَكْفُرْ بِهِ مِنَ الْأَحْزَابِ
فَالنَّارُ مَوْعِدُهُ ۚ فَلَا تَكُ فِي مِرْيَةٍ مِّنْهُ ۚ إِنَّهُ الْحَقُّ
مِن رَّبِّكَ وَلَٰكِنَّ أَكْثَرَ النَّاسِ لَا يُؤْمِنُونَ ۝
وَمَنْ أَظْلَمُ مِمَّنِ افْتَرَىٰ عَلَى اللَّهِ كَذِبًا ۚ أُولَٰئِكَ
يُعْرَضُونَ عَلَىٰ رَبِّهِمْ وَيَقُولُ الْأَشْهَادُ هَٰؤُلَاءِ
الَّذِينَ كَذَبُوا عَلَىٰ رَبِّهِمْ ۚ أَلَا لَعْنَةُ اللَّهِ عَلَى
الظَّالِمِينَ ۝ الَّذِينَ يَصُدُّونَ عَن سَبِيلِ اللَّهِ
وَيَبْغُونَهَا عِوَجًا وَهُم بِالْآخِرَةِ هُمْ كَافِرُونَ ۝
أُولَٰئِكَ لَمْ يَكُونُوا مُعْجِزِينَ فِي الْأَرْضِ وَمَا
كَانَ لَهُم مِّن دُونِ اللَّهِ مِنْ أَوْلِيَاءَ ۘ يُضَاعَفُ
لَهُمُ الْعَذَابُ ۚ مَا كَانُوا يَسْتَطِيعُونَ السَّمْعَ وَمَا
كَانُوا يُبْصِرُونَ ۝ أُولَٰئِكَ الَّذِينَ خَسِرُوا أَنفُسَهُمْ
وَضَلَّ عَنْهُم مَّا كَانُوا يَفْتَرُونَ ۝ لَا جَرَمَ أَنَّهُمْ
فِي الْآخِرَةِ هُمُ الْأَخْسَرُونَ ۝ إِنَّ الَّذِينَ آمَنُوا وَ
عَمِلُوا الصَّالِحَاتِ وَأَخْبَتُوا إِلَىٰ رَبِّهِمْ أُولَٰئِكَ أَصْحَابُ
الْجَنَّةِ ۖ هُمْ فِيهَا خَالِدُونَ ۝ مَثَلُ الْفَرِيقَيْنِ
كَالْأَعْمَىٰ وَالْأَصَمِّ وَالْبَصِيرِ وَالسَّمِيعِ ۚ هَلْ يَسْتَوِيَانِ
مَثَلًا ۚ أَفَلَا تَذَكَّرُونَ ۝

(22) వారు పరలోకంలో అందరికంటే అధికంగా నష్టపోవటం తథ్యం. (23) నిస్సందేహంగా సత్కార్యాలు చేసిన వారూ, తమ ప్రభువుకే అంకితమైపోయిన వారూ, నిశ్చయంగా స్వర్గానికి పోతారు. వారు స్వర్గంలోనే శాశ్వతంగా ఉంటారు. (24) ఈ ఉభయ పక్షాల పోలిక ఇలా ఉంది. ఒకరు గ్రుడ్డివాడు, చెవిటి వాడు, ఇంకొకడు చూడగలిగేవాడు, వినగలిగేవాడూ, వారిద్దరూ సమానులా ? మీరు గుణ పాఠాన్ని అర్థం చేసుకోరా ?

---

## 6-24 వాక్యాల వ్యాఖ్యానం

6. అంటే ఎన్నో జీవులు, ప్రాణులు ఈ ప్రపంచంలో ఉన్నాయి. అవి తమ ఆహారాన్ని మోసుకొని తిరగవు. మీకూ, వాటికీ ఆహారం ఇచ్చేవాడు ఆ అల్లాహ్ మాత్రమే. ఉమర్ (ర) ఇలా ఉల్లేఖించారు. ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. ఒక వేళ మీరు అల్లాహ్‌ను నమ్మే విధంగా నమ్మితే పక్షులకు ఆహారం ప్రసాదించినట్లే మీకూ ప్రసాదించటం జరుగుతుంది. అవి ఉదయం ఖాళీ కడుపులతో వెళ్తాయి. సాయంత్రం కడుపులు నింపుకొని వస్తాయి. ఏ విధంగా పక్షులు ఆహారం కోసం తమ గూళ్ళను వదలి వెళ్తాయో అదే విధంగా మానవుడు కూడా ఉపాధికోసం ప్రయత్నించడం తప్పని సరి.

కరువు కాటకాల వల్ల వేలాది మంది మరణిస్తారు. ఎందుకంటే మానవుల ఒక వర్గం ఆహార ధాన్యాలను వనరులను తమ గుప్పెట్లో ఉంచుకొని ఇతరులకు అవి అందకుండా చేస్తాయి. లేదా దైవ శిక్షకు గురవుతారు. ఇబ్నె అబ్బాస్ (ర) ఉల్లేఖన ప్రకారం మానవుడు అధికంగా నివసించే ప్రాంతం ''ముస్తఖిర్'' గానూ ఎక్కడ ఖననం చేయబడతాడో దాని ''ముస్తవ్, దఅ'' గానూ అనబడుతుంది.

7. ఈ వాక్యానికి ఈ క్రింది హదీసు ద్వారా మద్దతు లభిస్తుంది. అబుహురైరా (ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు. '' ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. '' అల్లాహ్ కుడి చేయి నిండి ఉంది. ఎంత ఖర్చు చేసినా అది తరగదు. భూమ్యాకాశాలు సృష్టించినప్పటి నుండి ఎంతో ఖర్చు చేసాడు. అల్లాహ్ కుడి చేతిలో ఉన్నది ఏ మాత్రం తరగలేదు. అల్లాహ్ సింహాసనం నీటిపై ఉండేది. అల్లాహ్ కొందరికి క్షమాపణ ప్రసాదిస్తాడు. కొందరికి శిక్షిస్తాడు. కొందరికి ఉన్నత స్థానాలు ప్రసాదిస్తాడు. కొందరిని అవమానం పాలు చేస్తాడు. (బుఖారీ)

అబూజర్రీన్ ఇలా ఉల్లేఖిస్తున్నారు. ప్రవక్త (స) తో నేను ఇలా ప్రశ్నించాను. ''ఓ ప్రవక్తా ! మా ప్రభువు ఈ సృష్టిని ఏర్పరచక ముందు ఎక్కడుండేవాడు ? ప్రవక్త (స) ''అమా'' లో అల్లాహ్ తన సింహాసనాన్ని నీటి పై సృష్టించాడు. అంటే అప్పుడు ఏ వస్తువు ఉండేది కాదని వివరించారు. (తిర్మిజి).

ఇమ్రాన్ బిన్ హుసైన్ (ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు. ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. అల్లాహ్ ఉన్నాడు. అతనికి ముందు ఏ వస్తువు ఉండేది కాదు. అల్లాహ్ సింహాసనం నీటి పై ఉండేది. అల్లాహ్ ప్రతి విషయాన్ని దివ్య గ్రంథంలో వ్రాసి ఉంచాడు. ఆ తరువాత భూమ్యాకాశాలను సృష్టించాడు. (బుఖారీ)

ఒక హదీసులో ఇలా ఉంది.'' అల్లాహ్ తఆలా భూమ్యాకాశాలను సృష్టించడానికి యాభై వేల సంవత్సరాలకు ముందు సృష్టితాల జాతకం వ్రాసాడు. అప్పుడు అల్లాహ్ సింహాసనం నీటి పై ఉండేది.

(బుఖారీ) (ముస్లిమ్)

అంటే భూమ్యాకాశాలు ఒక ఉద్దేశంతో సృష్టించబడ్డాయి. మానవుల్లో జిన్నుల్లో ఎవరు ఎక్కువ సత్కార్యాలు చేస్తారో చూద్దామని అల్లాహ్ ప్రీతి కోసం చేసేది సత్కార్యాం అవుతుంది. ప్రవక్త సాంప్రదాయం ప్రకారం చేసేదే సత్కార్యం అవుతుంది.

(10) అంటే తన వద్ద ఉన్న వాటి పట్ల అహంకారంగా ప్రవర్తిస్తాడు. ఇతరులను చిన్న చూపు చూస్తాడు. అయితే విశ్వాసులు మాత్రం ఇలాంటి దుర్గుణాలకు దూరం గా ఉంటారు. (11) అంటే విశ్వాసులు సుఖ దుఃఖాలలో ఎల్లప్పుడూ అల్లాహ్‌కు విధేయులై ఉంటారు. ఒక హదీసులో ఇలా ఉంది.'' ప్రవక్త (స) ప్రమాణం చేసి ఇలా అన్నారు. '' ఎవరి చేతిలో నా ప్రాణం ఉందో ఆయన పై ప్రమాణం చేసి చెబుతున్నాను. అల్లాహ్ విశ్వాసి కొరకు ఏమి చేసినా అతని మంచి కొరకే చేస్తాడు. అంటే అతనికి ప్రతిఫలం లభిస్తుంది. కష్టాలకు గురయితే సహనం పాటిస్తాడు. దీని వల్ల అతనికి ప్రతిఫలం లభిస్తుంది. ఇది కేవలం విశ్వాసికే లభిస్తుంది. (ముస్లిమ్)

ఇంకో హదీసులో ఇలా ఉంది. '' విశ్వాసికి ఏ నష్టం వాటిల్లినా చివరికి ముళ్ళు గుచ్చుకున్న దానికి బదులుగా అల్లాహ్ అతని పొరపాట్లను చెరిపి వేస్తాడు. (ముస్నద్ అహ్మద్) (అహ్‌సనుల్ బయాన్)

(13) మక్కా అవిశ్వాసులు ప్రవక్త (స) సందేశ ప్రచారం పట్ల ఎగతాళి చేసేవారు. ఖుర్ఆన్ పఠించి వినిపిస్తే ఇది నువ్వు కల్పించినదే అని హేళన చేసేవారు. ఈ వాక్యంలో ఇది ఒక వేళ కల్పించిందే అయితే మీరు కూడా ఇలాంటి దాన్ని కల్పించి తీసుకురండి దీని కోసం మీదైవాల సహాయం తీసుకోండి. అని ఛాలెంజ్ చేయబడింది.

15-16 వాస్తవాల్ని సత్యాన్ని తిరస్కరిస్తున్న వారికి ప్రాపంచిక భోగభాగ్యాలు లభిస్తున్నాయని అహంకారానికి గురి కారాదని, విశ్వాసులు వాటిని చూచి నిరాశకు గురి కారాదని ప్రస్తావించబడింది. ప్రాపంచిక వ్యవహారాల పట్ల అల్లాహ్ విధానం ఇలాగే ఉంటుంది. మానవుని కర్మను బట్టి ప్రతిఫలం ఉంటుంది. అంటే పొలం దున్ని మంచి విత్తనాలు వేస్తే పంట బాగా పండుతుంది. కార్యం సరిగ్గా లేకపోతే ఫలితం కూడా సరిగా ఉండదు. అయితే ఇలాంటి వ్యక్తికి పరలోకంలో ఏమీ ఉండదు. ఇలాంటి వ్యక్తి కార్యాలన్నీ వృధా అవుతాయి. వాటి వల్ల ఎలాంటి లాభం చేకూరదు.

(17) తమ ప్రభువు నుండి సాక్షాధారాల పై ఉన్న వారు సత్య మార్గం పై ఉన్నారు. ఇలాంటి వారు అహంకారంగా ప్రవర్తించరు. వీరికి అల్లాహ్ మార్గ దర్శకత్వం లభిస్తుంది. వీరే తప్పకుండా సాఫల్యం పొందుతారు. (18) ఈ వాక్యంలో అల్లాహ్ పై అసత్యాలను అంటే గట్టేవాడికంటే పరమ దుర్మార్గుడు ఎవడూ లేడని తెలియజేయబడింది. విశ్వాసి సాక్ష్యాధారాలపై అనుసరిస్తాడు. అవిశ్వాసి అపనిందలు, అసత్యాలు, అనుమానాలను అనసరిస్తాడు. అందువల్ల ఇద్దరి మార్గాలూ వేరుగా ఉన్నాయి. ఒకరు అల్లాహ్ ప్రసాదించిన బుద్ధి బలాన్ని ఉపయేగించి విశ్వసించాడు. మరొకడు సత్యాన్ని తిరస్కరించారు. (తర్జుమానుల్ ఖుర్ఆన్). క్రింద పేర్కొన బడిన హదీసు కూడా దీన్ని సమర్థిస్తుంది. సఫ్వాన్ బిన్ ముహ్‌రిజ్ ఇలా ఉల్లేఖిస్తున్నారు. అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (ర) తవాఫ్ చేస్తున్నప్పుడు ఒక వ్యక్తి ముందుకు వచ్చి ఇలా అన్నాడు. ''ఓ అబూ అబ్దుర్రహ్మాన్ తమరు ప్రవక్త (స) నుండి నజ్వా (గుసగుసలు) గురించి ఏమైనా విన్నారా ?. ఇబ్నె ఉమర్ (ర) నేను ప్రవక్త (స) నుండి

విన్నానని ఇలా అన్నారు. ''విశ్వాసిని అతని ప్రభువు వద్దకు పిలవటం జరుగుతుంది. హిషామ్ వివరణ ప్రకారం విశ్వాసి తన ప్రభువుకు చాలా చేరువవుతాడు అప్పుడు తాను చేసిన పాపాలు ఒప్పుకుంటాడు. అల్లాహ్ ఇలా అంటాడు. నీవు చేసిన ఆ పాపకార్యం గుర్తుందా ? అప్పుడు విశ్వాసి నాకు గుర్తుందని రెండు సార్లు అంటాడు. అప్పుడు అల్లాహ్ ఇలా అంటాడు. నేను ప్రపంచం లోనే పాపాల్ని కప్పి పుచ్చాను. ఇంకా ఈనాడు నిన్ను నేను క్షమిస్తున్నాను.'' తరువాత అతని కార్యాల చిట్టా మూసి వేయబడుతుంది. దీనికి విరుద్ధంగా అవిశ్వాసుల పట్ల కఠినంగా ప్రవర్తించబడుతుంది. వారి గురించి బహిరంగంగా వీరే అల్లాహ్ పై అసత్యాలను కల్పించారని ఇంకా వినండి దుర్మార్గులపై అల్లాహ్ శాపం పడుగాక అని ప్రకటించబడుతుంది. (బుఖారీ) (అహ్సనుల్ కలామ్).

(20) ఈ వాక్యంలో అల్లాహ్ పై అసత్యాలను కల్పించే అవిశ్వాసులను, విగ్రహారాధకులను తీర్పు దినానికి ముందే అల్లాహ్ శిక్షించగలడని పేర్కొనబడింది వారిని ఆ శిక్ష నుండి రక్షించగలవాడెవ్వడూ ఉండడని తెలియజేయబడింది. ఆ తరువాత ఇహలోకంలో వారికి శిక్షించక పోవటం పరలోకంలో వారికి రెట్టింపు శిక్ష ఇవ్వడానికేనని తెలియజేయబడింది. ఎందుకంటే వారు ఇస్లాం పట్ల, ముస్లిముల పట్ల శతృభావంతో, నీచభావంతో ఎంత కఠినంగా ప్రవర్తించారంటే సత్య సందేశం వినటానికే అసలు సిద్ధపడేవారు కారు. ఇంకా అల్లాహ్ వాక్యాల పట్ల ఆలోచించే వారు కారు.

21-22 - అవిశ్వాసులు, విగ్రహారాధకులు అల్లాహ్‌ను వదలి అసత్యపు ఆరాధ్యులను కల్పించి తమను తామే నష్టానికి గురి చేసుకున్నారు. ఈ విగ్రహాలు వారికి ఏ మాత్రం పనికి రావని ఇంకా పరలోకంలో అందరికంటే అధికంగా నష్టపోయే వారు వీరే అని, వారి నివాసం నరకం అవుతుందని ఒక్క నిమిషం కూడా వారిని వదలి పెట్టటం జరగదని తెలియజేయబడింది. అల్లాహ్ (త) మనల్ని నరకశిక్ష నుండి రక్షించుగాక, ఆమీన్.

24- అంధులు, చెవిటివారు, కళ్ళు ఉన్నవారు, చెవులు ఉన్నవారు సమానం కాజాలరని తెలియజేయబడింది. వీరు ఎలా సమానులు కారో అదే విధంగా ఐహిక వాంఛ గలవారు పరలోక వాంఛగల వారు ఎంత మాత్రం సమానులు కాజాలరు. (తైసీరుర్రహ్మాన్)

---

## 25-49 అనువాదం

(25) మేము నూహ్ (అ) ను అతని జాతి వైపునకు పంపాము. నేను మిమ్మల్ని స్పష్టంగా హెచ్చరిస్తున్నాను. (26) అల్లాహ్‌ను తప్ప ఇతరులెవ్వరినీ ఆరాధించకండి. మీ పై ఒక రోజున బాధాకరమైన శిక్ష వచ్చి పడుతుందని నేను భయపడుతున్నాను. (27) అతని సందేశాన్ని తిరస్కరించిన అతని జాతి నాయకులు ఇలా అన్నారు. ''మా దృష్టిలో నీవు కేవలం మా వంటి ఒక మానవుడు తప్ప మరేమీ కావు. అదీ గాక మా జాతిలో అల్ప సంఖ్యాకులే ఆలోచించకుండా

وَلَقَدْ أَرْسَلْنَا نُوحًا إِلَىٰ
قَوْمِهِ إِنِّي لَكُمْ نَذِيرٌ مُّبِينٌ ﴿﴾ أَن لَّا تَعْبُدُوا إِلَّا
اللَّهَ إِنِّي أَخَافُ عَلَيْكُمْ عَذَابَ يَوْمٍ أَلِيمٍ ﴿﴾ فَقَالَ
الْمَلَأُ الَّذِينَ كَفَرُوا مِن قَوْمِهِ مَا نَرَاكَ إِلَّا
بَشَرًا مِّثْلَنَا وَمَا نَرَاكَ اتَّبَعَكَ إِلَّا الَّذِينَ هُمْ
أَرَاذِلُنَا بَادِيَ الرَّأْيِ وَمَا نَرَىٰ لَكُمْ عَلَيْنَا مِن
فَضْلٍ بَلْ نَظُنُّكُمْ كَاذِبِينَ ﴿﴾ قَالَ يَا قَوْمِ أَرَأَيْتُمْ

నిన్ను అనుసరించటాన్ని మేము చూస్తూనే ఉన్నాము. మీరు మా కంటే మెరుగుగా ఉన్నట్లు మాకు కనిపించదు. పైగా మేము నిన్ను అసత్యవాదిగా భావిస్తున్నాము. (28) అతను ఇలా అన్నాడు. నా జాతి సోదరులారా ! కొంచెం ఆలోచించండి. ఒక వేళ నేను నా ప్రభువు తరపు నుండి వచ్చిన ఒక స్పష్టమైన సూచనపై ఉండి ఉంటే, ఆయన నాకు తన కారుణ్యం కూడా ప్రసాదిస్తే, కాని అది మీకు కనిపించపోతే, మీరు నమ్మటానికి సిద్ధంగా లేకపోయినా మేము దానిని మీ పై బలవంతంగా ఎలా రుద్దగలము ? (29) ఓ నా జాతి ప్రజలారా ! ఈ సేవకు నేను మీ నుండి ధనమేమీ కోరటం లేదు. నాకు ప్రతిఫలం ఇవ్వటం అల్లాహ్ బాధ్యత. నా మాటను విశ్వసించిన వారిని నేను గెంటివెయ్యలేను. స్వయంగా వారే తమ ప్రభువు సన్నిధానానికి వెళ్ళునున్నారు. అయితేనేను మిమ్మల్ని అజ్ఞానులుగా చూస్తున్నాను. (30) ఒక వేళ నేను వారిని తరిమి వేస్తే, అల్లాహ్ శిక్ష నుండి నన్ను రక్షించటాని ఎవరు వస్తారు. మీరు ఈ మాత్రం కూడా అర్థం చేసుకోరా ? (31) నా వద్ద అల్లాహ్ నిధులున్నాయని నేను మీతో చెప్పటం లేదే. నాకు అగోచర జ్ఞానం ఉందని కూడా అనటం లేదే. నేను దైవదూతనని కూడా చెప్పటం లేదు కదా ! మీ కళ్ళు అసహ్యంగా చూస్తున్న వారికి అల్లాహ్ ఏ శుభాన్ని ప్రసాదించడని కూడా నేను అనటం లేదు. వారి మనస్సులలో ఏమి ఉందో అల్లాహ్‌కే బాగా తెలుసు. ఒక వేళ ఏదైనా అంటే నేను దుర్మార్గుడనే. (32) వారు ఇలా అన్నారు. ఓ నూహ్ ! నీవు మాతో వాదించావు. ఎన్నో సార్లు వాదించావు. నీవు సత్యవంతుడవే అయితే దేన్ని గురించి బెదిరిస్తున్నావో ఆ శిక్షను తీసుకురా (33) నూహ్ ఇలా అన్నాడు. దానిని అల్లాహ్‌యే తీసుకువస్తాడు. ఆయన కోరితే, దానిని నిరోధించే శక్తి మీకు లేదు. (34) అల్లాహ్ యే మిమ్మల్ని మార్గభ్రష్టులుగా చెయ్యాలని సంకల్పించుకున్నప్పుడు నేను మీ శ్రేయస్సును ఎంత కోరినా నా శ్రేయోభిలాష

إِن كُنتُ عَلَىٰ بَيِّنَةٍ مِّن رَّبِّي وَآتَانِي رَحْمَةً
مِّنْ عِندِهِ فَعُمِّيَتْ عَلَيْكُمْ أَنُلْزِمُكُمُوهَا وَأَنتُمْ
لَهَا كَارِهُونَ ۝ وَيَا قَوْمِ لَا أَسْأَلُكُمْ عَلَيْهِ مَالًا
إِنْ أَجْرِيَ إِلَّا عَلَى اللَّهِ وَمَا أَنَا بِطَارِدِ الَّذِينَ
آمَنُوا إِنَّهُم مُّلَاقُو رَبِّهِمْ وَلَٰكِنِّي أَرَاكُمْ قَوْمًا
تَجْهَلُونَ ۝ وَيَا قَوْمِ مَن يَنصُرُنِي مِنَ اللَّهِ إِن
طَرَدتُّهُمْ أَفَلَا تَذَكَّرُونَ ۝ وَلَا أَقُولُ لَكُمْ عِندِي
خَزَائِنُ اللَّهِ وَلَا أَعْلَمُ الْغَيْبَ وَلَا أَقُولُ إِنِّي
مَلَكٌ وَلَا أَقُولُ لِلَّذِينَ تَزْدَرِي أَعْيُنُكُمْ لَن
يُؤْتِيَهُمُ اللَّهُ خَيْرًا اللَّهُ أَعْلَمُ بِمَا فِي أَنفُسِهِمْ
إِنِّي إِذًا لَّمِنَ الظَّالِمِينَ ۝ قَالُوا يَا نُوحُ قَدْ جَادَلْتَنَا
فَأَكْثَرْتَ جِدَالَنَا فَأْتِنَا بِمَا تَعِدُنَا إِن كُنتَ
مِنَ الصَّادِقِينَ ۝ قَالَ إِنَّمَا يَأْتِيكُم بِهِ اللَّهُ إِن
شَاءَ وَمَا أَنتُم بِمُعْجِزِينَ ۝ وَلَا يَنفَعُكُمْ نُصْحِي
إِنْ أَرَدتُّ أَنْ أَنصَحَ لَكُمْ إِن كَانَ اللَّهُ يُرِيدُ
أَن يُغْوِيَكُمْ هُوَ رَبُّكُمْ وَإِلَيْهِ تُرْجَعُونَ ۝ أَمْ
يَقُولُونَ افْتَرَاهُ قُلْ إِنِ افْتَرَيْتُهُ فَعَلَيَّ إِجْرَامِي
وَأَنَا بَرِيءٌ مِّمَّا تُجْرِمُونَ ۝ وَأُوحِيَ إِلَىٰ نُوحٍ
أَنَّهُ لَن يُؤْمِنَ مِن قَوْمِكَ إِلَّا مَن قَدْ آمَنَ فَلَا
تَبْتَئِسْ بِمَا كَانُوا يَفْعَلُونَ ۝ وَاصْنَعِ الْفُلْكَ
بِأَعْيُنِنَا وَوَحْيِنَا وَلَا تُخَاطِبْنِي فِي الَّذِينَ
ظَلَمُوا إِنَّهُم مُّغْرَقُونَ ۝ وَيَصْنَعُ الْفُلْكَ وَكُلَّمَا
مَرَّ عَلَيْهِ مَلَأٌ مِّن قَوْمِهِ سَخِرُوا مِنْهُ قَالَ
إِن تَسْخَرُوا مِنَّا فَإِنَّا نَسْخَرُ مِنكُمْ كَمَا
تَسْخَرُونَ ۝ فَسَوْفَ تَعْلَمُونَ مَن يَأْتِيهِ عَذَابٌ
يُخْزِيهِ وَيَحِلُّ عَلَيْهِ عَذَابٌ مُّقِيمٌ ۝ حَتَّىٰ إِذَا

మీకు ఏ లాభాన్ని చేకూర్చదు. ఆయనే మీ ప్రభువు. ఆయన వైపునకే మీరు మరలవలసి ఉన్నది. (35) ఓ ప్రవక్తా ! ఇదంతా స్వయంగా అతనే కల్పించాడని వారు. అంటున్నారా ? ఇలా చెప్పు. '' ఒక వేళ నేనే స్వయంగా దీనిని కల్పించి ఉన్నట్లయితే ఆ నేరము యొక్క బాధ్యత నా పై ఉన్నది. మీరు చేస్తూ ఉన్న దానితో నాకు ఎటువంటి సంబంధమూ లేదు.'' (36) నూహ్ కు వహీ ద్వారా ఇలా తెలుపబడింది. నీ జాతిలో ఇది వరకే విశ్వసించిన వారు తప్ప ఇతరులెవ్వరూ విశ్వసించరు. వారి అకృత్యాలకు నిరాశ చెందకు. (37) మా పర్యవేక్షణలో మా వహీకు అనుగుణంగా ఒక నావను తయారు చెయ్యి. దుర్మార్గం చేసిన వారిని గురించి నాకు సిఫారసు చెయ్యకు. వారందరూ ఇప్పుడు మునిగిపోయేవారే. (38) నూహ్ (అ) నావను తయారు చేస్తున్నప్పుడు అతని జాతి నాయకులలో అతని వైపుగా పోయే ప్రతి వాడూ అతనిని ఎగతాళి చేసేవాడు. అతను ఇలా అన్నాడు. ఒక వేళ మీరు మమ్మల్ని ఎగతాళి చేస్తే మేము కూడా మిమ్మల్ని ఎగతాళి చేస్తాము. (39) అతి త్వరలో స్వయంగా మీకే తెలుస్తుంది. అవమానం పాలు చేసే శిక్ష ఎవరిపై పడుతుందో, తొలగని ఆపద ఎవరిపై విరుచుకుపడుతుందో, (40) చివరకు మా ఆజ్ఞ వచ్చినపుడు పొయ్యి పొంగింది. అప్పుడు మేము ఇలా అన్నాము. ప్రతి జాతి నుండి ఒక్కొక్క జంటను పడవలో ఎక్కించు, నీ ఇంటి వారిని కూడా ఇది వరకే సూచింపబడిన వ్యక్తులు తప్ప ఇందులో ఎక్కించు మరియు విశ్వాసులను కూడా ఎక్కించుకో, నూహ్ తో పాటు విశ్వసించిన వారు చాలా కొద్దిమంది మాత్రమే. (41) నూహ్ (అ) ఇలా అన్నాడు. ''ఇందులోకి ఎక్కండి. అల్లాహ్ పేరుతోనే దాని పయనం కూడా, దాని ఆగటం కూడా. నా ప్రభువు-క్షమించేవాడూ, కనికరించే వాడూను. (42) పర్వతాల్లాంటి కెరటాల్లో పడవ వారిని తీసుకొని తరలిపోతూ ఉంది. నూహ్ (అ) తన కుమారున్ని

جَآءَ اَمْرُنَا وَفَارَ التَّنُّوْرُ قُلْنَا احْمِلْ فِيْهَا مِنْ
كُلٍّ زَوْجَيْنِ اثْنَيْنِ وَاَهْلَكَ اِلَّا مَنْ سَبَقَ عَلَيْهِ
الْقَوْلُ وَمَنْ اٰمَنَ ؕ وَمَآ اٰمَنَ مَعَهٗۤ اِلَّا قَلِيْلٌ ۝
وَقَالَ ارْكَبُوْا فِيْهَا بِسْمِ اللّٰهِ مَجْرٖىهَا وَمُرْسٰىهَا ؕ
اِنَّ رَبِّيْ لَغَفُوْرٌ رَّحِيْمٌ ۝ وَهِيَ تَجْرِيْ بِهِمْ فِيْ مَوْجٍ
كَالْجِبَالِ ۫ وَنَادٰى نُوْحُ ۨ ابْنَهٗ وَكَانَ فِيْ مَعْزِلٍ
يّٰبُنَيَّ ارْكَبْ مَّعَنَا وَلَا تَكُنْ مَّعَ الْكٰفِرِيْنَ ۝
قَالَ سَاٰوِيْۤ اِلٰى جَبَلٍ يَّعْصِمُنِيْ مِنَ الْمَآءِ ؕ قَالَ
لَا عَاصِمَ الْيَوْمَ مِنْ اَمْرِ اللّٰهِ اِلَّا مَنْ رَّحِمَ ۚ وَحَالَ
بَيْنَهُمَا الْمَوْجُ فَكَانَ مِنَ الْمُغْرَقِيْنَ ۝ وَقِيْلَ يٰۤاَرْضُ
ابْلَعِيْ مَآءَكِ وَيٰسَمَآءُ اَقْلِعِيْ وَغِيْضَ الْمَآءُ وَقُضِيَ
الْاَمْرُ وَاسْتَوَتْ عَلَى الْجُوْدِيِّ وَقِيْلَ بُعْدًا لِّلْقَوْمِ
الظّٰلِمِيْنَ ۝ وَنَادٰى نُوْحٌ رَّبَّهٗ فَقَالَ رَبِّ اِنَّ ابْنِيْ
مِنْ اَهْلِيْ وَاِنَّ وَعْدَكَ الْحَقُّ وَاَنْتَ اَحْكَمُ
الْحٰكِمِيْنَ ۝ قَالَ يٰنُوْحُ اِنَّهٗ لَيْسَ مِنْ اَهْلِكَ ۚ اِنَّهٗ
عَمَلٌ غَيْرُ صَالِحٍ ۖ فَلَا تَسْـَٔلْنِ مَا لَيْسَ لَكَ بِهٖ عِلْمٌ ؕ
اِنِّيْۤ اَعِظُكَ اَنْ تَكُوْنَ مِنَ الْجٰهِلِيْنَ ۝ قَالَ رَبِّ
اِنِّيْۤ اَعُوْذُ بِكَ اَنْ اَسْـَٔلَكَ مَا لَيْسَ لِيْ بِهٖ عِلْمٌ ؕ
وَاِلَّا تَغْفِرْ لِيْ وَتَرْحَمْنِيْۤ اَكُنْ مِّنَ الْخٰسِرِيْنَ ۝
قِيْلَ يٰنُوْحُ اهْبِطْ بِسَلٰمٍ مِّنَّا وَبَرَكٰتٍ عَلَيْكَ وَ
عَلٰۤى اُمَمٍ مِّمَّنْ مَّعَكَ ؕ وَاُمَمٌ سَنُمَتِّعُهُمْ ثُمَّ
يَمَسُّهُمْ مِّنَّا عَذَابٌ اَلِيْمٌ ۝ تِلْكَ مِنْ اَنْۢبَآءِ
الْغَيْبِ نُوْحِيْهَاۤ اِلَيْكَ ۚ مَا كُنْتَ تَعْلَمُهَاۤ اَنْتَ
وَلَا قَوْمُكَ مِنْ قَبْلِ هٰذَا ۛؕ فَاصْبِرْ ۛؕ اِنَّ الْعَاقِبَةَ
لِلْمُتَّقِيْنَ ۝

పిలిచాడు. ''ఓ నా కుమారా! మా తో పాటు ఎక్కెయ్యి అవిశ్వాసులతో ఉండకు. (43) అతడు ఇలా సమాధానం ఇచ్చాడు. ''నేను ఇప్పుడే ఒక కొండపైకి ఎక్కుతాను. అది నన్ను నీళ్ళ నుండి కాపాడుతుంది. నూహ్ (అ) ఇలా అన్నాడు. ''అల్లాహ్ తీర్పు నుండి రక్షించేది. ఈనాడు ఏ వస్తువూ లేదు. అల్లాహ్ ఎవరినైనా కనికరిస్తే తప్ప, '' ఇంతలోనే ఒక కెరటం వారిద్దరికీ మధ్య అడ్డుగా వచ్చింది. అతడు కూడా మునిగిపోయే వారిలో కలసిపోయాడు. (44) ఆజ్ఞాపించబడింది. ''ఓ భూమి! నీ నీళ్ళన్నీ మ్రింగివెయ్యి, ఆకాశమా! కురవటం మానివెయ్యి, అప్పుడు నీరు భూమిలో ఇంకి పోయింది. తీర్పు జరిగి పోయింది. నావ జూదీ పై ఆగిపోయింది. ''దుర్మార్గుల జాతి తొలగిపోయింది. అని పలకబడింది. (45) నూహ్ తన ప్రభువుతో ఇలా మొరపెట్టుకున్నాడు. '' ప్రభూ! నా కుమారుడు నా కుటుంబంలోని వాడు, నీ వాగ్దానం సత్యమైనది. నీవు పాలకుల్లోకెల్లా ఉత్తముడవు'' (46) ఇలా ఆదేశించబడింది. ''ఓ నూహ్! అతడు నీ కుటుంబంలోని వాడు కాడు. అతడు పాప కార్యాలు చేసేవాడు. కనుక ఏ విషయం గురించి నీకు తెలియదో దాన్ని గురించి నన్ను వేడుకోకు. నిన్ను నీవు అజ్ఞానుల్లో చేర్చుకోవద్దని నేను నీకు ఉపదేశిస్తున్నాను. (47) వెంటనే ఇలా విన్నవించుకున్నాడు. '' ఓ నా ప్రభూ నాకు తెలియని దానిని గురించి నిన్ను ప్రశ్నించటం నుండి నేను నీ శరణు వేడుకుంటున్నాను. ఒక వేళ నీవు నన్ను క్షమించకపోతే నన్ను కరుణించకపోతే నేను సర్వ నాశనం అయిపోతాను. (48) ఇలా ఆదేశించబడింది '' ఓ నూహ్ దిగిపో, నీ పై నీతో పాటు ఉన్న వర్గాల పై మా తరపు నుండి శాంతి శుభాలు కలుగుగాక, కొన్ని వర్గాలకు మేము కొంతకాలం వరకు జీవన సామాగ్రి ని ప్రసాదిస్తాము. తరువాత మా తరపు నుండి వ్యధాభరితమైన శిక్ష వారిపై పడుతుంది. (49) ఓ ప్రవక్తా ఇవి అగోచర విషయాలు, వాటిని మేము నీకు వహీ ద్వారా తెలుపుతున్నాము. ఇంతకు పూర్వం నీవు గానీ నీ జాతి వారు గానీ వాటిని ఎరుగరు. కనుక ఓర్పు వహించు ఫలితం భయభక్తులు గలవారినే వరిస్తుంది.

---

వెనుకటి వాక్యాల్లో కేవలం అల్లాహ్‌నే ప్రార్థించమని ఇంకా అవిశ్వాసం నుండి విగ్రహారాధన నుండి పశ్చాత్తాపపడి అల్లాహ్‌వైపు మరలిన వారికి ఉభయ లోకాల్లో సాఫల్యం ప్రసాదిస్తాడని పేర్కోనబడింది. ఇంకా అల్లాహ్ ఆరాధనను వ్యతిరేకించే వారికి ఉభయలోకాల్లో శిక్షించటం జరుగుతుంది.

ఒక వేళ మక్కా ప్రజలు ప్రవక్త (స) ను, ఖుర్ఆన్ ను తిరస్కరించినా ఎగతాళి చేసినా నూహ్‌జాతి ని శిక్షించినట్లు మక్కా ప్రజలను కూడా శిక్షించడం జరుగుతుంది. అందువల్ల ప్రవక్తనూ, ఖుర్ఆన్‌నూ విశ్వసించమని బోధించబడింది.

25-49 వాక్యాల వ్యాఖ్యానం -

26 - ప్రతి ప్రవక్త వచ్చి తన జాతికి ఇచ్చింది ఈ సందేశమే. ఇంకోచోట ఇలా ఆదేశించాడు. ''మేము నీకు పూర్వం ఏ ప్రవక్తను పంపినా, అతనికి వహీ ద్వారా ''నేను తప్ప వేరే ఆరాధ్యుడు లేడు. కనుక మీరు నాకే దాస్యం చేయండి. అనే విషయాన్నే తెలియజేసాము. (అంబియా - 25) . అంటే నన్ను విశ్వసించకపోయినా, ఏకత్వం సందేశాన్ని అనుసరించకపోయినా కఠినశిక్ష నుండి తప్పించుకోలేరు.

27- ఒక మానవుడు దైవ ప్రవక్త కావటం అవిశ్వాసులకు చాలా ఆశ్చర్యం కలిగించేది. ఈనాడు కూడా చాలా మంది ప్రవక్త (స) మానవుడు అనే విషయాన్ని తిరస్కరిస్తారు. ప్రతి యుగంలో బీదవారు, అల్పసంఖ్యాకులు

మాత్రమే ప్రవక్తలను విశ్వసించారని చరిత్ర సాక్ష్యాధారాలు ఉన్నాయి. ధనవంతులు, అధికారులు, బలవంతులు సత్య సందేశాన్ని తిరస్కరించేవారు, రూమ్ చక్రవర్తి హిర్‌ఖల్ దీన్ని గురించి అబూసుఫియాన్‌ని ప్రశ్నించాడు. దానికి అబూసుఫీ యాన్, బలహీనులు అని సమాధానం ఇచ్చారు. దానికి హిర్‌ఖల్ ప్రవక్తను అనుసరించేది ఇలాంటి వారే అని సాక్షం ఇచ్చాడు. (బుఖారి)

సూరే జుఖ్‌రుఫ్‌లో కూడా ఈ విషయాన్ని గురించి ప్రస్తావించబడింది. (జఖ్‌రుఫ్ - 23.)
విశ్వాసుల ప్రాపంచిక ఈ హీన పరిస్థితిని చూచి అవిశ్వాసులు చిన్న చూపు చూచేవారు కాని విశ్వాసులే గొప్పవారు. అవిశ్వాసులే దురదృష్టవంతులు. విశ్వాసులు అల్లాహ్ ఆయన ప్రవక్త ముందు తమ బుద్ధి బలాన్ని ఉపయోగించేవారు కారు. కాని అవిశ్వాసులు దైవాజ్ఞలను ఉల్లంఘించేవారు. (అహ్‌సనుల్ బయాన్)

29- నూహ్ (అ) తన జాతి వారితో ఈ సందేశ ప్రచార నిమిత్తం ఎటువంటి ప్రతిఫలాన్ని కోరటం లేదని విన్నవించుకున్నారు. నా అనుచరులను తరిమివేయమని మీరు కోరుతున్నారు నేను ఎన్నటికీ అలా చేయలేను. ఎందుకంటే అల్లాహ్ వద్ద వారికి గొప్ప స్థానముంది. వారిని తరిమి వేస్తే అల్లాహ్ పట్టు నుండి నన్ను రక్షించేవారెవరూ ఉండరు. వారు పేద వారూ, బలహీనులే అయినా మీ కంటే ఉన్నతులూ అని హితబోధ చేసారు.

31- ఈ వాక్యంలో నూహ్ (అ) తన జాతి వారితో నేను మీ లాంటి మానవున్ని అని, కాని అల్లాహ్ నాకు దైవదౌత్య బాధ్యత అప్పగించాడని నా వద్ద అల్లాహ్ ఆహార భాండారాలు ఉన్నాయని గానీ, నేను అగోచర జ్ఞానం గలవాడినని గానీ, నేను దైవదూతనని గానీ అనటం లేదు. మరి ఎందువల్ల నా సందేశాన్ని తిరస్కరిస్తున్నారు. ఇంకా ఆ విశ్వాసులను అల్లాహ్ తన కరుణతో ప్రసాదించడని కూడా నేను అనటం లేదు. వారిలో ఉన్న గొప్ప గుణాలను గురించి మీ కంటే ఆ అల్లాహ్‌కే బాగా తెలుసు. ఒక వేళ నేను అలా అంటే అత్యాచారానికి పాల్పడినట్లే. అవిశ్వాసులు బలహీన విశ్వాసులను చిన్న చూపు చూచి వారిపై అత్యాచారానికి పాల్పడ్డారని వ్యాఖ్యానకర్తలు చివరి భాగంలో పేర్కొన్నారు. (తైసీరుర్రహ్మాన్)

32. అంటే అల్లాహ్ మిమ్మల్ని మార్గభ్రష్టులుగా చేయాలనుకుంటే నా సందేశ ప్రచారం, హితబోధ మీ పై ఏ మాత్రం పని చేయవు.

35. ఈ వాక్యంలో ప్రవక్త (స) ను అవిశ్వాసులు మీరు సొంతంగా ఈ ఖుర్‌ఆన్‌ను కల్పించి తెచ్చారనే అపనిందకు సమాధానం ఇవ్వబడింది.

అంటే నేను ఈ ఖుర్‌ఆన్ ని కల్పించలేదు. ఇదే వాస్తవం మీ పాపం మీ పైనే పడుతుంది. ఎందుకంటే మీరు వాస్తవాన్ని కల్పితం అని అన్నారు.

36- ఇప్పటివరకు విశ్వసించిన వారు తప్ప ఇతరులెవ్వరూ విశ్వసించరనీ అల్లాహ్ (త) నూహ్ (అ) కి తెలియజేసాడు. ఈ విషయాన్ని అల్లాహ్ తెలియజేసిన తరువాత నూహ్ (అ) నిరాశ చెంది. ''ఓ అల్లాహ్ ఇప్పుడు భూమి పై ఏ అవిశ్వాసిని వదలకు'' అని శపించారు.

37- అల్లాహ్ (అ) కఠిన శిక్షను పంపించే ముందు ఒక పడవను నిర్మించమని నూహ్ (అ) ని ఆదేశించాడు. అవిశ్వాసులను గురించి ప్రార్థించుటను నిషేధించాడు. ఎందుకంటే వారిని భయంకర తుఫాన్ ద్వారా నాశనం చేసే నిర్ణయం తీసుకోబడింది గనుక.

38. నూహ్ (అ) పడవను తయారు చేస్తున్నప్పుడు అవిశ్వాసులు చూసి ప్రవక్త అయిన తరువాత ఇప్పుడు పడవలు తయారు చేసే వాడైపోయాడు. ఇదంతా నీటికి దూరంగా మైదానంలో జరిగింది. అందువల్లే అవిశ్వాసులు ఈ విధంగా ప్రశ్నించారు. అంతకు ముందు ఎన్నడూ వారు పడవను చూసిలేరు. ''ఎగతాలి చేసేవారు అప్పుడు నూహ్ (అ) ఇప్పుడు మీరు ఎగతాళి చేయండి. రేపు మేము మిమ్మల్ని ఎగతాళి చెస్తాం.

39- అప్పుడు మీకు ఎవరు కఠిన శిక్షను, నీచమైన శిక్షకు ఎవరు అర్హులో మీకు తెలిసిపోతుంది. అని ఉపదేశించబడింది.

40- నూహ్ జాతి శిక్షా సమయం రాగానే నీరు పొంగడం ప్రారంభమయింది. అప్పుడు అల్లాహ్ పశువుల జంతువుల జతలను ఇంకా ఇతర విశ్వాసులను, పడవ పై ఎక్కించుకోవలసిందిగా నూహ్ (అ) ను ఆదేశించాడు. ఖతాదహ్, ఇబ్నె జరీర్ ల ప్రకారం వీరి సంఖ్య 8 ఉంది. అతని భార్య, అతని ముగ్గురు కుమారులు, వారి భార్యలు, అతని కుమారుడు కన్ఆన్, అతని భార్య ఉమ్మెకన్ఆన్ విశ్వసించలేదు. అందువల్లే వారు పడవపై ఎక్కలేదు. అయితే ఇబ్నె అబ్బాస్ (ర) ప్రకారం వారి సంఖ్య 80 అని ఉంది. వీరిలో నూహ్ కుమారులు సామ్ హామ్, యాఫిస్ వీరి భార్యలు, వీరిలోనే ఒకరు జుర్హుమ్ అని ఉండేవారు. ఈ పేరుతోనే ఒక వంశము ప్రఖ్యాతి గాంచింది. హాజిరహ్ (అ) ఇస్మాయీల్ (అ) తర్వాత మక్కాలో స్థిరపడిపోయారు. 41. నూహ్ (అ) దైవ శిక్ష రావటం చూసి విశ్వాసులకు పడవలో ఎక్కమని ఆదేశించారు. అల్లాహ్ పేరుతో నడుస్తుంది. అల్లాహ్ పేరుతో ఆగుతుంది. మన ప్రభువు క్షమిచేవాడూ, కరుణించేవాడు మనల్ని తప్పకుండా ఈ తుఫాన్ నుండి రక్షిస్తాడు.'' అని అన్నారు. ధార్మిక పండితులు ఈ వాక్యం ఆధారంగా వాహనం పై, ఎక్కినపుడు. ''బిస్మిల్లాహ్'' పఠించాలని తీర్మానించారు. ప్రవక్త (స) హదీసు కూడా దీన్ని సమర్థిస్తుంది. (తైసీరుర్రహ్మాన్)

42- ఆ పడవ విశ్వాసులను తీసుకొని ఆ మహాజలప్రవాహంలో నడుస్తూ ఉండేది. ఒక అభిప్రాయం ప్రకారం 80 మైళ్ళు అని ఉంది. ఆ పడవ దైవాదేశం వల్ల ఆ మహా ప్రవాహంలో ఎటువంటి ఆటంకం లేకుండా పారుతూ పోయేది.

43 - నూహ్ (అ) తన కుమారునితో అప్యాయంగా పడలోనికి ఎక్కుమని నచ్చజెప్పాడు. అతడు అతని నాలుగవ కుమారుడు అతని పేరు యామ్. తనను విశ్వసించి ఇతర సోదరుల్లా పడవ లోకి ఎక్కుమని, అవిశ్వాసుల్లో కలిసి పోకూడదని ఉపదేశించారు. అప్పుడు అతని కుమారుడు కొండ పైకి ఎక్కి నన్ను నేను రక్షించుకోగలనని అన్నాడు. ఆ అమాయకుడు ఆ నీళ్ళు కొండ పైకి రావు అని అనుకున్నాడు. అప్పుడు నూహ్ ఓ నా కుమారుడా ? ఇది వరద కాదు అల్లాహ్ శిక్ష దీన్నుండి అల్లాహ్ కరుణించిన వాడే తప్పించుకోగలడు. అని హితవు చేసాడు. ఇంతలోనే ఒక పెద్ద కెరటం వారి మధ్యకు వచ్చి తండ్రి కొడుకులను శాశ్వాతంగా వేరు చేసింది. చూస్తూ ఉండగానే కొడుకు తండ్రి చూపుల నుండి అదృశ్యమైపోయాడు.

44- భూమి పై ఉన్న వారందరూ మునిగిపోయారు. పడవలో ఉన్న వారు మాత్రమే మిగిలారు. అప్పుడు అల్లాహ్ (త) నీటినంతా పీల్చుకోమని భూమి ఆదేశించాడు. ఆకాశాన్ని వర్షం ఆపమని ఆదేశించాడు. నీరంతా ఇంకిపోయింది. ఈ విధంగా అవిశ్వాసులందరూ మరణించారు. పడవ ప్రయాణీకులందరినీ తీసుకొని జూదీ కొండపై నిలిచింది. (అల్‌ఫజ్‌లుల్ కబీర్)

46- నీ సొంత కుమారుడైనా పాపకార్యాలు చేసిన కారణంగా మీ వాడు అనబడే అర్హత కోల్పోయాడు.

47- ఈ వృత్తాంతం వల్ల ఒక గొప్ప గుణపాఠం దొరుకుతుంది. అల్లాహ్ వద్ద కేవలం విశ్వాసం, సత్కార్యాలకే గౌరవం విలువ ఉంది. ఒక గొప్ప ప్రవక్త తన కొడుకుని రక్షించలేకపోయారు. అలాంటప్పుడు సయ్యిద్ అవటం మహా పురుషులు రక్షిస్తారని భావించటం ఎంతమాత్రం లాభం చేకూర్చదు. దీని వల్ల ప్రవక్తలకు అగోచర జ్ఞానం ఉండదని, వారు ఇలాంటి దుఆ చేయరని తెలుస్తుంది. ప్రవక్తలు ప్రజలకు ఆదర్శప్రాయులు అందువల్లే వారికి కఠినంగా హెచ్చరించటం జరుగుతుంది.

48- నీతో పాటు ఉన్న వారి నుండి కూడా తరువాతి తరాలలో అవిశ్వాసులు పుడతారని వారు కూడా అల్లాహ్ విధానం ద్వారా కఠిన శిక్షకు గురి అవుతారని అల్లాహ్ (త) నూహ్ (అ) తెలి య జేసాడు.

49- నూహ్ (అ) కి ప్రవక్త (స) కి మధ్య కాలం నాలుగువేల సంవత్సరాలు, ఈ కాలానికి సంబంధించిన వివరాలు ఇవ్వటం కూడా ప్రవక్త దైవ దౌత్యానికి అగోచర జ్ఞానం లేదనటానికి నిదర్శనం (తైసీరుల్ ఖుర్‌ఆన్).

---

50-73 వాక్యాలఅనువాదం -

(50) ఆద్ జాతి వైపునకు మేము వారి సోదరుడైన హూద్ ను పంపాము. అతను ఇలా అన్నాడు. ''నా జాతి సోదరులారా ! అల్లాహ్‌ను ఆరాధించండి. ఆయన తప్ప మీకు మరొక దేవుడు లేడు. మీరు సృష్టించినటువంటిది. కేవలం అసత్యమే. (51) ఓ నా ప్రజలారా ! ఈ పని కొరకు నేను మీ నుండి ఏ ప్రతిఫలాన్ని కోరను నాకు ప్రతిఫలం ఇవ్వటం నన్ను సృష్టించిన వాని బాధ్యత. మీరు తెలివిని ఏ మాత్రం ఉపయోగించరా ? (52) ఓ నా జాతి ప్రజలారా ! మీ ప్రభువును క్షమాభిక్ష కోరండి. ఆయన వైపునకు పశ్చాత్తాపంతో మరలండి. ఆయన మీకై ఆకాశం ద్వారాలను తెరుస్తాడు. ఇప్పుడున్న శక్తికి మించిన శక్తిని ప్రసాదిస్తాడు. దోషుల్లా విముఖులు కాకండి.

وَإِلَىٰ عَادٍ أَخَاهُمْ هُودًا ۚ قَالَ يَٰقَوْمِ
اعْبُدُوا اللَّهَ مَا لَكُم مِّنْ إِلَٰهٍ غَيْرُهُ ۖ إِنْ أَنتُمْ إِلَّا
مُفْتَرُونَ ۝ يَٰقَوْمِ لَا أَسْأَلُكُمْ عَلَيْهِ أَجْرًا ۖ إِنْ أَجْرِيَ
إِلَّا عَلَى الَّذِي فَطَرَنِي ۚ أَفَلَا تَعْقِلُونَ ۝ وَيَٰقَوْمِ
اسْتَغْفِرُوا رَبَّكُمْ ثُمَّ تُوبُوا إِلَيْهِ يُرْسِلِ السَّمَاءَ عَلَيْكُم
مِّدْرَارًا وَيَزِدْكُمْ قُوَّةً إِلَىٰ قُوَّتِكُمْ وَلَا تَتَوَلَّوْا
مُجْرِمِينَ ۝ قَالُوا يَٰهُودُ مَا جِئْتَنَا بِبَيِّنَةٍ وَمَا نَحْنُ
بِتَارِكِي آلِهَتِنَا عَن قَوْلِكَ وَمَا نَحْنُ لَكَ بِمُؤْمِنِينَ ۝
إِن نَّقُولُ إِلَّا اعْتَرَاكَ بَعْضُ آلِهَتِنَا بِسُوءٍ ۗ
قَالَ إِنِّي أُشْهِدُ اللَّهَ وَاشْهَدُوا أَنِّي بَرِيءٌ مِّمَّا
تُشْرِكُونَ ۝ مِن دُونِهِ ۖ فَكِيدُونِي جَمِيعًا ثُمَّ لَا

(53) వారు ఇలా సమాధానమిచ్చారు. హూద్! నీవు మా వద్దకు స్పష్టమైన ఏ సాక్ష్యాన్నీ తీసుకురాలేదు. నీవు చెప్పినంత మాత్రాన మేము మా ఆరాధ్య దైవాలను వదలి పెట్టలేము. నిన్ను మేము విశ్వసించటం లేదు. (54) మా ఆరాధ్య దైవాలలో ఎవరి దెబ్బ అయినా నీ పై పడిందని భావిస్తున్నాము హూద్ ఇలా అన్నాడు. నేను అల్లాహ్ ను సాక్షిగా నిలబెడుతున్నాను. మీరు కూడా సాక్షులుగా ఉండండి. మీరు అల్లాహ్‌కు సాటి కల్పిస్తున్న దానికీ నాకూ ఎటువంటి సంబంధం లేదు. (55) మీరంతా కలసి నాకు వ్యతిరేకంగా కుట్రపన్నండి. నాకు ఏ మాత్రం వ్యవధీ ఇవ్వకండి. (56) నా ప్రభువూ, మీ ప్రభువూ అయిన అల్లాహ్‌నే నేను నమ్ముకున్నాను. ఏ ప్రాణి పట్టూ ఆయన చేతుల్లో లేకుండా లేదు. నిస్సందేహంగా నా ప్రభువు మార్గమే రుజుమార్గం. (57) ఒక వేళ మీరు మీ ముఖాలను తిప్పుకోదలిస్తే తిప్పుకోండి. ఏ సందేశంతో నేను మీ వద్దకు పంపబడ్డానో, ఆ సందేశాన్ని నేను మీకు అందజేసాను. నా ప్రభువు మీ స్థానంలో మరొక జాతిని ప్రభవింపజేస్తాడు. వారికి మీరు ఏ మాత్రం హాని చెయ్యలేరు. నిస్సందేహంగా నా ప్రభువు ప్రతి వస్తువునూ కనిపెట్టి ఉన్నాడు. (58) మా ఆజ్ఞ వచ్చినపుడు మేము మా కారుణ్యం ద్వారా హూద్‌కూ, అతనితో పాటు విశ్వాసులకూ విముక్తిని ప్రసాదించావము. వారిని ఒక కఠిన శిక్ష నుండి రక్షించాము. (59) వీరే ఆద్ జాతి వారు వారు తమ ప్రభువు వాక్యాలను తిరస్కరించారు. ఆయన పంపిన ప్రవక్తల ఆదేశాలను వారు అనుసరించలేదు. అధికారం గల నిరంకుశుడైన ప్రతి సత్య విరోధికి విధేయత చూపారు. (60) చివరకు ఈ లోకంలో కూడా వారి పై శాపం పడింది. తీర్పు దినం నాడు కూడా పడుతుంది. విను! ఆద్ జాతి వారు కూడా తమ ప్రభువును తిరస్కరించారు విను, ఆద్, హూద్ జాతుల ప్రజలు నాశనం అవుగాక.

تُنْظِرُوْنِ ۝ اِنِّيْ تَوَكَّلْتُ عَلَى اللّٰهِ رَبِّيْ وَرَبِّكُمْ ؕ
مَا مِنْ دَآبَّةٍ اِلَّا هُوَ اٰخِذٌۢ بِنَاصِيَتِهَا ؕ اِنَّ رَبِّيْ
عَلٰى صِرَاطٍ مُّسْتَقِيْمٍ ۝ فَاِنْ تَوَلَّوْا فَقَدْ اَبْلَغْتُكُمْ
مَّآ اُرْسِلْتُ بِهٖۤ اِلَيْكُمْ ؕ وَيَسْتَخْلِفُ رَبِّيْ قَوْمًا غَيْرَكُمْ ۚ
وَلَا تَضُرُّوْنَهٗ شَيْـًٔا ؕ اِنَّ رَبِّيْ عَلٰى كُلِّ شَيْءٍ حَفِيْظٌ ۝
وَلَمَّا جَآءَ اَمْرُنَا نَجَّيْنَا هُوْدًا وَّالَّذِيْنَ اٰمَنُوْا مَعَهٗ
بِرَحْمَةٍ مِّنَّا ۚ وَنَجَّيْنٰهُمْ مِّنْ عَذَابٍ غَلِيْظٍ ۝
وَتِلْكَ عَادٌ ۟ جَحَدُوْا بِاٰيٰتِ رَبِّهِمْ وَعَصَوْا رُسُلَهٗ
وَاتَّبَعُوْۤا اَمْرَ كُلِّ جَبَّارٍ عَنِيْدٍ ۝ وَاُتْبِعُوْا فِيْ هٰذِهِ
الدُّنْيَا لَعْنَةً وَّيَوْمَ الْقِيٰمَةِ ؕ اَلَاۤ اِنَّ عَادًا كَفَرُوْا
رَبَّهُمْ ؕ اَلَا بُعْدًا لِّعَادٍ قَوْمِ هُوْدٍ ۝ وَاِلٰى ثَمُوْدَ
اَخَاهُمْ صٰلِحًا ۘ قَالَ يٰقَوْمِ اعْبُدُوا اللّٰهَ مَا لَكُمْ
مِّنْ اِلٰهٍ غَيْرُهٗ ؕ هُوَ اَنْشَاَكُمْ مِّنَ الْاَرْضِ وَ
اسْتَعْمَرَكُمْ فِيْهَا فَاسْتَغْفِرُوْهُ ثُمَّ تُوْبُوْۤا اِلَيْهِ ؕ
اِنَّ رَبِّيْ قَرِيْبٌ مُّجِيْبٌ ۝ قَالُوْا يٰصٰلِحُ قَدْ كُنْتَ
فِيْنَا مَرْجُوًّا قَبْلَ هٰذَاۤ اَتَنْهٰىنَاۤ اَنْ نَّعْبُدَ
مَا يَعْبُدُ اٰبَآؤُنَا وَاِنَّنَا لَفِيْ شَكٍّ مِّمَّا تَدْعُوْنَاۤ
اِلَيْهِ مُرِيْبٍ ۝ قَالَ يٰقَوْمِ اَرَءَيْتُمْ اِنْ كُنْتُ
عَلٰى بَيِّنَةٍ مِّنْ رَّبِّيْ وَاٰتٰىنِيْ مِنْهُ رَحْمَةً فَمَنْ
يَّنْصُرُنِيْ مِنَ اللّٰهِ اِنْ عَصَيْتُهٗ ۫ فَمَا تَزِيْدُوْنَنِيْ
غَيْرَ تَخْسِيْرٍ ۝ وَيٰقَوْمِ هٰذِهٖ نَاقَةُ اللّٰهِ لَكُمْ
اٰيَةً فَذَرُوْهَا تَاْكُلْ فِيْۤ اَرْضِ اللّٰهِ وَلَا تَمَسُّوْهَا
بِسُوْٓءٍ فَيَاْخُذَكُمْ عَذَابٌ قَرِيْبٌ ۝ فَعَقَرُوْهَا
فَقَالَ تَمَتَّعُوْا فِيْ دَارِكُمْ ثَلٰثَةَ اَيَّامٍ ؕ ذٰلِكَ
وَعْدٌ غَيْرُ مَكْذُوْبٍ ۝ فَلَمَّا جَآءَ اَمْرُنَا نَجَّيْنَا

صٰلِحًا وَّالَّذِيْنَ اٰمَنُوْا مَعَهٗ بِرَحْمَةٍ مِّنَّا وَمِنْ
خِزْيِ يَوْمِىِٕذٍ ۭ اِنَّ رَبَّكَ هُوَ الْقَوِيُّ الْعَزِيْزُ ۝
وَاَخَذَ الَّذِيْنَ ظَلَمُوا الصَّيْحَةُ فَاَصْبَحُوْا فِيْ
دِيَارِهِمْ جٰثِمِيْنَ ۝ كَاَنْ لَّمْ يَغْنَوْا فِيْهَا ۭ اَلَآ اِنَّ
ثَمُوْدَا۟ كَفَرُوْا رَبَّهُمْ ۭ اَلَا بُعْدًا لِّثَمُوْدَ ۝
وَلَقَدْ جَاۗءَتْ رُسُلُنَآ اِبْرٰهِيْمَ بِالْبُشْرٰي قَالُوْا
سَلٰمًا ۭ قَالَ سَلٰمٌ فَمَا لَبِثَ اَنْ جَاۗءَ بِعِجْلٍ حَنِيْذٍ ۝
فَلَمَّا رَآٰ اَيْدِيَهُمْ لَا تَصِلُ اِلَيْهِ نَكِرَهُمْ وَاَوْجَسَ
مِنْهُمْ خِيْفَةً ۭ قَالُوْا لَا تَخَفْ اِنَّآ اُرْسِلْنَآ اِلٰى
قَوْمِ لُوْطٍ ۝ وَامْرَاَتُهٗ قَاۗىِٕمَةٌ فَضَحِكَتْ فَبَشَّرْنٰهَا
بِاِسْحٰقَ ۙ وَمِنْ وَّرَاۗءِ اِسْحٰقَ يَعْقُوْبَ ۝ قَالَتْ
يٰوَيْلَتٰٓى ءَاَلِدُ وَاَنَا عَجُوْزٌ وَّھٰذَا بَعْلِيْ شَيْخًا ۭ
اِنَّ ھٰذَا لَشَيْءٌ عَجِيْبٌ ۝ قَالُوْٓا اَتَعْجَبِيْنَ مِنْ اَمْرِ
اللّٰهِ رَحْمَتُ اللّٰهِ وَبَرَكٰتُهٗ عَلَيْكُمْ اَهْلَ الْبَيْتِ ۭ
اِنَّهٗ حَمِيْدٌ مَّجِيْدٌ ۝

(61) సమూద్ జాతి వద్దకు మేము వారి సోదరుడైన సాలెహ్‌ను పంపాము. అతను ఇలా హితోపదేశం చేసాడు. ''ఓ నా జాతి ప్రజలారా ! అల్లాహ్‌నే ఆరాధించండి. ఆయన తప్ప మీకు మరొక దేవుడు లేడు. ఆయనే మిమ్మల్ని భూమి నుండి సృష్టించాడు. ఇక్కడ మీకు నివాసం ఏర్పాటు చేసాడు. కనుక ఆయనను మీరు క్షమాబిక్ష కోరండి. ఆయన వైపునకు పశ్చాత్తాపంతో మరలండి. నిస్సందేహంగా నా ప్రభువు సమీపంలోనే ఉన్నాడు. ప్రార్థనలకు సమాధానం కూడా ఇస్తాడు. (62) వారు ఇలా అన్నారు. సాలిహ్ ! నిన్నటి వరకు మా మధ్య ఉన్న నీ మీద మేము గొప్ప ఆశలు పెట్టుకున్నాము. మా తాత ముత్తాతలు పూజించిన దేవుళ్ళ నుండి మమ్మల్ని ఆపదలచుకున్నావా ? నీవు ఏ మార్గం వైపునకు మమ్మల్ని పిలుస్తున్నావో, ఆ మార్గాన్ని గురించి మాకు పెద్ద అనుమానం ఉంది. అది మమ్మల్ని అనుమానానికి గురిచేసింది. (63) సాలిహ్ ఇలా అన్నాడు. ''నా జాతి ప్రజలారా ! ఈ విషయాన్ని గురించి కొంతైనా ఆలోచించారా ? ఒక వేళ నేను నా ప్రభువు తరపు నుండి వచ్చిన ఒక స్పష్టమైన నిదర్శనాన్ని కలిగి ఉంటే, ఇంకా ఆయన నాకు తన కారుణ్యాన్ని కూడా ప్రసాదించి ఉంటే, ఆ తరువాత ఒక వేళ నేను అల్లాహ్‌కు అవిధేయత చూపితే ఆయన పట్టు నుండి నన్ను ఎవరు రక్షిస్తారు ? ఇంకా నన్ను నష్టంలోనికి నెట్టటానికి తప్ప మీరు నాకు ఏ విధంగా ఉపయోగపడతారు ? (64) ఓ నా జాతి ప్రజలారా, అల్లాహ్ యొక్క ఈ ఒంటె మీ కొరకు ఒక నిదర్శనంగా ఉంది. దానిని అల్లాహ్ భూమి పై మేయటానికి స్వేచ్ఛగా వదలి పెట్టండి. దాని జోలికి ఏ మాత్రం పోకండి. అలా చేస్తే దైవశిక్ష మీ పై అవతరించటానికి ఎంతో సేపు పట్టదు.'' (65) వారు ఒంటెను చంపివేసారు. అప్పుడు సాలిహ్ వారిని ఇలా హెచ్చరించాడు. ''కేవలం మూడు రోజులు మాత్రమే మీరు మీ ఇళ్ళల్లో గడపండి. ఈ వాగ్దానం తప్పకుండా నెరవేరుతుంది. (66) చివరకు మా తీర్పు సమయం వచ్చినపుడు, మేము మా కారుణ్యంతో సాలిహ్‌నూ, అతనితోపాటు విశ్వాసులనూ రక్షించాము. అప్పటి పరాభవం నుండి వారిని కాపాడాము. నిస్సందేహంగా నీ ప్రభువు మాత్రమే శక్తిమంతుడూ, ప్రాబల్యం కలవాడూనూ, (67) దుర్మార్గానికి పాల్పడిన వారిపై ఒక పెద్ద ప్రేలుడు విరుచుకుపడింది. అప్పుడు వారు తమ గృహాలలో చలనమూ చైతన్యమూ లేకుండా పడిపోయారు. (68) అసలు వారు అక్కడ ఎప్పుడూ నివసించలేదన్నట్లుగా, విను, సమూద్ జాతి వారు తమ ప్రభువును తిరస్కరించారు. విను , సమూద్ జాతి వారు నాశనం అవుగాక.

(69) ఇబ్రాహీమ్ వద్దకు మా దూతలు శుభవార్తను తీసుకొని వచ్చారు. మీకు సలామ్ అని వారు పలికారు. మీకూ సలామ్ అని బ్రాహీమ్ బదులు పలికాడు. ఆ తరువాత కొద్ది సేపటికే ఇబ్రాహీమ్ మేపిన ఆవుదూడను తీసుకొని వచ్చాడు. (70) కాని వారి చేతులు భోజనం మీదకు పోకుండా ఉండటాన్ని చూసి ఆయన వారిని అనుమానించాడు. మనస్సులో భయపడ్డాడు. వారు ఇలా అన్నారు. ''భయపడకు'' మేము లూత్ జాతి వైపునకు పంపబడ్డాము. (71) ఇబ్రాహీము భార్య అక్కడే నిలబడి ఉంది. ఆమె ఇది విని నవ్వింది. అప్పుడు ఆమెకు ఇస్హాఖ్ శుభవార్తనూ, ఇస్హాఖ్ తరువాత యాఖూబ్ శుభవార్తనూ అందజేసాము. (72) ఆమె ఇలా అన్నది. ''నా దౌర్భగ్యం, నాకు ఇప్పుడా పిల్లలు పుట్టేది ? నేనూ ముసలిదాన్ని నా భర్త కూడా వృద్ధుడే ఇది చాలా విచిత్రమైన విషయం.'' (73) దైవదూతలు ఇలా అన్నారు. ''అల్లాహ్ ఆజ్ఞ పట్ల ఆశ్చర్యపడుతున్నావా ? ఇబ్రాహీము కుటుంబ సభ్యులారా ! అల్లాహ్ కారుణ్యమూ. ఆయన శుభాశీస్సులూ, మీ పై ఉన్నాయి. నిస్సందేహంగా అల్లాహ్ యే స్తోత్రానికి అర్హుడు. ఘనత గలవాడు.

---

వాక్యాల సంబంధం – ఏ జాతైనా అల్లాహ్ ప్రవక్తను తిరస్కరించినా, అల్లాహ్ గ్రంథాన్ని తిరస్కరించినా దానిని కఠినంగా శిక్షించడం జరుగుతుందని పేర్కోనబడింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో హూద్, సమూద్ జాతులపై వచ్చిన కఠిన శిక్ష గురించి పేర్కోనడం జరిగింది.

50–73 వాక్యాల వ్యాఖ్యానం –

51– నిర్మలమైన మనస్సుతో సందేశ ప్రచారం, హితబోధల కష్టనష్టాలు భరించే తాను చేసిందానికి ప్రతి ఫలం లభిస్తుందని నమ్మే వ్యక్తి మీ నుండి ఎటువంటి ప్రతిఫలమూ కోరడు.

52– లేదా మీ అసత్య దైవాల్ని వదలి అతని వైపుకు మరలండి. అనేక ఉల్లేఖనల ప్రకారం ఆద్‌జాతి పై వర్షాలు పడక కరవు అనేక సంవత్సరాల వరకు తాండవించింది. అప్పుడు హూద్ (అ) వారితో ఇలా అన్నారు. ''విశ్వసించి తమ తప్పులను ఒప్పుకొని పశ్చాత్తాపం చెందితే అల్లాహ్ దయ వలన వర్షం పడుతుంది. కరవుకు బదులు అన్ని రకాల సంపదలూ లభిస్తాయి. (వ ఆలి ముత్తజయ్యుల్) అనేక హదీసుల్లో పశ్చాత్తాపం లాభాలు ప్రస్తావించబడ్డాయి.

ఒక ఉల్లేఖనలో క్షమాపణ కోరుట అలవాటుగా చేసుకుంటే అతని ప్రతి ఆపద తొలగిపోతుంది. ప్రతి సమస్య పరిష్కరించబడుతుంది. ఊహించని విధంగా అతని అవసరాలు తీర్చబడతాయి.'' అని ఉంది. అల్లాహ్‌కు అవిధేయత చూపటం మహా నేరం.

54–ఈనాడు ముస్లిములు మహా పురుషుల పట్ల మూఢనమ్మకాలకు గురి అయ్యారు. అసలు ముస్లిములు 'అల్లాహ్ తప్ప ఇతరులెవ్వరూ ఏ మాత్రం లాభం గానీ నష్టంగానీ కలిగించలేరని దృఢ విశ్వాసాన్ని కలిగి ఉండాలి. అంటే మీ ఈ విగ్రహాలతో నాకు ఎలాంటి సంబంధం లేదు. (వహీదీ)

55- మీరూ మీ ఈ అసత్య ఆరాధ్యులు అందరూ కలసినా నన్ను ఏమీ చేయలేరు. నాకు వ్యతిరేకంగా ఎలాంటి కుట్ర అయినా పన్నండి. మీరూ మీ అసత్య ఆరాధ్యులూ ఇద్దరూ అసత్యవాదులే. (వహీదీ).

56- రుజు మార్గం పై నడిచేవాడు అల్లాహ్‌ను కలుస్తాడు. అందరి పై అతని అధికారం ఉంది. ఆయన ఎవరి పట్ల అన్యాయంగా ప్రవర్తించడు. (ఇబ్నెకసీర్)

57- నా సందేశాన్ని స్వీకరించకుండా అవిశ్వాసాన్నే అవలంభిస్తూ ఉండండి. అల్లాహ్ అన్నీ తెలిసినవాడు గనుక ఆయన మీ కీడు నుండి నన్ను కాపాడుతాడు. (షౌకానీ)

59- వారు కేవలం హూద్‌ని తిరస్కరించారు. కాని ఒక ప్రవక్తను తిరస్కరించడం అందరినీ తిరస్కరించినట్లే. అందువల్లే వారు ప్రవక్తలను తిరస్కరించారు. అని పేర్కొనబడింది. (షౌకానీ). అనీద్ అంటే సత్యాన్ని తిరస్కరించేవాడు ఆయనకు అవిధేయత చూపేవాడు. అంటే జాతి నాయకులు అని అర్థం. (ఇబ్నెకసీర్).

60- అంటే తీర్పుదినం నాడు ఈ విధంగా పెడబొబ్బలు పెడ్తారు. ఒక ఉల్లేఖన ప్రకారం ఆద్ జాతి తరువాత అల్లాహ్ (త) పంపిన ప్రవక్తలందరూ ఆద్‌ని శపించారు. అంటే వారికి ఉభయ లోకాల్లోనూ శపించబడింది. (షౌకానీ). సాలిహ్ (అ) కూడా అన్నిటికంటే ముందు తన జాతిని ఏకత్వం గురించి సందేశ ప్రచారం చేసారు. ప్రవక్తలందరూ ఈ విధానాన్నే అనుసరించారు. అంటే మొదట మిమ్మల్ని మట్టితో సృష్టించారు. ఆదమ్ హవ్వాలను మట్టితో సృష్టించటం జరిగింది. అతని వీపు నుండి మానవులందరినీ సృష్టించటం జరిగింది. మీరు తింటున్నది. భూమి నుండే వస్తుంది. దాన్నుండే వీర్యం తయారవుతుంది. ఆ వీర్యమే స్త్రీ గర్భంలో ప్రవేశించి మానవ సృష్టికి కారణ భూతమవుతుంది. అంటే మీకు భూమి పై నివసించే శక్తిని ప్రసాదించాడు. మీరు నివసించడానికి గృహాలు నిర్మిస్తారు. ఆ హారానికి పంటలు పండిస్తారు. ఇతర అవసరాలకు పరిశ్రమలు ప్రారంభిస్తారు.

62- అంటే ప్రవక్త తన జాతిలో నైతిక విలువల్లో సద్గుణాల్లో ఆదర్శవంతుడుగా ఉంటాడు. అందుకే జాతి అతని నుండి మంచి కోరుకుంటుంది. సాలిహ్ ప్రవక్త కూడా తన జాతిలో గొప్ప ఆదర్శణీయులుగా ఉండేవారు. కాని ఎప్పుడైతే ఏకత్వం గురించి సందేశం ఇచ్చారో వెంటనే వారి కళ్ళకు ముళ్ళులా కనపడసాగారు. అతని సందేశాన్ని అనుమానించారు.

63-మీరు కోరినట్లు నేను సందేశప్రచారం మానివేస్తే, ఇలా చేస్తే మీరు నాకు ఎటువంటి లాభమూ చేకూర్చలేరు. అయితే నష్టాన్నే అధికం చేస్తారు.

64-68 సమూద్ జాతి వినాశనం వారి వివరాలు సూరే ఆరాఫ్‌లో పేర్కొనడం జరిగింది.

69- వారు అల్లాహ్ పంపిన దైవదూతలు. ఇబ్రాహీమ్‌కి ఇస్‌హాఖ్ శుభవార్త ఇవ్వటానికి వచ్చారు. వారు లూత్ జాతి వైపు పంపబడ్డారని పేర్కొనడం జరిగింది. ఆ అతిధులు సలామ్ చేసారు. ఇబ్రాహీమ్ కూడా వారికి ప్రతి సలామ్ చేసారు. వారు ఆతిథ్యం స్వీకరించనందున అతనికి భయం వేసింది. దైవదూతలు గ్రహించి భయపడకండి. మేము లూత్ జాతి వైపు కఠిన శిక్షతో పంపబడ్డాము. అని అన్నారు.

70- ఇబ్రాహీమ్ (అ) అతిథుల ముందు అన్నపానీయాలను సమర్పించటం వారు ఆతిథ్యం స్వీకరించకపోవటం చూసి సారహ్ (అ) పక్కున నవ్వారు.

72- శుభవార్త వినగానే సారహ్ (అ) ఆశ్చర్యపడుతూ భార్యాభర్తలిద్దరూ ముసలివారు. మరి సంతానం ఎలా కలుగుతుంది. అని చేత్తో నోటిపై కొట్టుకుంటూ ఆశ్చర్యం వ్యక్తం చేసారు.

73-అల్లాహ్ ఆజ్ఞపట్ల, ఆయన శక్తి పట్ల ఆశ్చర్యపడనవసరం లేదు అని దైవదూతలు అన్నారు. మీకు తప్పకుండా సంతానం కలుగుతుందని శుభవార్త తెలిపారు. ఓ ప్రవక్త కుటుంబం సభ్యులారా మీపై అల్లాహ్ కారుణ్యం, కటాక్షం ఉన్నాయి. అల్లాహ్ గొప్పవాడు మహోన్నతుడూను.

---

### 74-99 వాక్యాల అనువాదం

(74) ఇబ్రాహీము యొక్క భయం తొలగిపోయి శుభవార్త వచ్చిన తరువాత అతను లూత్ జాతి వారి గురించి మాతో మాట్లాడసాగాడు. (75) నిస్సందేహంగా ఇబ్రాహీము సహనశీలుడూ, మృదు స్వభావుడూ మరలేవాడూను. (76) ఓ ఇబ్రాహీము, దీనికి దూరంగా ఉండు ఎందుకంటే నీ ప్రభువు ఆజ్ఞ వచ్చేసింది. ఇక వారిపై ఆ శిక్ష వచ్చి పడటం తథ్యం. అది ఎవరు తప్పించినా తప్పదు. (77) మా దూతలు లూత్ వద్దకు వచ్చినపుడు వారి రాకకు అతను చాలా భయపడ్డారు. అతని హృదయం కృంగిపోయింది. ''ఈ రోజు ఒక పెద్ద ఆపద రోజు'' అని అన్నాడు. (78) అతని జాతి ప్రజలు అప్రయత్నంగా అతని ఇంటి వైపునకు పరుగెత్తారు. మొదటి నుండీ వారు నీచ కార్యాలకు అలవాటుపడ్డారు. లూత్ వారితో ఇలా అన్నాడు. ఓ నా జాతి ప్రజలారా, ఇదిగో నా కుమార్తెలు ఉన్నారు. మీరు మీకు ఎక్కువ పరిశుద్ధత గల వారు. కొంచమైనా దేవునికి భయపడండి. నా అతిధుల విషయంలో నన్ను అవమానం పాలు చేయకండి. మీలో ఒక్కడైనా మంచివాడు లేడా ? (79) వారు ఇలా అన్నారు. ''నీకూ తుళ్ళు అవసరం మాకు లేదని నీకు బాగా తెలుసు , అసలు మేము కోరేది ఏమిటో కూడా నీకు తెలుసు. (80) లూత్ (అ) ఇలా అన్నాడు. ''మీకు బుద్ధి చెప్పే బలం నాకు

فَلَمَّا ذَهَبَ عَنْ إِبْرٰهِيمَ
الرَّوْعُ وَجَآءَتْهُ الْبُشْرٰى يُجٰدِلُنَا فِى قَوْمِ
لُوطٍ ۝ إِنَّ إِبْرٰهِيمَ لَحَلِيمٌ أَوّٰهٌ مُّنِيبٌ ۝
يٰٓإِبْرٰهِيمُ أَعْرِضْ عَنْ هٰذَآ ۖ إِنَّهُۥ قَدْ جَآءَ أَمْرُ
رَبِّكَ ۖ وَإِنَّهُمْ ءَاتِيهِمْ عَذَابٌ غَيْرُ مَرْدُودٍ ۝
وَلَمَّا جَآءَتْ رُسُلُنَا لُوطًا سِىٓءَ بِهِمْ وَضَاقَ
بِهِمْ ذَرْعًا وَقَالَ هٰذَا يَوْمٌ عَصِيبٌ ۝ وَجَآءَهُۥ
قَوْمُهُۥ يُهْرَعُونَ إِلَيْهِ ۚ وَمِنْ قَبْلُ كَانُوا۟ يَعْمَلُونَ
السَّيِّـَٔاتِ ۚ قَالَ يٰقَوْمِ هٰٓؤُلَآءِ بَنَاتِى هُنَّ أَطْهَرُ
لَكُمْ ۖ فَاتَّقُوا۟ اللَّهَ وَلَا تُخْزُونِ فِى ضَيْفِىٓ ۖ أَلَيْسَ
مِنْكُمْ رَجُلٌ رَّشِيدٌ ۝ قَالُوا۟ لَقَدْ عَلِمْتَ مَا لَنَا
فِى بَنَاتِكَ مِنْ حَقٍّ وَإِنَّكَ لَتَعْلَمُ مَا نُرِيدُ ۝
قَالَ لَوْ أَنَّ لِى بِكُمْ قُوَّةً أَوْ ءَاوِىٓ إِلٰى رُكْنٍ
شَدِيدٍ ۝ قَالُوا۟ يٰلُوطُ إِنَّا رُسُلُ رَبِّكَ لَنْ
يَصِلُوٓا۟ إِلَيْكَ ۖ فَأَسْرِ بِأَهْلِكَ بِقِطْعٍ مِّنَ الَّيْلِ
وَلَا يَلْتَفِتْ مِنْكُمْ أَحَدٌ إِلَّا امْرَأَتَكَ ۖ إِنَّهُۥ مُصِيبُهَا
مَآ أَصَابَهُمْ ۚ إِنَّ مَوْعِدَهُمُ الصُّبْحُ ۚ أَلَيْسَ الصُّبْحُ

بِقَرِيبٍ ۝ فَلَمَّا جَاءَ أَمْرُنَا جَعَلْنَا عَالِيَهَا سَافِلَهَا
وَأَمْطَرْنَا عَلَيْهَا حِجَارَةً مِّن سِجِّيلٍ مَّنضُودٍ ۝
مُّسَوَّمَةً عِندَ رَبِّكَ ۚ وَمَا هِيَ مِنَ الظَّالِمِينَ
بِبَعِيدٍ ۝ وَإِلَىٰ مَدْيَنَ أَخَاهُمْ شُعَيْبًا ۚ قَالَ
يَا قَوْمِ اعْبُدُوا اللَّهَ مَا لَكُم مِّنْ إِلَٰهٍ غَيْرُهُ ۖ وَلَا
تَنقُصُوا الْمِكْيَالَ وَالْمِيزَانَ ۚ إِنِّي أَرَاكُم بِخَيْرٍ وَإِنِّي
أَخَافُ عَلَيْكُمْ عَذَابَ يَوْمٍ مُّحِيطٍ ۝ وَيَا قَوْمِ أَوْفُوا
الْمِكْيَالَ وَالْمِيزَانَ بِالْقِسْطِ ۖ وَلَا تَبْخَسُوا النَّاسَ
أَشْيَاءَهُمْ وَلَا تَعْثَوْا فِي الْأَرْضِ مُفْسِدِينَ ۝
بَقِيَّتُ اللَّهِ خَيْرٌ لَّكُمْ إِن كُنتُم مُّؤْمِنِينَ ۚ
وَمَا أَنَا عَلَيْكُم بِحَفِيظٍ ۝ قَالُوا يَا شُعَيْبُ أَصَلَاتُكَ
تَأْمُرُكَ أَن نَّتْرُكَ مَا يَعْبُدُ آبَاؤُنَا أَوْ أَن نَّفْعَلَ
فِي أَمْوَالِنَا مَا نَشَاءُ ۖ إِنَّكَ لَأَنتَ الْحَلِيمُ الرَّشِيدُ ۝
قَالَ يَا قَوْمِ أَرَأَيْتُمْ إِن كُنتُ عَلَىٰ بَيِّنَةٍ مِّن رَّبِّي
وَرَزَقَنِي مِنْهُ رِزْقًا حَسَنًا ۚ وَمَا أُرِيدُ أَنْ أُخَالِفَكُمْ
إِلَىٰ مَا أَنْهَاكُمْ عَنْهُ ۚ إِنْ أُرِيدُ إِلَّا الْإِصْلَاحَ مَا
اسْتَطَعْتُ ۚ وَمَا تَوْفِيقِي إِلَّا بِاللَّهِ ۚ عَلَيْهِ تَوَكَّلْتُ
وَإِلَيْهِ أُنِيبُ ۝ وَيَا قَوْمِ لَا يَجْرِمَنَّكُمْ شِقَاقِي أَن
يُصِيبَكُم مِّثْلُ مَا أَصَابَ قَوْمَ نُوحٍ أَوْ قَوْمَ هُودٍ أَوْ
قَوْمَ صَالِحٍ ۚ وَمَا قَوْمُ لُوطٍ مِّنكُم بِبَعِيدٍ ۝ وَاسْتَغْفِرُوا
رَبَّكُمْ ثُمَّ تُوبُوا إِلَيْهِ ۚ إِنَّ رَبِّي رَحِيمٌ وَدُودٌ ۝ قَالُوا
يَا شُعَيْبُ مَا نَفْقَهُ كَثِيرًا مِّمَّا تَقُولُ وَإِنَّا لَنَرَاكَ
فِينَا ضَعِيفًا ۖ وَلَوْلَا رَهْطُكَ لَرَجَمْنَاكَ ۖ وَمَا أَنتَ
عَلَيْنَا بِعَزِيزٍ ۝ قَالَ يَا قَوْمِ أَرَهْطِي أَعَزُّ عَلَيْكُم مِّنَ
اللَّهِ وَاتَّخَذْتُمُوهُ وَرَاءَكُمْ ظِهْرِيًّا ۖ إِنَّ رَبِّي بِمَا
تَعْمَلُونَ مُحِيطٌ ۝ وَيَا قَوْمِ اعْمَلُوا عَلَىٰ مَكَانَتِكُمْ

ఉంటే ఎంతో బాగుండేది. లేదా శరణు పొందటానికి ఏదైనా పటిష్టమైన ఆధారం ఉంటే ఎంతో బాగుండేది,।'' (81) అప్పుడు దైవదూతలు అతనితో ఇలా అన్నారు. ఓ లూత్ , మేము నీ ప్రభువు పంపిన దూతలము. వారు నీకు ఏ మాత్రం కీడు చేయలేరు. కనుక కొంత రాత్రి ఉండగానే నీవు నీ ఇంటి వారిని తీసుకొని బయలుదేరు. చూడు, మీలో ఎవరూ వెనక్కి తిరిగి చూడరాదు. నీ భార్య తప్ప ఎందుకంటే వారికి ఏమి జరుగనున్నదో అదే వారికీ జరుగుతుంది. వారి వినాశన సమయం ఉదయంగా నిర్ణయించబడింది. ఉదయం ఇంకెంతో దూరం లేదు. (82) మా తీర్పు సమయం వచ్చినపుడు మేము ఆ పట్టణాన్ని తలక్రిందులుగా చేసివేసాము. కాల్చివేయబడిన రాళ్ళు దానిపై ఎడతెగకుండా కురిపించాము. (83) ప్రతి రాయికీ గుర్తు నీ ప్రభువు వద్ద వేయబడింది. ఈ శిక్ష దుర్మార్గులకు ఎంతో దూరం లేదు. (84) మద్యన్ వైపునకు మేము వారి సోదరుడైన షుఐబ్ ను పంపాము. అతను ఇలా అన్నాడు. ''ఓ నా జాతి ప్రజలారా, అల్లాహ్‌ను ఆరాధించండి. ఆయన తప్ప మీకు మరొక దేవుడు ఎవ్వరూ లేరు, కొలతలో, తూనికలో తగ్గించకండి. నేను ఈనాడు మిమ్మల్ని మంచిస్థితిలో చూస్తున్నాను. కానీ రేపు మీ పైకి అందరినీ చుట్టూ ముట్టే దినం గురించి భయపడుతున్నాను. (85) ఓ నా జాతి ప్రజలారా, న్యాయంగా, ధర్మంగా కొలవండి, తూయండి ప్రజలకు వారి వస్తువులను తగ్గించి ఇవ్వకండి. భూమిపై కల్లోల్లాన్ని వ్యాపింపజేస్తూ తిరగకండి. (86) అల్లాహ్ ప్రసాదించిన మిగులే మీకు మేలైనది. మీరు విశ్వాసులే అయితే , ఏది ఏమైనా నేను మీపై కావలి వాణ్ణి మాత్రం కాను. (87) వారు ఇలా అన్నారు. ''ఓ షుఐబ్, మా తాత ముత్తాతలు ఆరాధించిన దేవుళ్ళందరినీ మేము వదలి పెట్టాలనీ, లేదా మా ధనాన్ని మా ఇష్టానుసారం ఖర్చు చేసుకునే అధికారం మాకు ఉండకూడదనీ,

اِنِّیْ عَامِلٌ ؕ سَوْفَ تَعْلَمُوْنَ ۙ مَنْ یَّاْتِیْهِ عَذَابٌ
یُّخْزِیْهِ وَمَنْ هُوَ كَاذِبٌ ؕ وَارْتَقِبُوْۤا اِنِّیْ مَعَكُمْ
رَقِیْبٌ ۝ وَلَمَّا جَآءَ اَمْرُنَا نَجَّیْنَا شُعَیْبًا وَّالَّذِیْنَ
اٰمَنُوْا مَعَهٗ بِرَحْمَةٍ مِّنَّا ۚ وَاَخَذَتِ الَّذِیْنَ ظَلَمُوا
الصَّیْحَةُ فَاَصْبَحُوْا فِیْ دِیَارِهِمْ جٰثِمِیْنَ ۝ كَاَنْ لَّمْ
یَغْنَوْا فِیْهَا ؕ اَلَا بُعْدًا لِّمَدْیَنَ كَمَا بَعِدَتْ ثَمُوْدُ ۝
وَلَقَدْ اَرْسَلْنَا مُوْسٰی بِاٰیٰتِنَا وَسُلْطٰنٍ مُّبِیْنٍ ۝
اِلٰی فِرْعَوْنَ وَمَلَا۟ئِهٖ فَاتَّبَعُوْۤا اَمْرَ فِرْعَوْنَ ۚ وَمَاۤ
اَمْرُ فِرْعَوْنَ بِرَشِیْدٍ ۝ یَقْدُمُ قَوْمَهٗ یَوْمَ الْقِیٰمَةِ
فَاَوْرَدَهُمُ النَّارَ ؕ وَبِئْسَ الْوِرْدُ الْمَوْرُوْدُ ۝ وَاُتْبِعُوْا
فِیْ هٰذِهٖ لَعْنَةً وَّیَوْمَ الْقِیٰمَةِ ؕ بِئْسَ الرِّفْدُ
الْمَرْفُوْدُ ۝

నీకు నీ నమాజు బోధిస్తున్నదా ? అయితే నీవు మాత్రం ఉదాత్త హృదయుడవూ, రుజువర్తనుడవూను. (88) షుఐబ్ ఇలా అన్నాడు, '' ఓ నా జాతి ప్రజలారా, మీరే ఆలోచించండి. ఒక వేళ నేను నా ప్రభువు తరవు నుండి ఒక స్పష్టమైన సూచనను కలిగి ఉంటే తరువాత ఆయన నాకు తన వద్ద నుండి మంచి ఉపాధిని కూడా ప్రసాదిస్తే, ఏ విషయాల నుండి నేను మిమ్మల్ని వారిస్తున్నానో వాటిని నేనే స్వయంగా చెయ్యటాన్ని నేను ఎంత మాత్రం ఇష్టపడను. నేను నా శక్తి మేరకు మిమ్మల్ని సంస్కరించదలచుకున్నాను. ఇదంతా అల్లాహ్ పైనే ఆధారపడి ఉంది. ఆయన్నే నేను నమ్ముకున్నాను. ఆయన వైపునకే మరలుతాను. (89) ఓ నా జాతి ప్రజలారా ! నాకు వ్యతిరేకంగా ఉన్న మీ మొండి వైఖరి చివరకు నూహ్ జాతి పై లేదా హూద్ జాతి పై లేదా సాలిహ్ జాతి పై పడిన శిక్షయే మీ పై కూడా పడే వరకు తీసుకొనిపోదు అనిపిస్తుంది. లూత్ జాతి వారు మీకు ఎంతో దూరంలో కూడా లేరు. (90) చూడండి ! మీ ప్రభువును క్షమాపణ కోరండి. పశ్చాత్తాపం తో ఆయన వైపునకు మరలండి. నిస్సందేహంగా నా ప్రభువు కారుణ్యమూర్తి ప్రేమించేవాడూనూ. (91) వారు ఇలా అన్నారు. '' ఓ షుఐబ్ ! నీవు చెప్పే చాలా విషయాలు మాకు అర్థమే కావు. నిన్ను మా లో ఒక దుర్బలుడుగానే మేము చూస్తున్నాము. నీ కుటుంబం వారే లేకుంటే మేము నిన్ను ఎప్పుడో రాళ్ళతో కొట్టి చంపి ఉండేవాళ్ళం. మా పై ఆధిక్యం పొందగలిగేంత శక్తి నీకు లేదు. (92) షుఐబ్ ఇలా అన్నాడు. '' ఓ నా జాతి ప్రజలారా ! మా వంశం వారు మీ పై అల్లాహ్ కంటే ఎక్కువ ఆధిక్యం గలవారా ? మీరు అల్లాహ్ ను మాత్రం పూర్తిగా వెనక్కి నెట్టేసారు. గుర్తుంచుకోండి. మీరు చేస్తున్నవన్నీ అల్లాహ్ పరిధిలోనే ఉన్నాయి. (93) నా జాతి జనులారా ! మీరు మీ ఇష్ట ప్రకారం పని చేస్తూ పొండి నేను నా విధానం ప్రకారం పనిచేస్తూ ఉంటాను. త్వరలోనే మీకు తెలిసిపోతుంది. ఎవరి పై అవమానకరమైన శిక్ష పడుతుందో ఎవరు అసత్యవాదో మీరూ నిరీక్షించండి. మీతో పాటూ నేనూ నిరీక్షిస్తాను. (94) చివరకు మా తీర్పు సమయం వచ్చేసినపుడు మేము మా కారుణ్యంతో షుఐబ్‌నూ, అతనితో పాటు విశ్వాసులనూ రక్షించాము. దుర్మార్గం చేసిన వారిపై ఒక తీవ్రమైన ప్రేలుడు విరుచుకుపడింది. వారు తమ గృహాలలో చలనము, చైతన్యము లేకుండా ఉండిపోయారు. (95) అక్కడ వారు ఎన్నడూ నివసించనట్లుగా, విను, సమూద్ జాతి వారు విసిరి వేయబడినట్లు మద్‌యన్ వారు కూడా దూరంగా విసరివేయబడ్డారు. (96) ఇంకా మేము మూసాను మా సూచనలతో స్పష్టమైన ఉత్తరువుతో పంపాము. (97) ఫిర్‌ఔను వద్దకు అతని అధికారుల వద్దకు, కానివారు, ఫిర్‌ఔను ఆజ్ఞను అనుసరించారు. అయితే ఫిర్‌ఔను ఆజ్ఞ సరైనది కాదు. (98) తీర్పుదినం నాడు అతడు తన జాతి వారికి నాయకత్వం వహిస్తాడు. తన నాయకత్వం లో వారిని నరకం వైపు తీసుకుపోతాడు. అది ఎంత నికృష్టమైన గమ్యస్థానం. (99) ప్రపంచంలో కూడా వారి పై శాపం పడింది. ప్రళయం నాడు కూడా పడుతుంది. వారికి దొరికే ప్రతిఫలం ఎంత చెడ్డది.

వాక్యాల సంబంధం : వెనుకటి వాక్యాల్లో దైవదూతలు ఇబ్రాహీమ్ వద్దకు వచ్చారని, అతనికి ఇస్హాఖ్ గురించి శుభవార్త ఇచ్చారని పేర్కొనబడింది.

ఇప్పుడు ఈ వాక్యాల్లో ఆ దైవదూతలు లూత్ జాతిని నాశనం చేసేందుకు వచ్చారనీ వారిని నాశనం చేసి వేసారని పేర్కొనబడింది. ఇదే విధంగా షుఐబ్ జాతి నాశనం అయ్యింది. ఇంకా ఫిర్ఔన్ జాతి నాశనం అయ్యింది. ఎందుకంటే వీరందరూ అల్లాహ్ ప్రవక్తలను తిరస్కరించారు. ఏకత్వపు సందేశాన్ని ధిక్కరించారు. దీని వల్ల తెలిసిందేమిటంటే అల్లాహ్ ప్రవక్తనూ, గ్రంథాన్నీ తిరస్కరించరాదు.

**74-99 వాక్యాల వ్యాఖ్యానం :** (74) ఇబ్రాహీము మనస్సు నుండి భయం తొలగి కుమారుని, మనవడి శుభవార్త అందిన తరువాత లూత్ జాతి గురించి ప్రస్తావించాడు. అక్కడ లూత్ మరియు కొందరు విశ్వాసులు కూడా ఉన్నారని మరి వారి సంగతేమిటని విన్నవించుకున్నాడు. ఎందుకంటే ఇబ్రాహీమ్ దయామయులు, సున్నిత మనస్కులు, కీడు కలిగించే వారికి ప్రతీకారం తీర్చుకోవటానికి తొందరపడేవారు కారు. ఎల్లప్పుడూ అల్లాహ్‌ను ప్రార్థిస్తూ ఉండేవారు.

(76) ఈ విషయం పై ఏమీ మాట్లాడవద్దని ఇబ్రాహీమ్‌ని దైవదూతలు వారించారు. దైవ నిర్ణయం అయిపోయింది. వారి పై దైవ శిక్ష తప్పక అవతరిస్తుంది. ఏ ప్రార్థన గానీ సిఫారసుగానీ దాన్ని తొలగించలేదు.

కొన్ని ఉల్లేఖనల్లో మగసంతానం అల్లాహ్ అనుగ్రహమని ప్రస్తావించబడింది. అదే విధంగా అవిధేయుల వినాశనం కూడా అల్లాహ్ అనుగ్రహమే. ఎవరికైనా ఏదైనా శుభవార్త ఇవ్వబడితే అల్లాహ్‌కి కృతజ్ఞతలు తెలుపుకోవాలి. ఒక ఉల్లేఖనలో ఇబ్రాహీమ్ పొలంలో పని చేస్తున్నప్పుడు దైవదూతలు వచ్చారని ఉంది. పని ముగించుకొని రెండు రకాతులు నమాజ్ చదివి సలామ్ చేసారు.

77- దైవదూతలు ఇబ్రాహీమ్ (అ) వద్ద నుండి బయలు దేరి యువకుల రూపంలో లూత్ (అ) వద్దకు వచ్చారు. లూత్ వారిని ఆ వేషంలో చూచి కలవరపడ్డారు. ఈ రోజు నా పై ఒక పెద్ద ఆపద వచ్చి పడిందని మనసులో భావించారు. నేను ఈ అతిథులను ఆ అల్లరి మూకల నుండి ఎలా రక్షించగలను అని భయపడ్డారు.

78- లూత్ జాతికి అందమైన యువకులు వచ్చారనే వార్త అందింది. వారితో మహా పాపకార్యం చేసేందుకు పరిగెత్తుతూ వచ్చారు. ఎందుకంటే ముందు నుండే ఆ జాతి స్వలింగసంపర్కానికి అలవాటు పడ్డారు. వారిలో సిగ్గూ లజ్జా ఏమీ లేకుండా పోయాయి. వారు అతిథుల వైపు తమ చేతులను చాచుతున్నప్పుడు లూత్ (అ) అతిథులను రక్షిస్తూ వారికి ఇలా హితబోధ చేసారు. ''ఓ నా జాతి ప్రజలారా ! మీకు కావాలంటే నా కుమార్తెలు ఉన్నారు. మీరు వీరిని వివాహం చేసుకోండి అన్ని విధాలా వీరే మీ కొరకు పరిశుద్ధులు. చూడండి. అల్లాహ్‌కు భయపడండి. వ్యభిచారం, స్వలింగసంపర్కం మొదలైన వాటికి గురి అయి అవిధేయత చూపకండి. అతిథులను హింసించి నన్ను అవమానానికి గురి చేయకండి. మీలో ఒక్కరైనా మంచివారు లేరా ?

79- ఆ పాపాత్ములు లూత్ పలుకులను ఏ మాత్రం వినిపించుకోలేదు. అశ్లీలంగా వ్యవహరిస్తూ ఓ లూత్ మాకు స్త్రీల పట్ల ఏ మాత్రం ఆశక్తి లేదని, మాకు ఏం కావాలో కూడా నీకు తెలుసు. మా దాహం తీర్చుకోవటానికి ఈ అందమైన యువకులే సరయిన వారు వారు నీ దగ్గర ఉన్నారు. అని అన్నారు (తైసీరుర్రహ్మాన్)

(80) శక్తి అంటే కండబలం లేదా సంతాన బలం. తన వర్గం, కుటుంబం ఆధారం అంటే నాకు శక్తి ఉంటే అతిథులను రక్షించి నన్ను అవమానం పాలు చేసుకోను. ఇలా ఆలోచించడం అల్లాహ్‌ను నమ్ముకోవటానికి వ్యతిరేకం కాదు. ఎందుకంటే బాహ్యంగా వనరులు ఉపయోగించి ఆ తరువాత అల్లాహ్ పై భారం వేయాలి. దీని వల్ల తెలిసిందేమిటంటే అల్లాహ్ ప్రవక్తలకు అగోచర జ్ఞానం గానీ, సంపూర్ణ అధికారాలు గానీ ఉండవు. కాని ఈనాడు చాలా మంది ఇలాంటి మూఢనమ్మకాలకు గురవుతున్నారు. ఒక వేళ లూత్ (అ) కి అధికారాలే ఉంటే తన నిస్సహాయతను బహిర్గతం చేయరు. లూత్ (అ) ప్రతి విషయంలో అల్లాహ్‌నే నమ్ముకునేవారు.

(81) దైవదూతలు లూత్ (అ) నిస్సహాయత, అతని జాతి దుర్మార్గాన్ని చూసి ఇలా అన్నారు. ''ఓ లూత్ నిరాశ చెందకండి. ఇక మీదట వీరు మిమ్మల్ని ఏ మాత్రం హింసించలేరు. తెల్లవారే ముందు మీ భార్యను తప్ప మీ ఇంటి వారినందరినీ తీసుకొని బయలుదేరండి. తెల్లవారిన వెంటనే ఈ పట్టణం నాశనం చేయబడుతుంది.

(83) అంటే ఇక్కడ వారి పై కురిపించిన కంకర రాళ్ళు , ఇతరులు నాశనం చేయబడిన పట్టణాలు అని వ్యాఖ్యానించారు. ఇవి షామ్ మరియు మదీనాకి మధ్యలో ఉన్నాయి. దుర్మార్గులు అంటే మక్కా అవిశ్వాసులు మరియు ఇతరులు ఉద్దేశం మీ కంటే ముందు జాతులు నశించినట్లు మీ పరిస్థితి కూడా అలాంటిదే కాగలదని హెచ్చరించడం. (అహ్‌సనుల్ బయాన్).

మద్ యన్ అనే తెగలో షుఐబ్ (అ) సందేశ ప్రచారం చేసారు. తౌరాతులో ఖుతూరహ్ అనే స్త్రీ నుండి ఇబ్రాహీమ్ (అ) ఆరుగురు కుమారులు జన్మించారని అందులో ఒకరి పేరు ''మద్‌యున్'' అని ఇదే అరబీలో మద్‌యన్‌గా మారిందని, ఇతని సంతానం సముద్రతీరాన స్థిరపడ్డారని అందులోనే షుఐబ్ (అ) జన్మించారని ఇస్రాయీలు వీరిని బనీఖూతూరహ్ అనేవారని ఉంది.

(1) షుఐబ్ ఇలా అన్నారు. అల్లాహ్‌నే ఆరాధించండి. ఆయన తప్ప ఇతర ఆరాధ్యులెవరూ లేరు. కొలతల్లో, తూనికల్లో ద్రోహం చేయకండి. అన్యాయంగా అల్లకల్లోలాలు, ఉపద్రవాలు సృష్టించకండి. దోపిడీలు చేయకండి. నేను మిమ్మల్ని సంతోషంగా చూస్తున్నాను. కాని మీరు కఠిన శిక్షకు గురవుతారని భయపడుతున్నాను.

(2) ప్రజలు ఇలా అన్నారు. నువ్వు నీ ఇష్టం వచ్చిన విధంగా అల్లాహ్‌ను ప్రార్థించుకో కాని ఇతరుల తాత ముత్తాతలు నడిచే మార్గం నుండి వారిని తప్పించాలని నీ నమాజు బోధిస్తుందా ? మా ధనానికి మేమే అధికారులము. నీ బోధనలు నీ దగ్గరే ఉంచుకో. ప్రపంచంలో నువ్వు ఒక్కడివే సత్యవంతుడివిలా ఉన్నావు.

(3) అప్పుడు షుఐబ్ (అ) ఇలా అన్నారు. నాకు అల్లాహ్ దివ్య జ్ఞానం, వివేకం ప్రసాదించిన తరువాత మీరు వక్రమార్గం అనుసరిస్తుంటే మిమ్మల్ని వారించడం నా బాధ్యత కాదా ? అల్లాహ్ తన అనుగ్రహంతో ధనధాన్యాలు ప్రసాదిచిన తరువాత నేను నా విధిని నిర్వర్తించకపోతే కృతఘ్నున్ని కానా ? మీరెందుకు సత్యాన్ని తిరస్కరిస్తున్నారు. మిమ్మల్ని ఒక పని నుండి వారించి దాన్ని నేను చేయడం లేదు కదా ? నా ఉద్దేశం కేవలం సంస్కరణ మాత్రమే. నా శక్తి మేరకు కృషి చేస్తున్నాను. అదీ దైవ సహాయంతోనే. నేను కేవలం అల్లాహ్‌నే నమ్ముకున్నాను.

(4) వీరి ప్రాంతం వ్యాపార కేంద్రంగా ఉండేది. అందువల్లే వీరు ధన సంపదలతో సంతోషంగా ఉండేవారు. కాని తరువాత వారు దుర్గుణాలకు గురయ్యారు. వ్యాపారంలో ద్రోహం తలపెట్టేవారు. కొలతల్లో తూనికల్లో మోసం చేసేవారు. ఈ విధంగా న్యాయం ధర్మం వారికి తెలియకుండా పోయాయి. వీటి నుండే షుఐబ్(అ) వారిని వారించాడు.

(5) పై వాక్యాలను గమనించండి. ''నువ్వు నమాజ్ చేస్తావు. దానికి తోడు మమ్మల్నెందుకు వారిస్తావు. అప్పుడు షుఐబ్ (అ) ఇలా అన్నారు. ఇదే నా అసలు బాధ్యత. సత్యం నా ముందుకు వచ్చిన తర్వాత దాన్ని ప్రకటించకుండా ఎలా ఉండను. అయితే దాన్ని స్వీకరించడం స్వీకరించకపోవడం మీ వంతు ఇందులో ఏమీ బలవంతం లేదు.

దీని వల్ల తెలిసిందేమిటంటే ఒక వ్యక్తి తాను ఆచరిస్తూ ఇతరులను కూడా దాన్ని గురించి తెలియ జేయాలి.(6) సత్య స్వీకరణ మార్గంలో శతృత్వం గర్వం అహంకారం, అవరోధాలుగా పని చేస్తాయి. అంటే ఆ జాతి నాయకులు షుఐబ్ (అ) ని శతృవుగా భావించారు. అందువల్లే షుఐబ్ (అ) నా శతృత్వం వల్ల సత్యాన్ని తిరస్కరించి దైవశిక్షకు గురి కాకండని హితవు చేసారు. (తర్జుమానుల్ ఖుర్ఆన్)

(91) వ్యాపారంలో మోసం చెయ్యవద్దని అంటున్నావు. మరి మా వ్యాపారమే నడవదు. నీ మాటలు మా బుద్ధికి అందనివి. (94) ఇక్కడ షుఐబ్ జాతి ఒక భయంకరమైన కేక ద్వారా నాశనం చేయబడింది. అంటే వారిపై కఠిన శిక్షా మేఘాలు కమ్ముకున్నాయి. మొదటి ఒక మేఘం ద్వారా అగ్ని జ్వాలలు, నిప్పురవ్వలు పడసాగాయి. ఆ తరువాత దాన్నుండి భయంకరమైన శబ్దం వచ్చింది. దీనికి తోడు క్రింద నుండి భూకంపం వచ్చింది. అందరూ ఒక్కసారిగా మరణించారు. వీరు కఠిన శిక్ష నుండి తప్పించుకోవటానికి బోర్లాపడుకున్నారు.

ఈ వాక్యం వల్ల సమూద్ నాశనం అయినట్లే మద్యన్ వారిని కూడా నాశనం చేయడం జరిగిందని తెలుస్తుంది. 96- మూసాకు ఇవ్వబడిన సూచనల్లో కొన్ని గొప్పగొప్ప సూచనలు ఉండేవి. చేతికర్ర పాముగా మారటం, మాంత్రికులపై ఆధిక్యం సంపాదించటం, లాంటివి. దీని తర్వాత అతని దైవదౌత్యాన్ని శంకించే అవకాశం ఎంత మాత్రం లేదు. 97- అంటే ఫిర్ఔను మాటలు న్యాయానికి ధర్మానికి దూరంగా ఉండేవి. అధర్మంగా పాలించేవాడు. అయినా ప్రజలు అతన్నే అనుసరించేవారు. అల్లాహ్ ప్రవక్తను తిరస్కరించేవారు. ఇహలోకంలో ఫిర్ఔన్‌ను అతని జాతి నాయకునిగా ఎన్నుకున్నది. అందువల్ల తీర్పు దినం నాడు కూడా ఫిర్ఔన్ తన జాతికి నాయకత్వం వహిస్తాడు. అయితే వీరందరూ నరకంలోనికి పోతారు. అక్కడి నుండి తిరిగి రావడం ఎంత మాత్రం సాధ్యం కాదు.

99-నరకం లాంటి నీచమైన స్థానం గురించి ప్రస్తావించిన తరువాత ఫిర్‌ఔన్ల గురించి ప్రస్తావించబడుతుంది. ఇహపరలోకాల్లోను వారిని శపించబడింది. అంటే వారు ఎక్కడున్నా దైవ కారుణ్యానికి దూరంగా ఉంటారు. అంటే ఆ పాపాత్ముల అసహ్యకరమైన ఘోరపరాభవం, అవమానాన్ని గురించి సూచించబడింది.

100-123 వాక్యాల అనువాదం

(100) ఇవి కొన్ని పట్టణాల గాథలు. వాటిని మేము నీకు వినిపిస్తున్నాము. ఈ పట్టణాలలో కొన్ని ఇప్పటికీ ఉన్నాయి. కొన్ని నాశనం అయ్యాయి. (101) మేము వారికి అన్యాయం చేయలేదు. వారు తమను తామే అన్యాయం చేసుకున్నారు. నీ ప్రభువు ఆజ్ఞ వచ్చినపుడు అల్లాహ్ తప్ప వారు ప్రార్థిస్తూ వచ్చిన దేవుళ్ళు వారిని ఏ విధంగానూ పనికి రాలేదు. వారు వారికి వినాశనం, విధ్వంసం తప్ప ఏ లాభాన్ని చేకూర్చలేదు.(102) నీ ప్రభువు ఒక దుర్మార్గపు నగరాన్ని శిక్షించదలిస్తే ఆయన శిక్ష ఇలాగే ఉంటుంది. నిజంగానే ఆయన శిక్ష బహు కఠినమైనది వ్యథాభరితమైనదీను. (103) వాస్తవంగా పరలోక శిక్షకు భయపడే ప్రతి మనిషికీ ఇందులో ఒక సూచన ఉంది. అది మానవులందరూ సమావేశమయ్యే రోజు, ఆ రోజు జరిగేదంతా అందరి కళ్ళముందే జరుగుతుంది. (104) మేము దానిని తీసుకురావటంలో ఏమంత ఆలస్యం చేయటం లేదు. దానికి ఒక గడువు నిర్ణయమై ఉంది. (105) అది వచ్చినపుడు మాట్లాడటానికి ఎవరికీ గుండెలు చాలవు. అల్లాహ్ అనుమతితో ఏమైనా మనవి చేసుకోవటం తప్ప. ఆ రోజున కొందరు దురదృష్టవంతులు మరకొందరు అదృష్టవంతులు ఉంటారు. (106) దురదృష్టవంతులు నరకానికి పోతారు. అక్కడ వారు రొప్పుతూ రోజుతూ ఉంటారు. (107) అక్కడ వారు కలకాలం ఉంటారు. భూమ్యాకాశాలు ఉన్నంత వరకు, నీ ప్రభువు ఏదైనా తలిస్తే తప్ప నిస్సందేహంగా నీ ప్రభువు తాను కోరింది చెయ్యడానికి సర్వాధికారాలు కలిగి ఉన్నాడు. (108) ఇక అదృష్టవంతులు స్వర్గంలో ఉంటారు. అక్కడ వారు

ذٰلِكَ مِنْ اَنْۢبَآءِ الْقُرٰى نَقُصُّهٗ عَلَيْكَ
مِنْهَا قَآئِمٌ وَّحَصِيْدٌ ﴿١٠٠﴾ وَمَا ظَلَمْنٰهُمْ وَلٰكِنْ
ظَلَمُوْٓا اَنْفُسَهُمْ فَمَآ اَغْنَتْ عَنْهُمْ اٰلِهَتُهُمُ الَّتِيْ
يَدْعُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ مِنْ شَيْءٍ لَّمَّا جَآءَ اَمْرُ
رَبِّكَ ؕ وَمَا زَادُوْهُمْ غَيْرَ تَتْبِيْبٍ ﴿١٠١﴾ وَكَذٰلِكَ اَخْذُ
رَبِّكَ اِذَآ اَخَذَ الْقُرٰى وَهِيَ ظَالِمَةٌ ؕ اِنَّ اَخْذَهٗٓ
اَلِيْمٌ شَدِيْدٌ ﴿١٠٢﴾ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيَةً لِّمَنْ خَافَ
عَذَابَ الْاٰخِرَةِ ؕ ذٰلِكَ يَوْمٌ مَّجْمُوْعٌ ۙ لَّهُ النَّاسُ وَ
ذٰلِكَ يَوْمٌ مَّشْهُوْدٌ ﴿١٠٣﴾ وَمَا نُؤَخِّرُهٗٓ اِلَّا لِاَجَلٍ
مَّعْدُوْدٍ ﴿١٠٤﴾ يَوْمَ يَاْتِ لَا تَكَلَّمُ نَفْسٌ اِلَّا بِاِذْنِهٖ ۚ
فَمِنْهُمْ شَقِيٌّ وَّسَعِيْدٌ ﴿١٠٥﴾ فَاَمَّا الَّذِيْنَ شَقُوْا فَفِي
النَّارِ لَهُمْ فِيْهَا زَفِيْرٌ وَّشَهِيْقٌ ﴿١٠٦﴾ خٰلِدِيْنَ فِيْهَا مَا
دَامَتِ السَّمٰوٰتُ وَالْاَرْضُ اِلَّا مَا شَآءَ رَبُّكَ ؕ اِنَّ
رَبَّكَ فَعَّالٌ لِّمَا يُرِيْدُ ﴿١٠٧﴾ وَاَمَّا الَّذِيْنَ سُعِدُوْا
فَفِي الْجَنَّةِ خٰلِدِيْنَ فِيْهَا مَا دَامَتِ السَّمٰوٰتُ
وَالْاَرْضُ اِلَّا مَا شَآءَ رَبُّكَ ؕ عَطَآءً غَيْرَ مَجْذُوْذٍ ﴿١٠٨﴾
فَلَا تَكُ فِيْ مِرْيَةٍ مِّمَّا يَعْبُدُ هٰٓؤُلَآءِ ؕ مَا يَعْبُدُوْنَ
اِلَّا كَمَا يَعْبُدُ اٰبَآؤُهُمْ مِّنْ قَبْلُ ؕ وَاِنَّا لَمُوَفُّوْهُمْ
نَصِيْبَهُمْ غَيْرَ مَنْقُوْصٍ ﴿١٠٩﴾ وَلَقَدْ اٰتَيْنَا مُوْسَى
الْكِتٰبَ فَاخْتُلِفَ فِيْهِ ؕ وَلَوْلَا كَلِمَةٌ سَبَقَتْ
مِنْ رَّبِّكَ لَقُضِيَ بَيْنَهُمْ ؕ وَاِنَّهُمْ لَفِيْ شَكٍّ
مِّنْهُ مُرِيْبٍ ﴿١١٠﴾ وَاِنَّ كُلًّا لَّمَّا لَيُوَفِّيَنَّهُمْ رَبُّكَ
اَعْمَالَهُمْ ؕ اِنَّهٗ بِمَا يَعْمَلُوْنَ خَبِيْرٌ ﴿١١١﴾ فَاسْتَقِمْ

కَمَآ اُمِرْتَ وَمَنْ تَابَ مَعَكَ وَلَا تَطْغَوْا ؕ اِنَّهٗ
بِمَا تَعْمَلُوْنَ بَصِيْرٌ ﴿۱۱۲﴾ وَلَا تَرْكَنُوْٓا اِلَى الَّذِيْنَ
ظَلَمُوْا فَتَمَسَّكُمُ النَّارُ ۙ وَمَا لَكُمْ مِّنْ دُوْنِ اللّٰهِ
مِنْ اَوْلِيَآءَ ثُمَّ لَا تُنْصَرُوْنَ ﴿۱۱۳﴾ وَاَقِمِ الصَّلٰوةَ طَرَفَيِ
النَّهَارِ وَزُلَفًا مِّنَ الَّيْلِ ؕ اِنَّ الْحَسَنٰتِ يُذْهِبْنَ
السَّيِّاٰتِ ؕ ذٰلِكَ ذِكْرٰى لِلذّٰكِرِيْنَ ﴿۱۱۴﴾ وَاصْبِرْ
فَاِنَّ اللّٰهَ لَا يُضِيْعُ اَجْرَ الْمُحْسِنِيْنَ ﴿۱۱۵﴾ فَلَوْلَا
كَانَ مِنَ الْقُرُوْنِ مِنْ قَبْلِكُمْ اُولُوْا بَقِيَّةٍ
يَّنْهَوْنَ عَنِ الْفَسَادِ فِى الْاَرْضِ اِلَّا قَلِيْلًا مِّمَّنْ
اَنْجَيْنَا مِنْهُمْ ۚ وَاتَّبَعَ الَّذِيْنَ ظَلَمُوْا مَآ اُتْرِفُوْا فِيْهِ
وَكَانُوْا مُجْرِمِيْنَ ﴿۱۱۶﴾ وَمَا كَانَ رَبُّكَ لِيُهْلِكَ
الْقُرٰى بِظُلْمٍ وَّاَهْلُهَا مُصْلِحُوْنَ ﴿۱۱۷﴾ وَلَوْ شَآءَ
رَبُّكَ لَجَعَلَ النَّاسَ اُمَّةً وَّاحِدَةً وَّلَا يَزَالُوْنَ
مُخْتَلِفِيْنَ ﴿۱۱۸﴾ اِلَّا مَنْ رَّحِمَ رَبُّكَ ؕ وَلِذٰلِكَ خَلَقَهُمْ ؕ
وَتَمَّتْ كَلِمَةُ رَبِّكَ لَاَمْلَـَٔنَّ جَهَنَّمَ مِنَ الْجِنَّةِ
وَالنَّاسِ اَجْمَعِيْنَ ﴿۱۱۹﴾ وَكُلًّا نَّقُصُّ عَلَيْكَ مِنْ
اَنْۢبَآءِ الرُّسُلِ مَا نُثَبِّتُ بِهٖ فُؤَادَكَ ۚ وَجَآءَكَ فِىْ
هٰذِهِ الْحَقُّ وَمَوْعِظَةٌ وَّذِكْرٰى لِلْمُؤْمِنِيْنَ ﴿۱۲۰﴾ وَقُلْ
لِّلَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ اعْمَلُوْا عَلٰى مَكَانَتِكُمْ ؕ اِنَّا
عٰمِلُوْنَ ﴿۱۲۱﴾ وَانْتَظِرُوْا ۚ اِنَّا مُنْتَظِرُوْنَ ﴿۱۲۲﴾ وَلِلّٰهِ غَيْبُ
السَّمٰوٰتِ وَالْاَرْضِ وَاِلَيْهِ يُرْجَعُ الْاَمْرُ كُلُّهٗ فَاعْبُدْهُ
وَتَوَكَّلْ عَلَيْهِ ؕ وَمَا رَبُّكَ بِغَافِلٍ عَمَّا تَعْمَلُوْنَ ﴿۱۲۳﴾

శాశ్వతంగా ఉంటారు. భూవ్యాకాశాలు ఉన్నంతవరకు నీ ప్రభువు మరేదైనా తలిస్తే తప్ప. ఎన్నటికీ తరగని అనుగ్రహం అది. (109) కనుక ఓ ప్రవక్తా ? వారు ఆరాధిస్తున్న దేవుళ్ళను గురించి నీవు సందేహించకు. పూర్వం వారి తాత ముత్తాతలు చేసినట్లుగానే వారు కూడా పూజాపురస్కారాలు చేసుకుంటూపోతున్నారు. మేము వారికి ఇవ్వవలసిన దాన్ని వారికి పూర్తిగా ఇస్తాము. ఎటువంటి లోటు లేకుండా. (110) మేము ఇది వరకు మూసాకు గ్రంథాన్ని ప్రసాదించాము. దాని విషయంలో కూడా విభేదించటం జరిగింది. నీ ప్రభువు తరపు నుండి ఒక విషయం ముందే గనుక నిర్ణయింపబడి ఉండకపోతే, వీరి విషయంలో ఎప్పుడో తీర్పు జరిగి ఉండేది. వారు దీని విషయంలో అనుమానానికి అయోమయానికి గురయ్యారు. (111) నీ ప్రభువు వారికి వారు చేసిన సత్కార్యాలకూ పూర్తి ప్రతిఫలాన్ని తప్పకుండా ఇస్తాడు. అనేదీ యదార్థమే. నిస్సందేహంగా వారు చేస్తున్నవన్నీ ఆయనకు తెలుసు. (112) కనుక ఓ ప్రవక్తా ! నీవూ, మరలి వచ్చిన నీ సహచరులు నీకు ఆజ్ఞాపించిన విధంగా రుజుమార్గంపై స్థిరంగా ఉండండి. హద్దులను అతిక్రమించకండి. మీ ప్రభువు మీరు చేస్తున్నవన్నీ కనిపెట్టి ఉన్నాడు. (113) ఈ దుర్మార్గుల వైపు ఎంత మాత్రం మొగ్గకండి. అలా చేస్తే నరకాగ్ని మిమ్మల్ని పట్టుకుంటుంది. మిమ్మల్ని అల్లాహ్ నుండి కాపాడగల సహాయకుడూ, సంరక్షకుడూ ఎవ్వడూ మీకు దొరకడు. ఎటువైపు నుండీ మీకు సహాయం లభించదు. (114) నమాజును స్థాపించు పగటి రెండు చివరి సమయాల్లోనూ, కొంత రాత్రి గడిచిన తర్వాతనూ, వాస్తవంగా సత్కార్యాలు దుష్కార్యాలను దూరం చేస్తాయి. అల్లాహ్‌ను గుర్తుంచుకునే వారికి ఇది ఒక జ్ఞాపిక. (115) సహనం కలిగి ఉండు. అల్లాహ్ సత్కార్యం చేసే వారి ప్రతిఫలాన్ని ఎన్నటికీ వృథా చేయడు. (116) నీకు పూర్వం గతించిన జాతులలో ప్రజలను భూమి పై కల్లోలాన్ని రేకెత్తించకుండా నిరోధించే సజ్జనులు ఎందుకు లేరు ? ఉన్నా వారు చాలా కొద్ది మంది మాత్రమే. వారిని మేము ఆ జాతుల బారి నుండి రక్షించాము. దుర్మార్గులు ఐహిక సుఖాల వెంట పడ్డారు. ఆ సుఖసాధనాలు. వారికి పుష్కలంగా ఇవ్వబడ్డాయి. ఏది ఏమైనా వారు దోషులే.

(117) నీ ప్రభువు అన్యాయంగా పట్టణాలను నాశనం చేసేవాడు ఎంత మాత్రం కాదు. వాటి ప్రజలు సంస్కరించే వారైనప్పటికీ. (118) నీ ప్రభువు తలచుకుంటే మానవులందరినీ ఒకే వర్గంగా చెయ్యగలిగేవాడే. అయితే వారు విభేధాలకు గురవుతూనే ఉన్నారు. (119) అయితే నీ ప్రభువు కరుణించిన వారే వక్రమార్గాలకు గురి కాకుండా ఉంటారు. ఆయన వారిని దీని కొరకే సృష్టించాడు. ''నేను నరకాన్ని జిన్నాతులతో మానవులతో నింపుతాను.'' అని నీ ప్రభువు అన్న మాట నెరవేరింది. (120) ప్రవక్తా ! మేము నీకు వినిపిస్తున్న ఈ ప్రవక్తల గాథల ద్వారా నీ హృదయాన్ని శక్తివంతం చేస్తున్నాము. వాటి ద్వారా నీకు యదార్థానికి సంబంధించిన జ్ఞానం లభించింది. విశ్వాసులకు హితవూ, జాగృతీపొందే భాగ్యం కలిగింది. (121) ఇక అవిశ్వాసులతో ఇలా అను మీరు మీ పద్ధతి ప్రకారం పనిచేస్తూ ఉండండి. మేము మా పద్ధతి ప్రకారం పని చేస్తూ ఉంటాము. (122) మీరూ వేచి ఉండండి. మేమూ వేచి ఉంటాము. (123) ఆకాశాలలో భూమిలో దాగి ఉన్నవన్నీ అల్లాహ్ ఆధీనంలోనే ఉన్నాయి. విషయాలన్నీ ఆయన వైపునకే మరలింపబడతాయి. కనుక ప్రవక్తా ! నీవు ఆయన్నే ఆరాధించు ఆయన్నే నమ్ముకో. మీరు చేస్తున్నదంతా నీ ప్రభువుకు తెలియకుండా లేదు.

---

వెనుకటి వాక్యాల్లో కొన్ని జాతుల వినాశనం గురించి ప్రస్తావించబడింది. ఎందుకంటే వారుఏకత్వాన్ని, దైవదౌత్యాన్ని, తీర్పు దినాన్ని తిరస్కరించారు. ఇప్పుడు ఈ వాక్యాల్లో అల్లాహ్ సత్య తిరస్కారులనుఉభయలోకాల్లోనూ నాశనం చేస్తాడనీ, భూలోకంలోఅవిశ్వాసులను, విగ్రహారాధకులనూ, నాశనం చేసి విశ్వాసులకుసహాయం చేస్తాడనీ పేర్కొనబడింది. ఇంకా తీర్పుదినం నాడు. సత్య స్వీకారులు మాత్రమే సాఫల్యం పొందుతారు. స్వర్గసుఖాలను అనుభవిస్తారు. సత్య తిరస్కారులు తీర్పు దినం నాడు నరకంలో ప్రవేశిస్తారు. అక్కడవ్యథాభరితమైన శిక్ష ఉంది.

<u>100-123 వాక్యాల వ్యాఖ్యానం :</u>

100- పూర్వపు జాతుల, ప్రవక్తలగాథలను వినిపించి ఇవి కొన్ని పట్టణాల గాథలని వీటిలో కొన్ని పట్టణాలు ఇప్పటికీ ఉన్నాయని, కొన్నినాశనం అయిపోయాయని చెప్పటం జరిగింది.

101- అంటే వారిని నాశనం చేసి వారిపై దుర్మార్గంగా ప్రవర్తించలేదు. వారుతమ పై తామే దుర్మార్గంగా ప్రవర్తించారు.మా ప్రవక్తలను తిరస్కరించారు. వారిని వ్యతిరేకించారు. మా శిక్ష వస్తే వారి అసత్యపు ఆరాధ్యులువారికి ఎలాంటి సహాయం చేయలేదు. వారి ఆరాధన వారిని నరకం పాలు చేసింది. లాభం అలాఉంచి వారిని నష్టానికే గురి చేసింది. (ఇబ్నెకసీర్)

102- అబూమూసా అష్‌అరీ ఇలా ఉల్లేఖిస్తున్నారు. ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు.' అల్లాహ్ (త) విగ్రహారాధకులను, పాపాత్ములను, హింసించేవారిని వ్యవధినిస్తూ పోతాడు. కాని వారిని పట్టుకుంటే వదలడు'' అబూమూసా (ర) ఇలా అంటున్నారు. ''ఆ తరువాత ప్రవక్త (స) ఈ వాక్యాన్ని పఠించారు. (బుఖారీ) (అహ్సనుల్ కలామ్)

103- అందరినీ లెక్కతీసుకోవటానికి ఒక చోట చేర్చటం జరుగుతుంది. ఇంకోవిధంగా ఆ రోజు సాక్ష్యమివ్వబడుతుంది. అని వ్యాఖ్యానించబడింది. ఇబ్నె మస్‌ఊద్ (ర) ఇలా ఉల్లేఖించారు. ''ప్రవక్త (స) ఇలా

ఉపదేశించారు.'' అవిధేయులు మాత్రమే ఉండే కాలంలోనే తీర్పుదినం సంభవిస్తుంది. (ముస్లిమ్). తీర్పు దినం ఎప్పుడు సంభవిస్తుందో, మరణం ఎప్పుడు వస్తుందో ఎవ్వరికీ తెలియదు. ఇవన్నీ అల్లాహ్ ఆధీనంలోనే ఉన్నాయి. (తైసీరుర్రహ్మాన్)

104- అల్లాహ్ (త) తీర్పుదినానికి ఒక వ్యవధి, సమయం నిర్ణయించి ఉన్నాడు, ఆ వ్యవధి పూర్తవగానే, ఆ సమయం రాగానే ఒక్క నిమిషం ఆలస్యం జరుగదు.

105- మాట్లాడలేరు అంటే అల్లాహ్ ముందు వాదించటానికి, సిఫారసు చేయటానికి ఎవ్వరికీ ధైర్యం ఉండదు. ఆయన అనుమతి ఇస్తే తప్ప.

ఒక హదీసులో ఇలా ఉంది. ''ఆ రోజు ప్రవక్తలు తప్ప ఎవ్వరూ మాట్లాడలేరు అయితే వారు కూడా ''మమ్మల్ని రక్షించు'' అనే ప్రార్థిస్తూ ఉంటారు.

107- ఈ పదాల వల్ల కొందరు అవిశ్వాసులు శిక్ష ఎల్లప్పుడు ఉండదనీ, తాత్కాలికంగా ఉంటుందని భావిస్తారు. ఎందుకంటే అరబ్బుల వాడుక పదాలను ఇక్కడ ఉపయోగించటం జరిగింది.

దీని అర్థం ఏమిటంటే అవిశ్వాసులు, విగ్రహారాధకులు నరకంలో ఎల్లప్పుడూ ఉంటారు. ఆ రోజు ఈ భూమి ఇంకో భూమిలా ఈ ఆకాశం ఇంకో ఆకాశంలా మారిపోతాయి. ఇవి ఎల్లప్పుడూ ఉంటాయి. ఇహలోక భూమ్యాకాశాలు నాశనం అయిపోతాయి. (ఇబ్నెకసీర్) ఇమామ్ షౌకానీ దీన్ని గురించి అనేక వ్యాఖ్యానాలు చేసారు. (ఫత్హుల్ఖదీర్) (అహ్సనుల్ బయాన్)

108- అంటే పుణ్యాత్ములు స్వర్గంలో ఎల్లప్పుడూ ఉంటారు. వారిపై ఎల్లప్పుడు దైవానుగ్రహాలు ఉంటాయి. వారికి ప్రసాదించబడిన కారుణ్యం ఎన్నటికీ తరగదు.

109-ఇహలోకంలో కూడా వారు అనుగ్రహింపబడతారు. ఇంకా వారికి ప్రతిఫలం కూడా అనుభవించవలసి వస్తుంది. అక్కడ వారి శిక్షను తగ్గించటం గానీ వ్యవధినివ్వటంగానీ జరగదు. (దావతుల్ ఖుర్ఆన్)

110- మేము మూసాకు తౌరాతు ప్రసాదించామని అందులో ప్రజలు రెండు వర్గాలుగా మారారని కొందరు విశ్వసించారని, మరి కొందరు తిరస్కరించారని, కొందరు ఆదేశాలను పాటించారని మరికొందరు పాటించలేదని అల్లాహ్ (త) ల ప్రవక్త (స) కు తెలిపి ప్రవక్త (స) ను ఓదార్చటం జరిగింది. ఖుర్ఆన్ పట్ల కూడా అవిశ్వాసుల ప్రవర్తన చూసి నిరాశ చెందవద్దని ఒక వేళ అల్లాహ్ ఒక నిర్ణయం తీసుకోబడకుండా ఉంటే వాళ్ళ గురించి ఎప్పుడో తీర్పు జరిగి ఉండేది. ఇంకో విధంగా ఆలోచిస్తే అల్లాహ్ కారుణ్యం ఆయన ఆగ్రహాన్ని అధిక మించింది. అందువల్లే అల్లాహ్ వారిని వ్యవధినిచ్చాడు. శిక్షించటంలో తొందరపడలేదు. వాస్తవమేమిటంటే అవిశ్వాసులు ఖుర్ఆన్ విషయంలో అనుమానానికి గురయ్యారు.

(111) అల్లాహ్ (త) తీర్పు దినం నాడు గతించిన జాతులన్నింటినీ సమావేశపరుస్తాడు. ప్రతి ఒక్కరికీ పూర్తి ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు, సత్కార్యం అయితే ప్రతిఫలం లభిస్తుంది. దుష్కార్యం అయితే చెడు ప్రతిఫలం ఇవ్వబడుతుంది. వారు చేసే ఏ కార్యం కూడా అల్లాహ్ కు తెలియకుండా లేదు. అది చిన్నదైనా పెద్దదైనా మంచి అయినా చెడు అయినా సరే.

ఈ వాక్యంలో పుణ్యాత్ములకు స్వర్గం గురించి వాగ్దానం చేయబడింది. పాపాత్ములకు నరకం గురించి హెచ్చరించబడింది. 112 వ వాక్యంలో ప్రవక్తనూ ప్రారంభంలో నిస్సహాయత స్థితిలో ఇస్లాం స్వీకరించిన అనుచరులనూ ఉద్దేశించి ఈ క్రింది వాటిని గురించి ఉపదేశించబడింది.

(1) నిర్దేశించిన మార్గాన్ని అనుసరించండి ఆదేశాలను పాటించండి. స్థిరంగా ఉండండి. (2) హద్దులను మీరకండి. ప్రతీకారం కొరకు ఉరకలు వేయకండి. కలహాలకు దూరం గా ఉండండి.

(3) నిస్సహాయుని వలె ప్రవర్తించకండి. పిరికితనం ప్రదర్శించకండి.

(4) నమాజును స్థాపించండి, మీ శక్తికి మూలం ఇదే. ఇది గొప్ప ఘనకార్యం. సత్కార్యాలు దుష్కార్యాలను తొలగిస్తాయి.
ఇబ్నెమస్ఊద్ (ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు. 'ఒక వ్యక్తి ఒక అన్సారీ స్త్రీని ముద్దు పెట్టుకున్నాడు. తరువాత పశ్చాత్తాపం చెంది ప్రవక్త (స) వద్దకు వచ్చి విన్నవించుకున్నాడు. అప్పుడు ఈ వాక్యం అవతరించింది. ఈ వాక్యం విని ఇది నా గురించేనా అని ప్రశ్నించాడు. కాదు ఇలా చేసిన ప్రతిఒక్కరికీ అని అన్నారు. (బుఖారీ)

ఉస్మాన్ (ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు.'' ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. ''ఒక విశ్వాసి చక్కగా వుజూ చేసి వినయవిధేయతలతో నమాజ్ చేస్తే అది అతని పూర్వపు పాపాలకు పరిహారం అయిపోతుంది. అయితే అతను మహాపాపాలకు దూరంగా ఉండాలి. (ముస్లిమ్)

(5) సహనం వహించండి. పుణ్యాత్ముల ప్రతిఫలాన్ని వృధా చేయడు. చివరకు సాఫల్యం వారినే వరిస్తుంది.

(6) పూర్వపు జాతులలో పుణ్యాత్ములు, సంస్కరణకర్తలు లేనందువల్లే నాశనం చేయబడ్డాయి. అన్యాయాన్నీ అధర్మాన్నీ అడ్డుకునేవారు ఎవరూ లేకపోయారు. ఒక వేళ వాటిలో మంచిని గురించి బోధించేవారూ, చెడును నిర్మూలించేవారు ఉంటే ఎన్నడూ అలాంటి పరిస్థితి వచ్చేదికాదు. ఎందుకంటే పుణ్యాత్ములూ సంస్కరణకర్తలు ఉన్నచోట దైవశిక్ష అవతరించదు.

(7) గుర్తుంచుకోండి! ప్రపంచంలో బేధాభిప్రాయాలు ఆచరణలో వివిధ రకాలుగా ఉండటం తప్పనిసరి. అందరూ ఒకేమార్గాన్ని అనుసరించటం అందరి ఆలోచన ఒకేలా ఉండటం జరగని పని. విశ్వసించేవారు, తిరస్కరించేవారు, పుణ్యాత్ములు, పాపాత్ములూ ఉండటం ఈ లోకం ధర్మం. మీ బాధ్యత మీరు నిర్వర్తిస్తూపోవాలి.

120 వ వాక్యంలో పూర్వం ప్రవక్తలగాథలు ప్రస్తావించటంలోని ఖుర్ఆన్ ఉద్దేశం తేట తెల్లమయింది. (1) వారు విశ్వసించటం లేదని నిరాశ చెందవద్దు, సందేశ ప్రచారం, సంస్కరణలు నిన్ను తొందరపాటుకు గురి చేస్తున్నాయి. గతించిన ప్రవక్తలతో కూడా ఇలాగే ప్రవర్తించటం జరిగిందని ఇంతకంటే నీచంగా వ్యవహరించటం జరిగిందని దీనికి ఏ మాత్రం నిరాశ చెందవద్దని ధైర్యం చెప్పబడింది. (2) ఈ గాథలు సత్యాన్ని బహిర్గతం చేస్తాయి. వాటిలో సత్యానికి సంబంధించిన స్పష్టమైన సూచనలు ఉన్నాయి. ఇవన్నీ అల్లాహ్ వ్యవస్థలోని ఎలాంటి మార్పులు ఉండవని సూచిస్తాయి. (3) వీటిలో బోధనలు, ఉపదేశాలు ఉన్నాయి. వీటిని వినే వారికి గుణపాఠం లభిస్తుంది. ఇవి నిద్రపోయే వారిని ఏమరపాటులో పడి ఉన్నవారిని మేల్కొలుపుతాయి. (4) విశ్వాసులకు ఇది జ్ఞాపికలాంటి అంటే సత్యాన్ని గుర్తుచేస్తుంది. ఏమరుపాటు నుండి దూరం చేస్తుంది.

ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని ఖుర్ఆన్ గాథలను పఠిస్తే సమస్యలన్నీ పరిష్కారమవుతాయి. ఈ సూరా సత్యప్రకటనల ద్వారా ప్రారంభమైయింది. వెనుకటి జాతులకు కూడా ఈ సందేశమే ఇవ్వబడిందని తెలుపబడింది. ఆ వెంటనే సూరా ముగుస్తుంది. చివరి మూడు వాక్యాల్లో హితోపదేశాలు ఉన్నాయి.

(1) సత్య తిరస్కారులకు ఎల్లప్పుడు ఉపదేశించే వాటినే ఉపదేశించమని ఆదేశించబడింది. అంటే మీ బాధ్యత మీరు నిర్వర్తించండి. మా బాధ్యత మేము నిర్వర్తిస్తున్నాము. ఫలితం కొరకు మీరూ నిరీక్షించండి. మేమూ నిరీక్షిస్తున్నాము. ఫలితం ఎప్పటిలా తీర్పు ఇస్తుంది.

(2) అగోచరాలన్నీ అల్లాహ్‌కే తెలుసు అన్నీ ఆయన చేతిలోనే ఉన్నాయి. (3) మీరూ మీ అనుచరులు ఆయన్నే ఆరాధించండి ఆయన్నే నమ్మండి. (తర్జుమానుల్ ఖుర్ఆన్).

# సూరే యూసుఫ్

## పరిచయం

సూరేయూసుఫ్ మక్కాలో అవతరించింది. ఇందులో 111 వాక్యాలు 12 రుకూలు ఉన్నాయి. ఇందులోని చాలా వాక్యాల్లో యూసుఫ్ (అ) ప్రస్తావన ఉంది. అందువల్లే దీనికి సూరే యూసుఫ్ అనే పేరు పెట్టబడింది. ఈ సూరా ఏకగ్రీవంగా మక్కీ అని అభిప్రాయం. దీన్ని సూరేహూద్ చివరి భాగం అని కూడ అంటారు. ఇందులో ఏడుగురు ప్రవక్తల వారి జాతుల గాథలు ఉన్నాయి. ఇందులో యూసుఫ్ (అ) గాథను వివరంగా ప్రస్తావించటం జరిగింది.

ఇబ్రాహీమ్ (అ) తన కొడుకు ఇస్హాఖ్‌ని కన్అన్ (ఫలస్తీన్) లో స్థిరపరిచారు. ఇస్హాఖ్ ఒక ప్రవక్తగా ఉండేవారు. ఇతని కుమారులైన యాఖూబ్‌ను కూడా అల్లాహ్ (త) దైవ ప్రవక్తగా నియమించాడు. ఇతనికి 12 మంది సంతానం ఉండే వారు వీరి నుండే బనీ ఇస్రాయీల్ వంశం ప్రారంభమయింది. యూసుఫ్ మరియు బిన్ యమీన్ అందరికంటే చిన్నవారు. ఇతర భార్యల ద్వారా ఈ వంశం, ఫలస్తీన్ ప్రాంతమయిన హిబ్రూన్‌లో ఉండేవారు. వీరికాలం ఏశుక్రీస్తు 1800 సం. లు ప్రాచీనమైనది.

ఖురైషు నాయకుల ముహమ్మద్ (స) మధ్య జరుగుతున్న తతంగం అంతా యూసుఫ్ (అ) మరియు వారి సోదరుల మధ్య జరిగిన గాథలా ఉందని సూచించడం జరిగింది. వారు యూసుఫ్‌తో ప్రవర్తించిన విధంగానే మీరూ ఈనాడు ప్రవక్త (స) తో ప్రవర్తిస్తున్నారని వారికి జరిగిన విధంగానే మీకూ జరుగుతుందని హెచ్చరించడం జరిగింది. ఎందుకంటే యూసుఫ్ గాథలో ఆలోచించేవారి కొరకు అనేక గొప్ప సూచనలు ఉన్నాయి. యూసుఫ్ (అ) కి వ్యతిరేకంగా అతని సోదరులు హత్యాప్రయత్నం చేసినట్లే ముహమ్మద్ (స) కి వ్యతిరేకంగా మక్కా నాయకులు హత్యాప్రయత్నం చేసారు. ఏ దారీ లేక వారి నుండి తప్పించుకోవటానికి మక్కా నుండి దూరం కావలసి వచ్చింది. కాని ఆ తరువాత వారికి వ్యతిరేకంగా ప్రవక్త (స) కు వారిపై సర్వాధికారాలు లభించాయి. అయితే యూసుఫ్ (అ) ప్రవర్తించినట్లే ప్రవక్త (స) కూడా ప్రవర్తించారు. యూసుఫ్ (అ) ప్రతీకారం తీర్చుకునే శక్తి ఉండి కూడా తన సోదరులను క్షమించారు. ప్రవక్త (స) కూడా మక్కాను జయించిన తరువాత తనను విశ్వాసులను అష్టకష్టాలపాలు చేసిన ఖురైషు నాయకులపై ప్రతీకారం తీర్చుకునే శక్తి అవకాశం ఉండి కూడా వారిని క్షమించి వేసారు.

అయితే ఇందులో ఒక గొప్ప గుణపాఠం ఉంది. ఒక విశ్వాసి తన సద్గుణాల ద్వారా, తన నైతికతల ద్వారా ఒక దేశాన్ని జయించగలడు.

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

అనంత కృపాశీలుడు అపార కరుణామయుడు అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను.

1-22 వాక్యాల అనువాదం :

(1) అలిఫ్ లామ్‌రా, ఇవి స్పష్టంగా ప్రకటించే గ్రంథంలోని వాక్యాలు. (2) మేము దానిని ఖురానుగా అరబీ భాషలో అవతరింపజేసాము. మీరు దానిని స్పష్టంగా అర్థం చేసుకోవాలని. (3) మేము ఈ ఖురానును వహీ ద్వారా నీ వద్దకు పంపి అత్యుత్తమమైన రీతిలో యదార్థ సంఘటనలను నీకు వివరిస్తున్నాము. ఇంతకు ముందు నీకు ఎంత మాత్రం తెలియవు. (4) యూసుఫ్ తన తండ్రితో ఇలా అన్నప్పుడు. ''తండ్రీ - నేను కలలో పదకుండు నక్షత్రాలనూ, సూర్యుణ్ణి, చంద్రుణ్ణి చూశాను. అవి నా ముందు సాష్టాంగ పడ్డాయి.'' (5) అతని తండ్రి ఇలా అన్నాడు కుమారా! నీ స్వప్నాన్ని గురించి నువ్వు నీ సోదరులకు చెప్పకు. ఎందుకంటే వారు నీకు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతారు. వాస్తవంగా షైతాను మానవునికి బద్ధశత్రువు (6) ఆ విధంగానే జరుగుతుంది నీ ప్రభువు నిన్ను ఎన్నుకుంటాడు. నీకు విషయాల పరమార్థాలను నేర్పుతాడు. నీకూ యాఖూబ్ సంతానానికి తన అనుగ్రహాన్ని పూర్తిగా ప్రసాదిస్తాడు. ఇంతకు ముందు ఆయన నీ పెద్దలైన ఇబ్రాహీముకు, ఇస్‌హాఖ్‌కూ, పూర్తిగా ప్రసాదించిన ట్లు, నిస్సందేహంగా నీ ప్రభువు సర్వజ్ఞుడు, వివేకవంతుడూను.' (7) యదార్థంగా యూసుఫ్, అతని సోదరుల గాథలో ప్రశ్నించే వారికి గొప్ప సూచనలు ఉన్నాయి. (8) అతని సోదరులు పరస్పరం ఇలా చెప్పుకున్నారు. వాస్తవంగా మనం ప్రాబల్యం గల వారమైనప్పటికీ యూసుఫ్, అతని సోదరుడూ, ఇద్దరూ మన తండ్రికి మనందరి కంటే ఎక్కువ ఇష్టం, నిజంగానే మన తండ్రికి పూర్తిగా మతిచలించింది. (9) యూసుఫ్‌ను చంపెయ్యండి లేదా అతణ్ణి ఎక్కడైనా పారవెయ్యండి. మీ తండ్రి ప్రేమ కేవలం మీకే దక్కేందుకు. అయితే ఇది చేసిన తరువాత మాత్రం సజ్జనుల్లా ఉండాలి.

ایاتها ۱۱۱ (۱۲) سُوْرَةُ يُوْسُفَ مَكِّيَّةٌ (۵۳) رکوعاتها ۱۲

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

الٓرٰ تِلْكَ اٰيٰتُ الْكِتٰبِ الْمُبِيْنِ ۝ اِنَّآ اَنْزَلْنٰهُ
قُرْءٰنًا عَرَبِيًّا لَّعَلَّكُمْ تَعْقِلُوْنَ ۝ نَحْنُ نَقُصُّ
عَلَيْكَ اَحْسَنَ الْقَصَصِ بِمَآ اَوْحَيْنَآ اِلَيْكَ هٰذَا
الْقُرْاٰنَ ۖ وَاِنْ كُنْتَ مِنْ قَبْلِهٖ لَمِنَ الْغٰفِلِيْنَ ۝
اِذْ قَالَ يُوْسُفُ لِاَبِيْهِ يٰٓاَبَتِ اِنِّيْ رَاَيْتُ اَحَدَ عَشَرَ
كَوْكَبًا وَّالشَّمْسَ وَالْقَمَرَ رَاَيْتُهُمْ لِيْ سٰجِدِيْنَ ۝
قَالَ يٰبُنَيَّ لَا تَقْصُصْ رُءْيَاكَ عَلٰٓى اِخْوَتِكَ
فَيَكِيْدُوْا لَكَ كَيْدًا ۖ اِنَّ الشَّيْطٰنَ لِلْاِنْسَانِ عَدُوٌّ
مُّبِيْنٌ ۝ وَكَذٰلِكَ يَجْتَبِيْكَ رَبُّكَ وَيُعَلِّمُكَ
مِنْ تَاْوِيْلِ الْاَحَادِيْثِ وَيُتِمُّ نِعْمَتَهٗ عَلَيْكَ
وَعَلٰٓى اٰلِ يَعْقُوْبَ كَمَآ اَتَمَّهَا عَلٰٓى اَبَوَيْكَ مِنْ
قَبْلُ اِبْرٰهِيْمَ وَاِسْحٰقَ ۗ اِنَّ رَبَّكَ عَلِيْمٌ حَكِيْمٌ ۝
لَقَدْ كَانَ فِيْ يُوْسُفَ وَاِخْوَتِهٖٓ اٰيٰتٌ لِّلسَّآئِلِيْنَ ۝
اِذْ قَالُوْا لَيُوْسُفُ وَاَخُوْهُ اَحَبُّ اِلٰٓى اَبِيْنَا مِنَّا وَ
نَحْنُ عُصْبَةٌ ۗ اِنَّ اَبَانَا لَفِيْ ضَلٰلٍ مُّبِيْنِ ۝ اقْتُلُوْا
يُوْسُفَ اَوِ اطْرَحُوْهُ اَرْضًا يَّخْلُ لَكُمْ وَجْهُ اَبِيْكُمْ
وَتَكُوْنُوْا مِنْ بَعْدِهٖ قَوْمًا صٰلِحِيْنَ ۝ قَالَ قَآئِلٌ
مِّنْهُمْ لَا تَقْتُلُوْا يُوْسُفَ وَاَلْقُوْهُ فِيْ غَيٰبَتِ الْجُبِّ
يَلْتَقِطْهُ بَعْضُ السَّيَّارَةِ اِنْ كُنْتُمْ فٰعِلِيْنَ ۝
قَالُوْا يٰٓاَبَانَا مَا لَكَ لَا تَاْمَنَّا عَلٰى يُوْسُفَ وَاِنَّا
لَهٗ لَنٰصِحُوْنَ ۝ اَرْسِلْهُ مَعَنَا غَدًا يَّرْتَعْ وَيَلْعَبْ وَ
اِنَّا لَهٗ لَحٰفِظُوْنَ ۝ قَالَ اِنِّيْ لَيَحْزُنُنِيْٓ اَنْ تَذْهَبُوْا
بِهٖ وَاَخَافُ اَنْ يَّاْكُلَهُ الذِّئْبُ وَاَنْتُمْ عَنْهُ

غٰفِلُوْنَ ۝ قَالُوْا لَئِنْ اَكَلَهُ الذِّئْبُ وَنَحْنُ عُصْبَةٌ اِنَّاۤ
اِذًا لَّخٰسِرُوْنَ ۝ فَلَمَّا ذَهَبُوْا بِهٖ وَاَجْمَعُوْۤا اَنْ يَّجْعَلُوْهُ
فِيْ غَيٰبَتِ الْجُبِّ ۚ وَاَوْحَيْنَاۤ اِلَيْهِ لَتُنَبِّئَنَّهُمْ بِاَمْرِهِمْ
هٰذَا وَهُمْ لَا يَشْعُرُوْنَ ۝ وَجَآءُوْۤ اَبَاهُمْ عِشَآءً
يَّبْكُوْنَ ۝ قَالُوْا يٰۤاَبَانَاۤ اِنَّا ذَهَبْنَا نَسْتَبِقُ وَتَرَكْنَا
يُوْسُفَ عِنْدَ مَتَاعِنَا فَاَكَلَهُ الذِّئْبُ ۚ وَمَاۤ اَنْتَ بِمُؤْمِنٍ
لَّنَا وَلَوْ كُنَّا صٰدِقِيْنَ ۝ وَجَآءُوْ عَلٰى قَمِيْصِهٖ بِدَمٍ
كَذِبٍ ۗ قَالَ بَلْ سَوَّلَتْ لَكُمْ اَنْفُسُكُمْ اَمْرًا ۗ فَصَبْرٌ
جَمِيْلٌ ۗ وَاللّٰهُ الْمُسْتَعَانُ عَلٰى مَا تَصِفُوْنَ ۝ وَجَآءَتْ
سَيَّارَةٌ فَاَرْسَلُوْا وَارِدَهُمْ فَاَدْلٰى دَلْوَهٗ ۗ قَالَ يٰبُشْرٰى
هٰذَا غُلٰمٌ ۗ وَاَسَرُّوْهُ بِضَاعَةً ۗ وَاللّٰهُ عَلِيْمٌ ۢ بِمَا يَعْمَلُوْنَ ۝
وَشَرَوْهُ بِثَمَنٍ ۢ بَخْسٍ دَرَاهِمَ مَعْدُوْدَةٍ ۚ وَكَانُوْا فِيْهِ
مِنَ الزّٰهِدِيْنَ ۝ وَقَالَ الَّذِى اشْتَرٰىهُ مِنْ مِّصْرَ
لِامْرَاَتِهٖۤ اَكْرِمِىْ مَثْوٰىهُ عَسٰۤى اَنْ يَّنْفَعَنَاۤ اَوْ
نَتَّخِذَهٗ وَلَدًا ۗ وَكَذٰلِكَ مَكَّنَّا لِيُوْسُفَ فِى الْاَرْضِ
وَلِنُعَلِّمَهٗ مِنْ تَاْوِيْلِ الْاَحَادِيْثِ ۗ وَاللّٰهُ غَالِبٌ عَلٰۤى
اَمْرِهٖ وَلٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُوْنَ ۝ وَلَمَّا بَلَغَ
اَشُدَّهٗۤ اٰتَيْنٰهُ حُكْمًا وَّعِلْمًا ۗ وَكَذٰلِكَ نَجْزِى الْمُحْسِنِيْنَ ۝

(10) అప్పుడు వారిలో ఒకడు ఇలా అన్నాడు. ''యూసుఫ్‌ను చంపకండి అతన్ని ఏదైనా చెయ్యాలనే ఉంటే అతన్ని ఒక అంధకారమైన బావిలో పడవెయ్యండి. బాటసారుల బృందమేదైనా అతన్ని తీసుకుపోతుంది. (11) ఇలా అన్నారు. ''తండ్రీ ! మీరు యూసుఫ్ విషయంలో మమ్మల్ని నమ్మరెందుకు ? నిస్సందేహంగా మేము అతని శ్రేయోభిలాషులం. (12) అతన్ని రేపు మాతో పంపండి. తింటాడు, ఆడుతాడు, అతన్ని కాపాడటానికి తప్పకుండా మేమున్నాము. (13) తండ్రి ఇలా అన్నాడు. ''మీరు అతన్ని తీసుకుపోతే నాకు బాధ కలుగుతుంది. మీరు ఏమరపాటులో ఉన్నప్పుడు ఏదైనా తోడేలు అతన్ని తినివేస్తుందేమో అని భయపడుతున్నాను. (14) వారు ఇలా సమాధానం ఇచ్చారు. ''మేమింత మంది వెంట ఉండి కూడా అతన్ని తోడేలు తిని వేస్తే మేము పనికిరానివాళ్ళం అవుతాము. (15) వారు అతన్ని తీసుకువెళ్ళి ఒక అంధకార బావిలో పడవేద్దామని తీర్మానించుకున్నప్పుడు, మేము యుసుఫ్‌కు వహీ ద్వారా ఇలా తెలిపాము. ''నీవు వారికి వారు చేసిన ఈ చేష్టను ఎత్తి చూపే సమయం వస్తుంది. వారు ఏ మాత్రం తెలిసి ఉండరు. (16) సాయంత్రం వారు ఏడుస్తూ తమ తండ్రి వద్దకు వచ్చారు.
(17) ఇలా అన్నారు. ''తండ్రీ ! మేము పరుగు పందెంలో మునిగిపోయాము. యూసుఫ్‌ను మా సామానుల వద్ద వదలిపెట్టాము. అంతలోనే తోడేలు వచ్చి అతన్ని తినివేసింది. మేము సత్యం పలుకుతున్నా మీరు మా మాటలను నమ్మరు.'' (18) వారు యూసుఫ్ చొక్కాకు అసత్యపు రక్తం పూసి తీసుకువచ్చారు. వారి తండ్రి ఇలా అన్నాడు. ''మీ మనస్సులు మీ చేత ఒక ఘోరకార్యాన్ని చాలా తేలిగ్గా చేయించాయి. సరే, సహనం వహిస్తాను. మీరు కల్పిస్తున్న విషయంలో అల్లాహ్‌నే సహాయం కొరకు అర్థించాలి. (19) అటువైపుకు ఒక బాటసారుల బృందం వచ్చింది. వారు నీళ్ళు త్రాపించే తమ నౌకరును పంపారు. ఆ నౌకరు చేదను బావిలోకి వదిలాడు. వెంటనే ''శుభవార్త ! ఇక్కడ ఒక బాలుడు ఉన్నాడు.'' అని కేక వేసాడు. వారు అతన్ని వ్యాపార సరుకుగా భావించి దాచుకున్నారు. వాస్తవానికి వారు చేస్తూ ఉన్నదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు. (20) చివరకు వారు స్వల్ప ధరయిన కొన్ని ద్విర్హములకు అమ్మివేసారు. వారు అతని ధర విషయంలో అంతకన్నా ఎక్కువ ఆశించలేదు. (21) అతన్ని కొన్న ఈజిప్టు వ్యక్తి తన భార్యతో ఇలా అన్నాడు. ''ఇతన్ని బాగా చూసుకో ఇతను మనకు లాభాదాయకం కావచ్చు. లేదా మనం ఇతన్ని కొడుకుగా చేసుకోవచ్చు.'' ఈ విధంగా మేము యూసుఫ్‌కు

ఆ భూభాగంపై స్థిరపడే అవకాశాన్ని కల్పించాము. అంతే కాదు అతనికి విషయాల జ్ఞానాన్నీ బోధించాము. అల్లాహ్ తన పనిని చేసే సమర్థుడు. కాని చాలా మందికి ఈ విషయం తెలియదు. (22) అతడు తన యుక్త వయస్సుకు చేరుకున్నప్పుడు మేము అతనికి నిర్ణయశక్తినీ, జ్ఞానాన్ని ప్రసాదించాము. ఈ విధంగా మేము సజ్జనులకు బహుకరిస్తాము.

---

1-22 వాక్యాల వ్యాఖ్యానం :

(1) ఇవి విడి అక్షరాలు. వీటి అర్థం అల్లాహ్‌కే తెలుసు. ఖుర్‌ఆన్ ఒక దివ్య గ్రంథం. ఎందుకంటే దీని సందేశం, బోధనలు స్పష్టంగా ఉన్నాయి. ఉపదేశాలు ఆదేశాలూ, ఉద్దేశాలు, అన్ని విపులంగా ఉన్నాయి. దీని ఉపదేశాలు మనసుల్లో నాటుకుపోతాయి. ఇంకోవైపు ఇతర గ్రంథాలు మానవ కల్పితాలకూ, మార్పులూ, చేర్పులకూ గురయి అతి కష్టంగా తయారయ్యాయి. (దావతుల్ ఖుర్‌ఆన్)

(1) దైవ గ్రంథాల అవతరణ కేవలం ప్రజలకు సన్మార్గం , రుజుమార్గం దర్శకత్వం కోసమే. ఆ గ్రంథం ఆ జాతి భాషలో ఉన్నప్పుడే ఈ ఉద్దేశం నెరవేరుతుంది. అందువల్లే అవతరించబడిన గ్రందాలన్నీ ఆయా జాతుల భాషల్లోనే అవతరించబడ్డాయి. ఖుర్‌ఆన్ కూడా అరబ్బుల అరబీ బాషలోనే అవతరించబడింది. ఎందుకంటే అరబీ భాషకు ప్రాధాన్యత ఉంది. అందువల్లే అల్లాహ్ (త) గొప్ప గ్రంథాన్ని (ఖుర్‌ఆన్) గొప్ప భాష (అరబీ) లో మహా ప్రవక్త (ముహమ్మద్) పై గొప్ప దైవదూత (జిబ్రాయిల్) ద్వారా అవతరింపజేసాడు. అది అవతరించబడిన స్థలం మక్కా పవిత్రమైనది. అది అవతరించబడిన మాసం కూడా (రమజాన్) పవిత్ర మాసంలోనే ప్రారంభమయింది. (3) అంటే జరిగిన యదార్థగాథలు. ఇందులో అసూయకు తగిన శాస్త్రి, దైవ సహాయం, మనోకాంక్షల ఉపద్రవాలు, మానవరోగాల, సంఘటనలను ఒక ప్రత్యేక శైలిలో తెలియజేయడం జరిగింది. అందువల్లే దీన్ని అహ్‌సనుల్ ఖసస్ అంటారు. (అహ్‌సనుల్ బయాన్)

(4) స్వప్నంలో చూసిన 11 నక్షత్రాలు అంటే యూసుఫ్ సోదరులు, సూర్యచంద్రులు అంటే తల్లిదండ్రులు.
(5) యాఖూబ్ (అ) కి యూసుఫ్ (అ) సోదరుల గుణగణాలు తెలిసినందువల్లే అతను హితబోధ చేసారు.
(6) ఆ స్వప్నం గురించి యాఖూబ్ (అ) విని అల్లాహ్ (త) యూసుఫ్ (అ) కి దైవదౌత్యం ప్రసాదిస్తాడని అతనికి తన ధర్మం కొరకు సేవ చేసే భాగ్యం ప్రసాదిస్తాడని, వివరణ ఇచ్చారు. ఇంకా అతనికి మాటల పరమార్థాలను తెలుసుకునే శక్తిని ప్రసాదిస్తాడని, వ్యాఖ్యాన కర్తలు సజ్దా గురించి యూసుఫ్ (అ) కి చేసిన సజ్దా గౌరవార్థం చేయబడిందని, మన ఇస్లామీ షరీఅత్‌లో అల్లాహ్ తప్ప ఇతరులకు సజ్దా చేయడం నిషేధించబడిందని పేర్కొన్నారు. (తైసీరుల్ ఖుర్‌ఆన్)

(7) యూసుఫ్ మరియు అతని సోదరుల గాథ ఎంతో విచిత్రమైనది అసామాన్యమైనదీను. ఈ గాథలో చదువరులకు హితబోధలు, గుణపాఠాలు, సూక్తులు లభిస్తాయి. (8) బిన్ యామీను యూసుఫ్‌కి సొంత తమ్ముడు వీరిద్దరూ ఒకే తల్లికి పుట్టిన వారు ఇతరులు ఇంకో తల్లికి పుట్టారు. ఇతర సోదరులు మా తండ్రి ఆ ఇద్దరినీ అధికంగా ప్రేమిస్తున్నాడనే అనుమానం వల్ల అసూయకు గురయ్యారు. మేము ఇంత మంది ఉన్నా మమ్మల్ని కాదని ఆ ఇద్దరినే అధికంగా ప్రేమిస్తున్నాడు. అని అపరాధానికి గురయ్యాడని భావించారు.

(9) వారందరూ యూసుఫ్ (అ) కి వ్యతిరేకంగా కుట్రపన్నారు. యూసుఫ్‌నే తప్పించేస్తే సరిపోతుంది. అతన్ని చంపడమో లేదా తండ్రికి దూరం చెయ్యడమో. ఈ రెండు మార్గాలే మన ముందు ఉన్నాయి. ఆ తరువాత పశ్చాత్తాపం చెంది క్షమాపణ కోరుకుందాం అనే ఆలోచనకు వచ్చారు. ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే వీరు పాపం చేయటానికి ముందే పశ్చాత్తాపం గురించి నిర్ణయించుకున్నారు. (10) అందరికంటే పెద్దవాడైన షమ్ఊన్ సోదరున్ని హత్య చేయటం సరికాదని మహాపాపమని అన్నాడు. చివరికి యూసుఫ్‌ని ఒక పాడుబడిన నుయ్యిలో పడవేద్దామని ఆ మార్గం గుండా వచ్చే పోయే బాటసారుల బృందాలు యూసుఫ్‌ని తీసుకుపోతారని అతన్ని అన్యాయంగా హత్య చేయటం జరగదనీ, ఈ విధంగా తమ మనోకాంక్ష కూడా నెరవేరుతుందని ఏకగ్రీవంగా నిర్ణయం జరిగింది. అయితే ఇది ఒకే ఒక్క పాపంలా కనబడుతుంది. కాని ఇందులో ఎన్నో పాపాలు ఉన్నాయి.

(11) నిర్ణయించుకున్న తరువాత యూసుఫ్‌ను తీసుకుపోవటానికి తండ్రి వద్దకు వచ్చారు. మా తమ్ముడైన యూసుఫ్ విషయంలో మమ్మల్ని నమ్మరెందుకు అని అన్నారు. (12) రేపు మేము వన సంచారానికి వెళ్తున్నాము. యూసుఫ్ ని కూడా మాతో పంపించండి. మేమందరము తింటాం ఆడుతాం మేము అతని పట్ల జాగ్రత్తగా ఉంటాము. (అల్‌ఫజ్‌లుల్ కబీర్)

(13) యాఖూబ్ (అ) వారితో ఇలా అన్నారు. (1) నేను యూసుఫ్‌ని విడిచి ఉండలేను. (2) మీరందరూ ఆటపాటల్లో ఉన్నప్పుడు ఆకస్మాత్తుగా తోడేలు వచ్చి యూసుఫ్‌ను ఎత్తుకుపోవచ్చును.

(14) ఎందుకంటే రెండో విషయం యూసుఫ్ ప్రాణాలకు సంబంధించి ఉంది. అందువల్ల వారు దీన్ని దృష్టిలో ఉంచుకున్నారు. (15) యూసుఫ్ తమతో ఆడుతాడని, తింటాడని తీసుకుపోయారు. అతన్ని ఓ బావిలో పడవేద్దామని నిర్ణయించుకున్నారు. వెళ్ళిన తరువాత వారు యూసుఫ్‌ని తిట్టడం కొట్టటం ప్రారంభించారు. ఇంకా అతన్ని బావి దగ్గరకు తీసుకొని వచ్చి అందులో పారవేసారు. అప్పుడు అల్లాహ్ యూసుఫ్ (అ) ని ఓదార్చి ధైర్యం చెప్పి ఈ కుట్ర నుండి తప్పిస్తానని మీరు వారిని ఈ సంఘటన గుర్తు చేసే సమయము వస్తుందని హితవు చేసారు. (17) మేము సత్యవంతులమైనా యూసుఫ్ విషయంలో మీరు మా మాట నమ్మరు. మీరు మమ్మల్ని అనుమానిస్తున్నారు. (18) ఒక మేకను జబహ్ చేసి దాని రక్తంలో అతని చొక్కా ను తడిపి తీసుకొని వచ్చారు. యాఖూబ్ (అ) గ్రహించి మీరు చెప్పింది అసత్యం అని అన్నారు. అయిందేదో అయింది. ఓర్పు సహనం వహిస్తూ కాలం గడిపారు. కపటాకారులు ఆయిషహ్ (ర) పై అపనిందలు వేసినపుడు కూడా ప్రవక్త (స) కు సమాధానంగా అల్లాహ్ పై ప్రమాణంగా ఈ ఉదాహరణ నేనేను అవలంభిస్తాను. యూసుఫ్ (అ) తండ్రి యాఖూబ్ (అ) అవలంభించినట్లే నేనూ ఓర్పు సహనాన్ని వహిస్తాను. ఈ ఒక్క మార్గమే నాకు సరైనది అని అన్నారు. (19) నీళ్ళు తోడినప్పుడు చేదలో యూసుఫ్ (అ) కూర్చుండిపోయారు దాన్ని ధృఢంగా పట్టుకున్నారు. ఒక అందమైన బాలుణ్ణి చూసి ఆనందం పట్టలేకపోయారు. ఎందుకంటే ఆ కాలంలో బానిసల వ్యాపారం సర్వసామాన్యంగా ఉండేది. వాళ్ళు ఈ విషయాన్ని రహస్యంగా దాచారు. (21) ఈజిప్టులోని ఒక ఉన్నతాధికారి యూసుఫ్‌ని కొన్నాడు. ఇబ్నె అబ్బాస్ (ర) ప్రకారం అతడు ఆర్థిక శాఖకు చెందిన ఉన్నతాధికారి ఇతనికి సంతానం లేదు. యూసుఫ్‌ని చూసిన వెంటనే అతను బానిస కాదని ఒక గొప్ప వంశానికి చెందినవాడని అదృష్టం సరిగా లేక ఇలా జరిగిందని గుర్తించాడు. తన భార్య అయిన జులేఖాతో ఇతన్ని చాలా జాగ్రత్తగా గారాభంగా ఉంచమని అతన్ని దత్తత తీసుకుందామని అన్నాడు.

ఈ విధంగా అల్లాహ్ (త) యూసుఫ్ (అ) రాజకీయ శిక్షణ కొరకు ఏర్పాట్లు చేసాడు. (తైసీరుల్ ఖుర్ఆన్)
22. ఇబ్నె అబ్బాస్ ఉల్లేఖన ప్రకారం 33 సం. రాల వయస్సురాగానే అల్లాహ్ (త) అతన్ని ఈజిప్టు రాజ్యాధికారాన్ని బుద్ధిజ్ఞానాలను ఆలోచనాశక్తిని దైవదౌత్యాన్ని ప్రసాదించాడు. సత్కార్యాలు చేసే వారికి మంచి ప్రతిఫలం తప్పక లభిస్తుందని అల్లాహ్ (త) వాగ్దానం చేసాడు. ఇక్కడ ప్రవక్త (స) ని ఉద్దేశించబడిందని అతన్ని మక్కా అవిశ్వాసుల నుండి రక్షించి మరల వారిపై ప్రాబల్యం ప్రసాదిస్తాడని దీని అర్థం.

---

**23-42 వాక్యాల అనువాదం :**

(23) అతను ఉంటున్న ఇంటిలోని స్త్రీ అతని కోసం వల పన్నసాగింది. ఒక రోజు తలుపులు మూసి ''అంతా నీ కోసమే'' అని అన్నది. యూసుఫ్ ఇలా అన్నాడు. ''నేను అల్లాహ్ శరణు వేడుకుంటున్నాను. నా ప్రభువు నాకు ఉన్నత స్థానం ప్రసాదించాడు. ఇలాంటి దుర్మార్గులు ఎన్నటికీ సాఫల్యం పొందలేరు. (24) ఆమె అతని వైపుకు రాసాగింది. యూసుఫ్ కూడా ఆమె వైపునకు పోయి ఉండేవాడే, ఒకవేళ తన ప్రభువు నిదర్శనాన్ని చూసి ఉండకపోతే మేము చెడు నుండి నీతి బాహ్యత నుండి అతనికి దూరంగా ఉంచటానికి అలా జరిగింది. నిస్సందేహంగా అతడు మా ప్రియదాసుల్లో ఒకడు. (25) చివరికి యూసుఫ్, ఆమె ఒకరి వెనుక ఒకరు తలుపు వైపునకు పరిగెత్తారు. ఆమె వెనుక నుండి యూసుఫ్ చొక్కాను లాగి చింపివేసింది. ఉభయులూ వాకిలి వద్ద ఆమె భర్తను చూసారు. ఆయనను చూడగానే ఆమె ఇలా అనసాగింది. ''నీ ఇల్లాలి గురించి చెడుగా ఆలోచించేవాడికి తగిన శిక్ష ఏమిటి ? అతన్ని జైల్లో పెట్టటమో లేక తీవ్రయాతనకు గురిచెయ్యటమో తప్ప మరొక శిక్ష ఏముంటుంది ? (26) యూసుఫ్ ఇలా అన్నాడు. ''ఈమేయే నన్ను వలలో వేసుకోవటానికి ప్రయత్నం చేసింది.'' ఆ స్త్రీ కుటుంబానికి చెందిన ఒక వ్యక్తి ఇలా సాక్ష్యమిచ్చాడు. యూసుఫ్ చొక్కా ముందు భాగం నుండి చినిగిఉన్నట్లయితే అప్పుడు ఈ స్త్రీ చెప్పేది నిజం అతను పలికేది అబద్ధం. (27) కాని అతని చొక్కా వెనుక భాగం నుండి చినిగి ఉన్నట్లయితే ఆ స్త్రీ చెప్పేది అబద్ధం ఆయన పలికేది నిజం.

وَرَاوَدَتْهُ الَّتِي هُوَ فِي بَيْتِهَا عَنْ نَّفْسِهِ وَغَلَّقَتِ
الْأَبْوَابَ وَقَالَتْ هَيْتَ لَكَ ۚ قَالَ مَعَاذَ اللَّهِ إِنَّهُ
رَبِّي أَحْسَنَ مَثْوَايَ ۖ إِنَّهُ لَا يُفْلِحُ الظَّالِمُونَ ۝ وَلَقَدْ
هَمَّتْ بِهِ ۖ وَهَمَّ بِهَا لَوْلَا أَنْ رَّأَىٰ بُرْهَانَ رَبِّهِ ۚ
كَذَٰلِكَ لِنَصْرِفَ عَنْهُ السُّوءَ وَالْفَحْشَاءَ ۚ إِنَّهُ مِنْ
عِبَادِنَا الْمُخْلَصِينَ ۝ وَاسْتَبَقَا الْبَابَ وَقَدَّتْ قَمِيصَهُ
مِنْ دُبُرٍ وَأَلْفَيَا سَيِّدَهَا لَدَا الْبَابِ ۚ قَالَتْ مَا جَزَاءُ
مَنْ أَرَادَ بِأَهْلِكَ سُوءًا إِلَّا أَنْ يُسْجَنَ أَوْ عَذَابٌ
أَلِيمٌ ۝ قَالَ هِيَ رَاوَدَتْنِي عَنْ نَّفْسِي ۚ وَشَهِدَ شَاهِدٌ
مِنْ أَهْلِهَا إِنْ كَانَ قَمِيصُهُ قُدَّ مِنْ قُبُلٍ فَصَدَقَتْ
وَهُوَ مِنَ الْكَاذِبِينَ ۝ وَإِنْ كَانَ قَمِيصُهُ قُدَّ مِنْ
دُبُرٍ فَكَذَبَتْ وَهُوَ مِنَ الصَّادِقِينَ ۝ فَلَمَّا رَأَىٰ قَمِيصَهُ
قُدَّ مِنْ دُبُرٍ قَالَ إِنَّهُ مِنْ كَيْدِكُنَّ ۖ إِنَّ كَيْدَكُنَّ
عَظِيمٌ ۝ يُوسُفُ أَعْرِضْ عَنْ هَٰذَا ۚ وَاسْتَغْفِرِي
لِذَنْبِكِ ۖ إِنَّكِ كُنْتِ مِنَ الْخَاطِئِينَ ۝ وَقَالَ نِسْوَةٌ
فِي الْمَدِينَةِ امْرَأَتُ الْعَزِيزِ تُرَاوِدُ فَتَاهَا عَنْ نَّفْسِهِ ۖ
قَدْ شَغَفَهَا حُبًّا ۖ إِنَّا لَنَرَاهَا فِي ضَلَالٍ مُّبِينٍ ۝
فَلَمَّا سَمِعَتْ بِمَكْرِهِنَّ أَرْسَلَتْ إِلَيْهِنَّ وَأَعْتَدَتْ

(28) యూసుఫ్ చొక్కా వెనుక నుండి చినిగి ఉండటాన్ని చూసిన భర్త ఇలా అన్నాడు. ''ఇవి మీ స్త్రీల పన్నాగాలు నిజంగా మీ పన్నాగాలు మహా భయంకరంగా ఉంటాయి. (29) ఓ యూసుఫ్! ఈ వ్యవహారాన్ని ఇంతటితో వదిలెయ్యి. ఓ స్త్రీ! నీ అపరాధానికి క్షమాభిక్ష కోరుకో. నిస్సందేహంగా పొరపాటు చేసింది నీవే. (30) నగరంలోని స్త్రీలు ఇలా చర్చించుకోసాగారు. ''అజీజ్ భార్య తన యువ బానిస వెంట పడినది. ఆమె అతని ప్రేమలో పడింది. మా దృష్టిలో ఆమె చేసినది స్పష్టమైన పొరపాటే (31) వారి అభ్యంతరకరమైన మాటలను విని ఆమె వారికి ఆహ్వానం పంపింది. వారి కొరకు దిండ్లతో అలంకరించబడిన విందును ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరి ముందు ఒక కత్తిని పెట్టింది. వారి ముందుకు రమ్మని సైగ చేసింది. ఆ స్త్రీలు అతన్ని చూసిన వెంటనే ఆశ్చర్యానికి గురయ్యారు. తమ చేతులను కోసుకున్నారు. అకస్మాత్తుగా ఇలా అన్నారు. ''అల్లాహ్ మహిమ'' ఇతను మానవుడు కాదు. ఇతను మహా దైవదూత మాత్రమే (32) అప్పుడు అజీజ్ భార్య ఇలా అన్నది.'' ఇతని గురించే కదా మీరు నా పై నిందలు వేసింది. నేనతన్ని ప్రేమించటానికి ప్రయత్నించాను. కాని అతడు తప్పించుకున్నాడు. ఒక వేళ అతడు నా మాట వినకపోతే చెరసాల పాలౌతాడు. తీవ్ర అవమానానికి గురవుతాడు. (33) యూసుఫ్ ఇలా ప్రార్థించాడు. '' ఓ నా ప్రభూ వారు కోరే పనిని చెయ్యటం కంటే జైలే నాకు ఇష్టం. ఒక వేళ నీవు వారి కుట్రల నుండి నన్ను తప్పించకపోతే నేను వారి వలలో చిక్కుకొని అజ్ఞానులలో కలిసిపోతాను. (34) అతని ప్రభువు అతని ప్రార్థనను స్వీకరించాడు. ఆ స్త్రీల బారి నుండి అతన్ని రక్షించాడు. నిస్సందేహంగా ఆయనే అందరి మొరలనూ వినేవాడు, అన్నీ తెలిసినవాడు. (35) సాక్ష్యాధారాలు చూసిన తర్వాత కూడా అతన్ని కొంతకాలం జైలులో పెట్టాలనే ఆలోచన వారికి తట్టింది.

لَهُنَّ مُتَّكَاً وَّاٰتَتْ كُلَّ وَاحِدَةٍ مِّنْهُنَّ سِكِّيْنًا وَّ
قَالَتِ اخْرُجْ عَلَيْهِنَّ ۚ فَلَمَّا رَاَيْنَهٗۤ اَكْبَرْنَهٗ وَقَطَّعْنَ
اَيْدِيَهُنَّ وَقُلْنَ حَاشَ لِلّٰهِ مَا هٰذَا بَشَرًا ۭ اِنْ هٰذَاۤ
اِلَّا مَلَكٌ كَرِيْمٌ ۝ قَالَتْ فَذٰلِكُنَّ الَّذِيْ لُمْتُنَّنِيْ فِيْهِ ۭ
وَلَقَدْ رَاوَدْتُّهٗ عَنْ نَّفْسِهٖ فَاسْتَعْصَمَ ۭ وَلَىِٕنْ لَّمْ
يَفْعَلْ مَاۤ اٰمُرُهٗ لَيُسْجَنَنَّ وَلَيَكُوْنًا مِّنَ الصّٰغِرِيْنَ ۝
قَالَ رَبِّ السِّجْنُ اَحَبُّ اِلَيَّ مِمَّا يَدْعُوْنَنِيْۤ اِلَيْهِ ۚ
وَاِلَّا تَصْرِفْ عَنِّيْ كَيْدَهُنَّ اَصْبُ اِلَيْهِنَّ وَاَكُنْ مِّنَ
الْجٰهِلِيْنَ ۝ فَاسْتَجَابَ لَهٗ رَبُّهٗ فَصَرَفَ عَنْهُ كَيْدَهُنَّ ۭ
اِنَّهٗ هُوَ السَّمِيْعُ الْعَلِيْمُ ۝ ثُمَّ بَدَا لَهُمْ مِّنْۢ بَعْدِ مَا رَاَوُا
الْاٰيٰتِ لَيَسْجُنُنَّهٗ حَتّٰى حِيْنٍ ۝ وَدَخَلَ مَعَهُ السِّجْنَ
فَتَيٰنِ ۭ قَالَ اَحَدُهُمَاۤ اِنِّيْۤ اَرٰىنِيْۤ اَعْصِرُ خَمْرًا ۚ وَ
قَالَ الْاٰخَرُ اِنِّيْۤ اَرٰىنِيْۤ اَحْمِلُ فَوْقَ رَاْسِيْ خُبْزًا تَاْكُلُ
الطَّيْرُ مِنْهُ ۭ نَبِّئْنَا بِتَاْوِيْلِهٖ ۚ اِنَّا نَرٰىكَ مِنَ الْمُحْسِنِيْنَ ۝
قَالَ لَا يَاْتِيْكُمَا طَعَامٌ تُرْزَقٰنِهٖۤ اِلَّا نَبَّاْتُكُمَا بِتَاْوِيْلِهٖ
قَبْلَ اَنْ يَّاْتِيَكُمَا ۭ ذٰلِكُمَا مِمَّا عَلَّمَنِيْ رَبِّيْ ۭ اِنِّيْ
تَرَكْتُ مِلَّةَ قَوْمٍ لَّا يُؤْمِنُوْنَ بِاللّٰهِ وَهُمْ بِالْاٰخِرَةِ هُمْ
كٰفِرُوْنَ ۝ وَاتَّبَعْتُ مِلَّةَ اٰبَاۗءِيْۤ اِبْرٰهِيْمَ وَاِسْحٰقَ
وَيَعْقُوْبَ ۭ مَا كَانَ لَنَاۤ اَنْ نُّشْرِكَ بِاللّٰهِ مِنْ شَيْءٍ ۭ
ذٰلِكَ مِنْ فَضْلِ اللّٰهِ عَلَيْنَا وَعَلَى النَّاسِ وَلٰكِنَّ اَكْثَرَ
النَّاسِ لَا يَشْكُرُوْنَ ۝ يٰصَاحِبَيِ السِّجْنِ ءَاَرْبَابٌ
مُّتَفَرِّقُوْنَ خَيْرٌ اَمِ اللّٰهُ الْوَاحِدُ الْقَهَّارُ ۝ مَا تَعْبُدُوْنَ
مِنْ دُوْنِهٖۤ اِلَّاۤ اَسْمَاۗءً سَمَّيْتُمُوْهَاۤ اَنْتُمْ وَاٰبَاۗؤُكُمْ
مَّاۤ اَنْزَلَ اللّٰهُ بِهَا مِنْ سُلْطٰنٍ ۭ اِنِ الْحُكْمُ اِلَّا لِلّٰهِ ۭ اَمَرَ اَلَّا
تَعْبُدُوْۤا اِلَّاۤ اِيَّاهُ ۭ ذٰلِكَ الدِّيْنُ الْقَيِّمُ وَلٰكِنَّ اَكْثَرَ
النَّاسِ لَا يَعْلَمُوْنَ ۝ يٰصَاحِبَيِ السِّجْنِ اَمَّاۤ اَحَدُكُمَا

(36) జైలులో అతనితోపాటు మరో ఇద్దరు బానిసలు కూడా ప్రవేశించారు. వారిలో ఒకరు ఇలా అన్నాడు. ''కలలో నేను సారాయి పిండుతూ ఉన్నట్లు చూసాను. ఇంకొకరు ఇలా అన్నారు. ''కలలో నేను సారాయి పిండుతూ ఉన్నట్లు చూసాను. ఇంకొకరు ఇలా అన్నారు. '' నా తలపై రొట్టెలు ఉన్నాయి. వాటిని పక్షులు తింటున్నట్లు నేను కలలో చూసాను. ''మాకు వాటి పరమార్థం తెలుపు నిన్ను మేము మంచివాడిగా భావిస్తున్నాము. (37) యూసుఫ్ ఇలా అన్నాడు. ''ఇక్కడ మీకు ఇవ్వబడే భోజనం రాక ముందు నేను ఈ స్వప్నాల భావాన్ని మీకు వివరిస్తాను. ఇవన్నీ నా ప్రభువు నాకు ప్రసాదించిన విద్యయే. అల్లాహ్‌ని విశ్వసించని, పరలోకాన్ని తిరస్కరించే వారి విధానాన్ని నేను వదలి పెట్టాను. (38) నా పెద్దలైన ఇబ్రాహీమ్, ఇస్‌హాఖ్, యాఖూబ్‌ల మతాన్ని అవలంభించాను. ఇతరుల్ని అల్లాహ్‌కు భాగస్వామిగా చెయ్యటం మా విధానం కాదు. ఇదంతా మన పైనా, మానవులందరిపైనా అల్లాహ్ అనుగ్రహమే. కాని చాలా మంది ప్రజలు కృతజ్ఞత చూపరు. (39) ఓ నా చెరసార మిత్రులారా ! అనేకమంది విభిన్న ప్రభువులు మేలా లేక సర్వశక్తి సంపన్నుడు అయిన ఒకే ఒక్క దేవుడు అల్లాహ్ మేలా ? (40) అతని తప్ప మీరు దాస్యం చేస్తున్నవి. మీరూ మీ తాత ముత్తాతలూ కల్పించుకున్న కొన్ని పేర్లు మాత్రమే. దీని గురించి అల్లాహ్ ఏ సూచననూ అవతరింపజెయ్యలేదు. పరిపాలించే అధికారం అల్లాహ్‌కు తప్ప మరొకరికి లేదు. ఆయన్ని తప్ప మీరు ఇతరులెవ్వరి దాస్యాన్నీ చెయ్యకూడదని ఆయన ఆజ్ఞాపించాడు. ఇదే స్థిరమైన ధర్మం కాని చాలా మందికి ఇది తెలియదు. (41) తోటి ఖైదీలారా ! మీలో ఒకరు తన ప్రభువునకు మధువు త్రాపిస్తాడు. ఇంకొకరు శిలువ పైకి ఎక్కించబడతాడు. పక్షులు అతని తలను పొడిచిపొడిచి తింటాయి. మీరు అడిగిన సమస్య పరిష్కరించబడింది. (42) వారిలో విడుదల అవుతాడనే వాడితో యూసుఫ్ ఇలా అన్నాడు. ''నీ ప్రభువు వద్ద నా గురించి ప్రస్తావించు. కాని షైతాను అతన్ని మరపునకు గురి చేసాడు. ఈ విధంగా యూసుఫ్ జైలులోనే కొన్ని సంవత్సరాలు ఉండిపోయాడు.

فَيَسْقِىْ رَبَّهٗ خَمْرًا ۚ وَاَمَّا الْاٰخَرُ فَيُصْلَبُ فَتَاْكُلُ
الطَّيْرُ مِنْ رَّاْسِهٖ ۚ قُضِىَ الْاَمْرُ الَّذِىْ فِيْهِ تَسْتَفْتِيٰنِ ﴿٤١﴾
وَقَالَ لِلَّذِىْ ظَنَّ اَنَّهٗ نَاجٍ مِّنْهُمَا اذْكُرْنِىْ عِنْدَ رَبِّكَ ۘ
فَاَنْسٰىهُ الشَّيْطٰنُ ذِكْرَ رَبِّهٖ فَلَبِثَ فِى السِّجْنِ بِضْعَ
سِنِيْنَ ﴿٤٢﴾

---

<u>వాక్యాల సంబంధం</u> : వెనుకటి వాక్యాల్లో ఈజిప్టు మార్కెట్టులో యూసుఫ్‌ను కొనుకున్న ఈజిప్టు అధికారి తన భవనంలో ఉంచి గారాభంగా పెంచాడని పేర్కొనబడింది.

ఇప్పుడు ఈ వాక్యాల్లో ఈజిప్టు అధికారి భార్య (జులేఖా) యూసుఫ్‌ను వ్యభిచార చర్యకు ఆహ్వానించిందని, తగిన ప్రతిఫలం ఇస్తానని ఆశ చూపిందని కాని యూసుఫ్ రెంటినీ తిరస్కరించాడని అప్పుడు జులేఖా జైల్లో శిక్షిస్తానని హెచ్చరించిందని, అప్పుడు యూసుఫ్ చెడు కార్యానికి సిద్ధంగాలేనని, జైల్లో వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నానని విన్నవించుకున్నాడు. చివరికి జైలు వెళ్ళవలసి వచ్చిందని పాపకార్యానికి మాత్రం పాల్పడలేదని వివరించబడింది.

<u>23-42 వాక్యాల వ్యాఖ్యానం :</u> 23-28 జులేఖా యూసుఫ్‌ను మోహించడం, కఠిన పరీక్షకు గురి చేయడం ఓడిపోయి ఆరోపణల పాలు చేయడం, యూసుఫ్ ఇంతజరిగినా చెడుకు దూరంగా ఉండటం. ఆరోపణలు అసత్యం అని రుజువుకావటం. 23 వ వాక్యం నుండి ఈ సంఘటన మొదలవుతుంది. ఇది యూసుఫ్ (అ) జీవితంలోని ప్రధాన ఘట్టంగా పరిగణించబడుతుంది.

తౌరాతులో యూసుఫ్ (అ) విశ్వసుందరుడని ఉంది. (6-39) యూసుఫ్ యుక్త వయస్సుకు రాగానే జులేఖా అతన్ని మోహించింది, అనేక రకాలుగా ప్రయత్నించింది, చివరి ఆయుధంగా ఏకాంతంలో హద్దులు మీరి ప్రవర్తించింది. ఉద్రేకానికి గురి చేసింది.

వాస్తవాన్ని గురించి వివరించిన వ్యక్తిని సాక్షిగా పేర్కొనడం జరిగింది. అపరాధం ఆ స్త్రీదే అనీ, యూసుఫ్ నిరపరాథి అని సాక్ష్యం ఇవ్వడం జరిగింది. ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే సాక్ష్యం ఇచ్చే ఆ వ్యక్తి ఆ స్త్రీ కుటుంబానికి చెందినవాడే. (తర్‌జుమానుల్ ఖుర్‌ఆన్)

30-31 - యూసుఫ్ మరియు జులేఖాల ఈ సంఘటన నగరంలో వ్యాపించింది. యూసుఫ్‌ని ఆమె మోహించటానికి ప్రయత్నిస్తుందని అతని ప్రేమలో పడి స్పృహ కోల్పోయిందని స్త్రీలు చెప్పుకోవటం జరిగింది.

**జులేఖాకు ఈ విషయం తెలిసింది. నగర ప్రముఖ స్త్రీలను ఆహ్వానించి మంచి విందు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరి ముందు పళ్ళు ఒక కత్తి ఉంచింది. ఆ తరువాత యూసుఫ్‌ని వారి ముందుకు రమ్మని ఆదేశించింది.** స్త్రీలు అతని అందానికి దిగ్భ్రాంతి చెంది మైమరచి తమ ముందు ఉన్న పళ్ళకు బదులు చేతివేళ్ళు కోసుకున్నారు. ఆశ్చర్యచకితులై మా ముందు ఉన్నది. మానవుడు కాడు గొప్ప దైవదూత అని అరవసాగారు. నేనే కాదు ఏ స్త్రీ కూడా అతన్ని చూచి భరించలేదని, సహనం వహించలేదని తెలుపటానికే జులేఖా ఈ ఏర్పాటు చేసింది. (తైసీరుర్రహ్మాన్)

32-36 - యూసుఫ్‌ని చూచి భరించలేని స్త్రీలనుద్దేశించి ''ఈ యువకుని గురించే కదా మీరు నన్ను అపనిందలు, ఆరోపణలు చేసారు. ఒకసారి చూస్తేనే మీకు మతిపోయింది. ఇప్పుడుకూడా మీరు నన్ను ఆ విధంగా అంటారా అని ప్రశ్నించింది. స్త్రీల దిగ్భ్రాంతి ఆమెను మరీ ప్రోత్సహించింది. సిగ్గులజ్జల తెరలన్నీ తొలగిపోయి మళ్ళీ ఆ చెడుకు మరోసారి పాల్పడింది.

33-యూసుఫ్ (అ) తన మనసులో ప్రార్థించారు ఎందుకంటే విశ్వాసికి దుఆ ఆయుధంవంటిది. ఒక హదీసులో ఇలా ఉంది. ''తీర్పు దినం నాడు ఏడురకాలకు చెందిన వ్యక్తులు అల్లాహ్ సింహాసనం నీడలో ఉంటారు. వీరిలో ఒక వ్యక్తి ఒక అందమైన, ధనవంతురాలైన స్త్రీ వ్యభిచార చర్యకు ఆహ్వానించినా ''నేను అల్లాహ్‌కి భయపడుతున్నాను'' అని పలికిన వారు కూడా ఉంటారు. (బుఖారీ) (ముస్లిమ్). సాక్ష్యాధారాలు దొరికినా అధికారి చెడు నడత గల స్త్రీని యూసుఫ్‌కి దూరంగా ఉంచదలిచాడు. అందువల్లే యూసుఫ్‌ని జైల్లో ఉంచడం జరిగింది.

ఖుర్ఆన్‌లోని 36 వ వాక్యంలో కూడా దీని సూచనలు ఉన్నాయి. మొదటిది ఆ ఇద్దరు ఖైదీలు వచ్చి తమ స్వప్నాల భావాన్ని కోరటం. వీరిద్దరూ ఆ అధికారి కార్యాలయంలో నౌకర్లే. వీరిలో ఒకరు మధుపానం త్రాపించేవాడు, ఇంకొకరు సేవకుడు. కొన్ని కారణాల వల్ల వీరిని జైల్లో పెట్టటం జరిగింది. యూసుఫ్ (అ) అల్లాహ్ ప్రవక్తగా ఉండేవారు. సందేశప్రచారం, ఆరాధన, దైవభీతి వివేకం, సద్గుణసంపన్నులుగా ఉండేవారు. స్వప్నాల భావం తెలిపే శక్తిని అల్లాహ్ అతనికి ప్రసాదించాడు. (అహ్‌సనుల్ బయాన్)

39-40 యూసుఫ్ జైల్లో తన స్నేహితుల నుద్దేశించి వారికి ఏకత్వం గురించి ఉపదేశించాడు. కేవలం అల్లాహ్‌నే ఆరాధించాలనీ అతనికి ఎవరూ సాటి లేరని మీ జాతి అల్లాహ్‌ను వదలి ఎవరిని ప్రార్థిస్తుందో వారికి ఎలాంటి స్థానం లేదనీ కేవలం పెట్టుకున్న పేర్లనీ దీన్నే సాటి కల్పించటం అంటారనీ, అనేకమంది ఆరాధ్యుడు మేలా లేక ఒక్క ఆరాధ్యుడు మేలా ? మీరే చెప్పండి అని బోధించారు.

ఆ తరువాత ఇతర ఖైదీలతో ఇలా అన్నారు. మీ జాతి వారు ప్రపంచంలోని వేటిని ప్రార్థిస్తున్నారో వాటిని ఆరాధ్యులుగా చేసుకున్నారు. ఇవన్నీ కేవలం పేర్లు మాత్రమే. ఎటువంటి ఆధారం లేకుండా ఆరాధ్యులుగా చేసుకున్నారు. వెనుకవారు ముందు వారి వక్రమార్గాన్ని అనుసరిస్తున్నారు. అల్లాహ్ సృష్టితాల ఆరాధన చేయమని ఎటువంటి ఆదేశం ఇవ్వలేదు. మానవుడు అల్లాహ్‌కు తప్ప ఇతరులెవ్వరికీ తలవంచరాదు. ఈ నా సందేశం ఇదే సరయిన మార్గం దీన్నే అనుసరించమని అల్లాహ్ (త) ఆదేశించాడు.

ఈ మార్గమే అల్లాహ్‌కి ప్రీతికరమైనది. చాలా మంది ఈ మార్గాన్ని అనుసరించనందువల్లే సాటి కల్పించటానికి గురయ్యారు. జైల్లోని మిత్రులు అతని గొప్పతనం, పాండిత్యం చూసిన తర్వాతనే వారు అతనికి తమ సమస్యలను విన్నవించుకున్నారు. అయితే యూసుఫ్ (అ) సమాధానానికి ముందు ఏకత్వం గురించి సందేశం వినిపించారు. ఇది వారి సమస్యకన్నా ప్రధానమైనది. ఎందుకంటే వారిలో వినే , స్వీకరించే, ఆలోచించే శక్తి ఉండేది. తన బాధ్యత తీరిన తర్వాత వారి ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

41-42 - మొదటి వ్యక్తి తన ఉద్యోగంలో చేరిపోతాడు. రెండవ వ్యక్తి ఉరితీయబడతాడు. అతని తలను గ్రద్దలు పీక్కుతింటాయి. ఇవి జరిగే తీరుతాయని కచ్చితంగా చెప్పారు. ఎందుకంటే అప్పటి వరకు ''స్వప్నాల భావం తెలిపే ఆచారం లేదు.'' ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. ''స్వప్నం భావం తెలుపనంతవరకు అలాగే ఉంటుంది., కాని దాని భావం తెలుపడం జరిగితే అది జరిగే తీరుతుంది. త్రాపించేవాడు విడుదల అవుతాడని భావించి అతనితో అధికారి వద్దనా గురించి ప్రస్తావించు అని అన్నాడు. అతడు విడుదలై యూసుఫ్ గురించి ప్రస్తావించటం మరచిపోయాడు. అయితే ఇది కూడా ఒక షైతాన్ కుట్రే. ఈ విధంగా అల్లాహ్ ప్రవక్త కొన్ని సంవత్సరాలు జైల్లో ఉండాలని (అల్‌ఫజ్‌లుల్ కబీర్)

وَقَالَ الْمَلِكُ إِنِّي أَرَىٰ سَبْعَ بَقَرَاتٍ
سِمَانٍ يَأْكُلُهُنَّ سَبْعٌ عِجَافٌ وَسَبْعَ سُنبُلَاتٍ خُضْرٍ
وَأُخَرَ يَابِسَاتٍ ۖ يَا أَيُّهَا الْمَلَأُ أَفْتُونِي فِي رُؤْيَايَ إِن
كُنتُمْ لِلرُّؤْيَا تَعْبُرُونَ ۝ قَالُوا أَضْغَاثُ أَحْلَامٍ ۖ وَمَا
نَحْنُ بِتَأْوِيلِ الْأَحْلَامِ بِعَالِمِينَ ۝ وَقَالَ الَّذِي نَجَا
مِنْهُمَا وَادَّكَرَ بَعْدَ أُمَّةٍ أَنَا أُنَبِّئُكُم بِتَأْوِيلِهِ
فَأَرْسِلُونِ ۝ يُوسُفُ أَيُّهَا الصِّدِّيقُ أَفْتِنَا فِي
سَبْعِ بَقَرَاتٍ سِمَانٍ يَأْكُلُهُنَّ سَبْعٌ عِجَافٌ وَسَبْعِ
سُنبُلَاتٍ خُضْرٍ وَأُخَرَ يَابِسَاتٍ لَّعَلِّي أَرْجِعُ إِلَى النَّاسِ
لَعَلَّهُمْ يَعْلَمُونَ ۝ قَالَ تَزْرَعُونَ سَبْعَ سِنِينَ دَأَبًا
فَمَا حَصَدتُّمْ فَذَرُوهُ فِي سُنبُلِهِ إِلَّا قَلِيلًا مِّمَّا
تَأْكُلُونَ ۝ ثُمَّ يَأْتِي مِن بَعْدِ ذَٰلِكَ سَبْعٌ شِدَادٌ
يَأْكُلْنَ مَا قَدَّمْتُمْ لَهُنَّ إِلَّا قَلِيلًا مِّمَّا تُحْصِنُونَ ۝
ثُمَّ يَأْتِي مِن بَعْدِ ذَٰلِكَ عَامٌ فِيهِ يُغَاثُ النَّاسُ وَ
فِيهِ يَعْصِرُونَ ۝ وَقَالَ الْمَلِكُ ائْتُونِي بِهِ ۖ فَلَمَّا
جَاءَهُ الرَّسُولُ قَالَ ارْجِعْ إِلَىٰ رَبِّكَ فَاسْأَلْهُ مَا بَالُ
النِّسْوَةِ اللَّاتِي قَطَّعْنَ أَيْدِيَهُنَّ ۚ إِنَّ رَبِّي بِكَيْدِهِنَّ
عَلِيمٌ ۝ قَالَ مَا خَطْبُكُنَّ إِذْ رَاوَدتُّنَّ يُوسُفَ عَن نَّفْسِهِ
قُلْنَ حَاشَ لِلَّهِ مَا عَلِمْنَا عَلَيْهِ مِن سُوءٍ ۚ قَالَتِ امْرَأَتُ
الْعَزِيزِ الْآنَ حَصْحَصَ الْحَقُّ أَنَا رَاوَدتُّهُ عَن نَّفْسِهِ
وَإِنَّهُ لَمِنَ الصَّادِقِينَ ۝ ذَٰلِكَ لِيَعْلَمَ أَنِّي لَمْ أَخُنْهُ
بِالْغَيْبِ وَأَنَّ اللَّهَ لَا يَهْدِي كَيْدَ الْخَائِنِينَ ۝

**43-52 అనువాదం :**

(43) రాజు ఇలా అన్నాడు. ''నేను కలలో ఇలా చూసాను'' బలిసిన ఏడు ఆవులను బక్కచిక్కిన ఏడు ఆవులు తింటున్నాయి. ఏడు ధాన్యపు వెన్నులు పచ్చగా ఉన్నాయి. మరొక ఏడు ఎండిపోయి ఉన్నాయి. సభికులారా ! మీకు స్వప్నాల భావం తెలిస్తే నాకు ఈ స్వప్న భావాన్ని వివరించండి.'' (44) వారు ఇలా అన్నారు. ''ఇవి పీడకలలలాంటివి. మాకు ఇలాంటి పీడకలల భావం తెలియదు.'' (45) ఆ ఇద్దరిలో విడుదలయిన వ్యక్తికి చాలా కాలం తరువాత విషయం గుర్తుకు వచ్చింది. అతడు ఇలా అన్నాడు. ''నేను మీకు దీని భావాన్ని వివరిస్తాను. నన్ను పంపించండి. (46) యూసుఫ్ ఓ సత్యవంతుడా ! నాకు ఈ స్వప్నాన్ని గురించి తెలుపు. ''ఏడు బలిసిన ఆవులను, ఏడు సన్నని ఆవులు తింటున్నాయి. ఏడు వెన్నులు పచ్చగా ఉంటే మరొక ఏడు ఎండిపోయి ఉన్నాయి. నేను వారి వద్దకు తిరిగి వెళ్ళాలి. వారు కూడా తెలుసుకుంటారు. (47) యూసుఫ్ ఇలా అన్నాడు. ''ఏడు సంవత్సరాల వరకు మీరు ఎడతెగకుండా సేద్యం చేస్తూ ఉంటారు. మీరు కోసిన పంటలో కొంత భాగాన్ని మీకు ఆహారంగా పనికి వచ్చేటందుకు తీసిపెట్టుకోండి. మిగతా భాగాన్ని వెన్నులలోనే ఉంచండి. (48) తరువాత ఏడు సంవత్సరాలు బహు గడ్డుగా ఉంటాయి. ఆ కాలంలో అప్పటి కొరకు మీరు నిలువ చేసి ఉంచిన ధాన్యం మొత్తం మీరు తింటారు. ఏమైనా మిగిలితే అది మీరు దాచిపెట్టి ఉంచుకున్నదే మిగులుతుంది. (49) దాని తరువాత మరొక సంవత్సరం వస్తుంది. అప్పుడు ప్రజలను పుష్కలమైన వర్షాలతో ఆదుకోవటం జరుగుతుంది. వారు రసాన్ని పిండుతారు.'' (50) రాజు ఇలా అన్నాడు. 'అతనిని నా వద్దకు తీసుకరండి'' కాని సందేశ హరుడు యూసుఫ్ వద్దకు వెళ్ళినప్పుడు యూసుఫ్ ఇలా అన్నాడు. ''నీ ప్రభువు వద్దకు తిరిగి వెళ్ళు తమ

చేతులను కోసుకున్న స్త్రీల వ్యవహారం గురించి అతన్ని అడుగు ? నా ప్రభువుకు వారి కుట్రల గురించి బాగా తెలుసు. (51) రాజు ఆ స్త్రీలను ఇలా విచారించాడు. ''మీరు యూసుఫ్‌ను మోహించటానికి ప్రయత్నించినపుడు మీకు కలిగిన అనుభవం ఎటువంటిది?'' వారందరూ ఏకకంఠంగా ఇలా అన్నారు. ''అల్లాహ్ సాక్షి, అతనిలో మేము ఏ దోషాన్ని చూడలేదు. అజీజ్ భార్య ఇలా అన్నది. ''ఇప్పుడు సత్యం బహిర్గతమయింది. అతన్ని ఆరోపణలకు గురి చేసింది నేనే. నిస్సందేహంగా అతడే సత్యవంతుడు. (52) ఇందులో నా ఉద్దేశం ఏమిటంటే నేను అతనికి ద్రోహం చేయలేదనీ ద్రోహుల కుట్రలను అల్లాహ్ పారనీయడనీ తెలియజేయటం కోసమే.

---

<u>43-52 వాక్యాల వ్యాఖ్యానం</u>

43-49 - ఆ తరువాత 43 వాక్యం సూచించిన సంఘటన జరిగింది.

ఇక్కడ ఖుర్ఆన్ సంభికుల సమాధానాన్ని పేర్కొంది. సభికులు రాజు యొక్క స్వప్నానికి తగిన సమాధానం ఇవ్వలేకపోయినందువల్ల దానికి ఏ మాత్రం ప్రాముఖ్యత ఇవ్వలేదు. కాని సేవకునికి ఈ స్వప్నం గురించి విని తన స్వప్నం గుర్తుకు వచ్చింది. అతను వెంటనే రాజుకు ఇదంతా విన్నవించుకున్నాడు. అతని అనుమతితో యూసుఫ్ వద్దకు వెళ్ళాడు. యూసుఫ్ ఇచ్చిన సమాధానాన్ని తీసుకొని రాజు వద్దకు వచ్చి వినిపించాడు. రాజు ఆ స్వప్నభావాన్ని విన్న వెంటనే యూసుఫ్‌ని సభలోనికి రప్పించమని ఆజ్ఞాపించాడు.

50-51 యూసుఫ్ తనను విడుదల చేసే శుభవార్తను విన్నారు కాని ముందు నా కేసు విచారించమని, ఆ తరువాతే చెరసాల నుండి బయటికి వస్తానని చెప్పటం, రాజు విచారించటం, అతను నిర్దోషిగా రుజువు కావటం, జులేఖ తన తప్పును ఒప్పుకోవటం జరిగింది.

ఆ స్వప్న భావం విని రాజు సంతోషించి యూసుఫ్‌ని గౌరవభావంతో ఒక ప్రత్యేక ప్రతినిధిని పంపించి పిలిపించాడు. దీన్నే 55 వ వాక్యంలో రసూల్‌గా పేర్కొనబడింది. అబూహురైరహ్ ఇలా ఉల్లేఖిస్తున్నారు.'' ప్రవక్త (స) ఇలా పలికారు'' ఒక వేళ నేను యూసుఫ్ (అ) ఉన్నంత కాలం జైల్లో ఉండి నన్ను విడుదల చేసే ప్రసక్తే వస్తే వెంటనే స్వీకరిస్తాను. (బుఖారీ)

యూసుఫ్ (అ) యొక్క ఈ సమాధానం వల్ల అతని గొప్పతనం ఓర్పు, గాంభీర్యం బహిర్గతమవు తున్నాయి. తాను నిర్దోషి అని అందరికీ తెలిసిన తర్వాతనే జైలు నుంచి బయటికి రావటానికి సిద్ధమయ్యారు. ఈ విషయంలో యూసుఫ్ ఆ స్త్రీల గురించి ఎందుకు ప్రశ్నించారు ? ఎందుకంటే

(1) అతన్ని చెరసాల లోకి పంపించడంలో ఆ స్త్రీల హస్తం కూడా ఉంది. తమ ఓటమి అవమానం భరించలేక అసత్యపు ఆరోపణలు సంధించి ఉంటారు. ఈ కారణంగానే అతన్ని చెరసాలలో వేయటం జరిగింది.

(2) జులేఖా అందరి ముందు అతను నిర్దోషి అని తనదే పొరపాటు అని ఒప్పుకుంది. సాక్ష్యాధారాల వల్ల కూడా యూసుఫ్ నిర్దోషి అని ఆమెయే దోషి అని తేలింది. ఈ విషయంలో ఒక ప్రధానమయిన విషయం ఏమిటంటే జులేఖా నేరం రుజువయిన వెంటనే రాజు ఇలా అన్నాడు.'' యూసుఫ్ విషయాన్ని వదిలెయ్యి. అంటే దీన్ని గురించి ప్రచారం చేయకండి ఇందులో నాకు చెడ్డపేరు వస్తుంది.''

కాని తరువాత రాజు యూసుఫ్ ను చెరసాలలో వేయించాడు. అయితే యూసుఫ్ రాజు తనను బానిసగా కొన్నాడనీ, తనను గారాభంగా, ముద్దుగా పెంచాడనీ, వాస్తవాన్ని మరువలేదు. అతని భార్య గురించి ప్రస్తావించి అతన్ని సమాజంలో తలదించుకునేలా చేయటానికి ఇష్టపడలేదు. అందువల్లే చేతులు కోసుకున్న స్త్రీల గురించి ప్రస్తావించారు. కాని ఈ అవకాశాన్ని చూసి రాజు భార్య పొరపాటు నాదేనని, యూసుఫ్ నిర్దోషి అని ప్రకటించింది.

52- నమ్మకద్రోహం, వాగ్దాన భంగం, , మోసం చాలా పెద్ద నేరాలు, అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ ఇలా ఉల్లేఖిస్తున్నారు. ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. ''వాగ్దానభంగం, మోసం చేసేవాడి కొరకు తీర్పుదినం నాడు ఒక పతాకం పాతబడుతుంది. ఇంకా ఇలా ప్రకటించబడుతుంది. ఈ ఫలానా వ్యక్తి మోసగాడు. (బుఖారీ).

★★★★★★★★★

